## టిబెట్ బౌద్ధగురువు ఎంపికలో చైనా జోక్యం సహించడం

**తన వారసత్వం కొనసాగాలా లేదా అన్నది ప్రజలే నిర్ణయిస్తారు**

**సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన దలైలామా**

న్యూఢిల్లీ,జులై2(ప్రజాజ్యోతి): టిబెట్ బౌద్ధమత అత్యున్నత గురువు దలైలామా తాజాగా చైనాకు షాక్ ఇచ్చారు. 15వ దలైలామా ఎంపిక ప్రక్రియ

మిగతా1 2లో..

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## మేడారం సమ్మక్క జాతర తేదీలు ఖరారు

**జనవరి 28 నుంచి 31 వరకు నాలుగు రోజుల జాతర**

ములుగు,జులై2(ప్రజాజ్యోతి): తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే మేడారం సమ్మక్క సారలమ్మ వనదేవతల మహా జాతర తేదీలు ఖరారయ్యాయి. మేడారం మహా జాతర 2026 తేదీలను

మిగతా 2లో..

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం 03 జూలై 2025 | సంపుటి: 18 | సంచిక: 117 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , ఆషాడ మాసము , ఉత్తరాయణము , గ్రీష్మ రుతువు , సూర్యోదయం : 05:56 AM , సూర్యాస్తమయం : 06:51 PM. దిన ఆనందాది యోగము : రాక్షస యోగము, ఫలితము: కార్య నాశనం మిత్ర కలహం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## మృతుల కుటుంబాలకు
# కోటి పరిహారం

- అన్ని బీమా క్లెయిమ్‌లు అందిస్తాం
- క్షతగాత్రుల వైద్య ఖర్చుల బాధ్యత మాదే
- ప్రమాదంలో40 మంది మృతి.. 33మందికి గాయాలు
- ప్రభుత్వ దర్యాప్తుకు పూర్తిగా సహకరిస్తాం
- కంపెనీ సెక్రటరీ వివేక్ కుమార్ ప్రకటన



సంగారెడ్డి,జులై2(ప్రజాజ్యోతి): పాశమైలారంలో జరిగిన ప్రమాదంపై సిగాచీ కంపెనీ స్పందించింది. పరిశ్రమలో పేలుడు కారణంగా 40 మంది మృతి చెందారని, మరో 33 మంది గాయపడినట్లు పేర్కొంది. మృతుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. ప్రమాదంలో

మిగతా 2లో..

## మరోమారు పాశమైలారానికి మంత్రి దామోదర

- మీనాక్షి, మహేశ్ కుమార్ గౌడ్‌ల రాక
- మంత్రిని నిలదీసిన బాధిత కుటుంబాలు

సంగారెడ్డి,జులై2(ప్రజాజ్యోతి): సిగాచి పరిశ్రమ వద్దకు చేరుకున్న మంత్రి దామోదర రాజనర్సింహను బాధితులు నిలదీసారు. ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి బుధవారం ఉదయం ఘటనా స్థలికి చేరుకున్నారు. మంత్రి వెంట తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, జగ్గారెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా ప్రమాద స్థలిని వారు పరిశీలించారు. అయితే అధికారుల ముందు బాధితుల బంధువులు ఆందోళనకు దిగారు. మంత్రి దామోదరతో బాధితులు వాగ్వాదానికి దిగారు.

మిగతా 2లో..






## తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్
# రూపొందిస్తున్నాం

**హెల్త్ టూరిజం హబ్‌గా హైదరాబాద్ అభివృద్ధి**

- కార్పొరేట్ ఆస్పత్రులతో పోటీగా ప్రభుత్వాసుపత్రులు
- బంజారాహిల్స్‌లో ఏఐజీ ఆస్పత్రిని ప్రారంభించిన సీఎం
- నాగేశ్వర్ వైద్య సేవలను అభినందించిన రేవంత్

హైదరాబాద్,జులై 2(ప్రజాజ్యోతి): వివిధ ప్రాంతాల్లో ప్రభుత్వ ఆసుపత్రులు నిర్మాణంలో ఉన్నాయని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కార్పొరేట్ ఆసుపత్రులతో పోటీపడి ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం అందిస్తామని స్పష్టంచేశారు .ఒకప్పుడు ఉన్న ఫ్యామిలీ డాక్టర్ వ్యవస్థపోయి ఇప్పుడు స్పెషలిస్ట్ డాక్టర్స్ రోజులు వచ్చాయన్నారు. హెల్త్ ప్రొఫైల్ క్రియేట్ చేయడం ద్వారా దీన్ని బ్రేక్ చేయొచ్చని సీఎం అన్నారు. ప్రపంచ దేశాలతో పోటీ పడగలుగుతున్నామని చెప్పడానికే మిస్ వరల్డ్ పార్టిసిపెంట్స్‌కు ఏఐజీ హాస్పిటల్ విజిట్ లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. గరంలోని బంజారాహిల్స్‌లో ఏఐజీ ఆస్పత్రిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. నగర ప్రజలకు రెండో అతిపెద్ద హాస్పిటల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినందుకు డాక్టర్ నాగేశ్వర్ రెడ్డిని అభినందించారు. హైదరాబాద్, తెలంగాణకు నాగేశ్వర్ రెడ్డి గొప్ప పేరు తీసుకొచ్చారని.. ఆయన సేవలను గుర్తించి కేంద్రప్రభుత్వం పద్మవిభూషణ్ ఇచ్చిందని

మిగతా 2లో..

## ప్రతి విద్యార్థి ఇంటర్ పూర్తి చేయగలగాలి

- డ్రాపవుట్స్‌కు గల కారణాలను పరిశీలించండి
- చాకలి ఐలమ్మ వర్సిటీ నిర్మాణ టెండర్లు త్వరగా ఖరారు
- విద్యాశాఖపై సమీక్షలో సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,జులై 2(ప్రజాజ్యోతి):



పదో తరగతిలో ఉత్తీర్ణులైన ప్రతి ఒక్క విద్యార్థి తప్పనిసరిగా ఇంటర్మీడియట్ పూర్తి చేసేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పదో తరగతిలో పెద్ద సంఖ్యలో ఉత్తీర్ణత కనిపిస్తోందని ఇంటర్మీడియట్ పూర్తయ్యే సరికి ఆ సంఖ్య గణనీయంగా తగ్గిపోవడానికి గల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. విద్యా శాఖపై కమాండ్ కంట్రోల్‌లో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి మంగళవారం

మిగతా 2లో..

## బనకచర్లపై దుష్ప్రచారాలు ఆపండి

- అసెంబ్లీలో మేం చర్చకు సిద్ధమా?
- సీఎం రేవంత్‌కు ఎమ్మెల్యే హరీష్‌రావు సవాల్



హైదరాబాద్,జులై2(ప్రజాజ్యోతి): బనకచర్లపై అసెంబ్లీలో చర్చకు తాము రెడీ.. సీఎం రేవంత్‌రెడ్డి సిద్ధమా అని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావుసవాల్ విసిరారు. బనకచర్లపై అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డిని నిలదీస్తామని అన్నారు. బుధవారం తెలంగాణభవన్‌లో హరీష్‌రావు మీడియాతో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. . అసెంబ్లీలో బనకచర్లపై చర్చ జరుగుతున్నప్పుడు తమ మైక్ కట్ చేయకూడదని కోరారు. రేవంత్‌రెడ్డి తెలంగాణ ఉద్యమ ద్రోహి.. సీఎం హోదాలోనూ రేవంత్‌రెడ్డి తెలంగాణకు అన్యాయం చేస్తున్నారని ఆరోపణలు చేశారు. రేవంత్‌రెడ్డి తెలంగాణకు పట్టిన అబద్ధాల వైరస్ అని మాజీ మంత్రి హరీష్‌రావు ఎద్దేవా చేశారు. బయట వారికి సద్దులు కడుతూ.. ఇంటి మనిషి కేసీఆర్‌పై నిందలు వేస్తున్నారని ధ్వజమెత్తారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ .. హైదరాబాద్‌లో కాకుండా

మిగతా 2లో..

## దేశానికి మోడల్‌గా తెలంగాణ డిజాస్టర్ మేనేజిమెంట్

- తెలంగాణ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ పునర్వ్యవస్థీకరణ
- దీపరివాహక ప్రాంత నిర్వాసితులకు ఇందిరమ్మ ఇండ్లు
- రెవెన్యూ,సమాచార పౌరసంబంధాల శాఖమంత్రి పొంగులేటి

హైదరాబాద్,జులై 2(ప్రజాజ్యోతి): ప్రకృతి వైపరీత్యాలను సమర్ధవంతంగా ఎదుర్కొని వీలైనంత వరకు ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా ఉండేలా తెలంగాణ డిజాస్టర్ మేనేజిమెంట్ అథారిటీని బలోపేతం చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. దేశానికి ఒక మోడల్‌గా ఉండేలా వ్యవస్థను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర విపత్తు నిర్వహణా సంస్థ ను పునర్వ్యస్థీకరించినట్లు వెల్లడించారు. ఈ సంస్థకు గౌరవ ముఖ్యమంత్రి ఛైర్మన్‌గా ఉంటారని ఇందులో రెవెన్యూ, హోమ్, ఆర్థిక, వైద్య ఆరోగ్యం, భారీ నీటిపారుదల, రహదారులు భవనాలు, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రులు సభ్యులుగానూ, చీఫ్ సెక్రటరీ మెంబర్ కన్వీనర్‌గాను, రెవెన్యూశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ప్రత్యేక ఆహ్వానితునిగా ఉంటారని తెలిపారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో గోదావరి మరియు కృష్ణా నదీ పరివాహక జిల్లాల్లో వరద నిర్వహణపై ఆయా జిల్లాల కలెక్టర్లు , ఇతర ఉన్నతాధికారులతో చీఫ్ సెక్‌లటరీ కె. రామకృష్ణారావు, విపత్తుల నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి

మిగతా 2లో..



## కొన్ని వస్తువులపై జీఎస్టీ భారం తగ్గింపు

న్యూఢిల్లీ,జులై2(ప్రజాజ్యోతి): ఈ ఏడాది ఆదాయ పన్నుల రాయితీల రూపంలో మధ్యతరగతి వర్గానికి ఉపశమనం కల్పించిన కేంద్ర ప్రభుత్వం మరో చర్యకు సిద్ధమవుతోంది. మధ్యతరగతి, తక్కువ ఆదాయ కుటుంబాలను దృష్టిలో ఉంచుకుని వస్తు సేవల పన్ను(జీఎస్‌టీ) తగ్గించాలని భావిస్తున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. 12 శాతం జీఎస్టీ స్లాబ్‌ను పూర్తిగా తొలగించం లేదా ప్రస్తుతం 12 శాతం పన్ను విధించబడుతున్న అనేక వస్తువులను దిగువన 5 శాతంలోకి తిరిగి చేర్చడం వంటి వాటి గురించి కేంద్రం ఆలోచిస్తోంది.

మిగతా 2లో..

# హిమాచల్‌లో భారీ వర్షాలు

## ఉధృతంగా ప్రవహిస్తున్న బియాస్ నది 51 మంది మృతి చెందినట్లు ప్రకటన

చండీఘడ్,జులై 2(ప్రజాజ్యోతి): హిమాచల్‌ప్రదేశ్ లో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలకు ఆకస్మిక వరదలు సంభవించాయి. ఎక్కడికక్కడ కొండచరియలు విరిగిపడుతున్నాయి. ఈ వర్షాకాల సీజన్‌లో ఇప్పటి వరకూ 51 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు తాజాగా వెల్లడించారు. భారీ వర్షాలకు హిమాచల్ ప్రదేశ్‌లోని మండి జిల్లాలో బియాస్ నది ఉప్పొంగి ప్రమాదకరస్థాయిలో ప్రవహిస్తోంది. చండీగఢ్–మనాలీ హైవేలోని మండి–మనాలీ మార్గంలో అనేక చోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కొండచరియలు విరిగిపడిన కారణంగా రాకపోకలు నిలిచిపోయాయి. రాష్ట్రంలోని ప్రధాన నదులకు వరద ప్రవాహం పెరిగింది. పలు లోతట్టు ప్రాంతాలు పూర్తిగా నీట మునిగాయి. అనేక రోడ్లు ధ్వంసమయ్యాయి. హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వ రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలోని స్టేట్ ఎమ్జర్గ÷న్సీ ఆపరేషన్ సెంటర్ జూన్ 20 నుంచి జులై 2 వ తేదీ వరకూ రాష్ట్రంలో వర్షాల కారణంగా జరిగిన నష్టంపై ఓ నివేదిక విడుదల చేసింది.





## మాజీ ప్రధాని షేక్ హసీనాకు
# 6నెలల జైలుశిక్ష

ఢాకా,జులై 2(ప్రజాజ్యోతి): బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు కోర్టు ధిక్కరణ కేసులో అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్ 6 నెలల జైలుశిక్ష విధించింది. ఐసీటీ చైర్మన్ జస్టిస్ ఎండీ గోలం మోర్టుజా మొజుందార్ నేతృత్వంలో త్రిసభ్య ధర్మాసనం ఈ తీర్పును వెలువరించినట్టు 'ఢాకా ట్రిబ్యూన్' తెలిపింది. సుమారు ఏడాది క్రితం రిజర్వేషన్లకు వ్యతిరేకంగా చోటుచేసుకున్న ఆందోళనల నేపథ్యంలో షేక్ హసీనా పదవీచ్యుతురాలయ్యారు. వెంటనే దేశం వదిలిపెట్టి భారతదేశంలో ఆశ్రయం పొందుతున్నారు. ఢాకా కేంద్రంగా ఉన్న ఇంటర్నేషనల్ క్రైమ్ ట్రిబ్యునల్ షేక్ హసీనాకు గత జూన్‌లో అరెస్టు వారెంట్ చేసింది. బంగ్లాలోని తాత్కాలిక ప్రభుత్వం సైతం షేక్ హసీనాను రప్పించే ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలో షేక్ హసీనాకు కోర్టు ధిక్కరణ కింద

మిగతా 2లో..

## రాష్ట్రానికి తగిన యూరియా కేటాయించండి

**కేంద్రానికి లేఖరాసిన మంత్రి తుమ్మల**

హైదరాబాద్,జులై 2(ప్రజాజ్యోతి): రాష్ట్రానికి సరిపడేంత యూరియాను కేటాయించాలని కోరుతూ కేంద్రానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖ రాశారు. యూరియా కొరతను

మిగతా 2లో..

# సంపాదకీయం

## జిఎస్టీ బాదుడుపై నోరు మెదపని చంద్రబాబు

జిఎస్టీ ఏ ముహూర్తాన వచ్చి చేరిందో కానీ ప్రజల నడ్డి విరుస్తోంది. ఎంతగా అంటే ఏది కొన్నా దానిపై అధిక మోతాదులో పన్నులకే సరిపోతోంది. చివరకు మనం ఆరోగ్యం కోసం తీసుకున్న ఇన్సూరెన్స్, సేవింగ్స్ కోసం తీసుకున్న జీవితభీమాలపైనా జిఎస్టీ తప్పడం లేదు. 12 నుంచి 18శాతం ముక్కుపిండి మరీ వసూలు చేస్తున్నారు. ఎన్‌డిఎ కూటమిలో ఉన్న టిడిపి, నితీశ్ కుమార్ పార్టీలతో సహా ఇతర చిల్లర పార్టీలు కూడా దీనిపై మోడీని నిలదీయడం లేదు. ప్రజలు పడుతున్న బాధలకన్నా ఆదాయం సమకూరడమే వారికి ముఖ్యమయ్యింది. ఎందుకంటే జిఎస్టీ ఎంత వసూలు అయితే అందులో సగం రాష్ట్రాలకు వెళుతుంది. దీంతో పెన్షన్లు, కిలో రూపాయి బియ్యం ఇవ్వడం వంటివి అలవాటు చేసుకున్నారు. పెన్షన్ల పంపిణీకి స్వయంగా సిఎం చంద్రబాబు వెళ్లడం, పెద్దపెద్ద మీటింగ్‌లు పెట్టడం, చెక్కులు అందించడం దారుణం కాక మరోటి కాదు. ప్రతినెలా ఇవి ఖాతాల్లో నమోదు అవుతాయి. వీటికోసం హెలికాప్టర్లు, ప్రత్యేక విమానాలు వేసుకుని వెళ్లి చెక్కులు అందించడం దుబారా ఖర్చు కాక మరోటి కాదు. ఇంతగా దుబారా జరుగుతున్న ఎవ్వరూ నిలదీయడం లేదు. దుబారా పథకాలతో ఓట్లు దండుకునే ఎత్తులు తప్ప రాజకీయ నాయకులకు దేశం, రాష్ట్ర, ప్రజల అభివృద్ధిపై చిత్తశుద్ధి లేకుండా పోయింది. దుబారాలపై పరస్పరం విమర్శలు చేసుకోవడం ఫ్యాషన్‌గా మారింది. ఇకపోతే క్వాంటమ్, పోలవరం, అమరావతి గురించి మాట్లాడుతున్న చంద్రబాబు జిఎస్టీ వడ్డింపులపై మాట్లాడడం లేదు. ఎందుకంటే మోడీకి కోపం తెప్పించే ఏ పనీచేయక పోవడమే ఉత్తమమని భావిస్తున్నారు. గతంలో మోడీతో పెట్టుకుని ఐదేళ్లు అధికారానికి దూరంగా ఉన్న అనుభవం ఉంది. ఇకపోతే తాజా గాణాంకాల మేరకు రాష్ట్రంలో జీఎస్టీ వసూళ్లు పెరిగాయి. ఈ ఏడాది జూన్‌లో రూ.2,591 కోట్ల నికర జీఎస్టీ వసూలైంది. 2017లో జీఎస్టీ అమల్లోకి వచ్చినప్పటి నుంచి జూన్ నెలకు ఇదే అత్యధికం. 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో మొత్తం వసూలైన నికర జీఎస్టీ రూ.8,860 కోట్లు. గతేడాది జూన్‌లో వచ్చిన రూ.3,910 కోట్ల పన్ను ఆదాయం కంటే ఇది 6.58 శాతం ఎక్కువ. ఈ ఏడాది జూన్‌లో ఐజీఎస్టీ సెటిల్మెంట్ రూ.1,365 కోట్లు వచ్చింది. వృత్తి పన్ను రూ.29 కోట్ల నుంచి రూ.49 కోట్లకు పెరిగింది. లిక్కర్‌పై వ్యాట్ రూ.61 కోట్ల నుంచి రూ.86 కోట్లకు, పెట్రోలియం ఉత్పత్తులపై వ్యాట్ రూ.1,380 కోట్ల నుంచి రూ.1,435 కోట్లకు పెరిగింది. ఇవన్నీ బాబు లాంటి వారికి ఆనందం కలిగించేవే. ఎందుకంటే ఆదాయం వస్తే తమ వాటా కూడా వస్తుందన్న ఆనందం. అందుకే బాబు జిఎస్టీపై నోరు మోఎదపడం లేదు. మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యాట్ స్థానంలో జీఎస్టీ పన్ను విధానాన్ని తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. ఇది ప్రభుత్వానికి ఆదాయం పెరగటానికి తోడ్పడింది. గత పార్లమెంట్ సమావేశాల్లో ఇన్సూరెన్స్‌పై జిఎస్టీ తగ్గించాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కోరినా నిర్మలా సీతారామన్ ఈసడించుకున్నారు. నిజానికి ప్రజల సమస్యలను తెలుసుకునే బదులు ఎదురుదాడి చేశారు. అయితే ప్రస్తుతం మధ్యతరగతి భారతీయులకు అనుగుణంగా పన్ను రేట్లలో తగ్గింపును అందించబోతున్నట్లు వెల్లడైంది. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం అనేక వస్తువుల ధరలను అధిక జీఎస్టీ బ్రాకెట్ నుంచి తక్కువ పన్నులకు మార్చాలని కేంద్ర ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు వెల్లడైంది. ఇదే నిజమైతే దీనిపై చర్చ చేయాలి. ఏయే రంగాల్లో ప్రజలు బాధపడుతున్నారో గుర్తించాలి. రాష్ట్రాల సిఎంలతో చర్చించాలి. అయితే ప్రస్తుతం మధ్య తరగతి, దిగువ మధ్య తరగతి ఆదాయం కలిగిన ప్రజల కోసం జీఎస్టీ పన్నుల విషయంలో కూడా పెద్ద మార్పులకు కేంద్రం శ్రీకారం చుడుతోందని సమాచారం. దీనికింద 12 శాతం కింద ఉన్న అనేక వస్తువులపై పన్నును 5 శాతానికి తగ్గించనున్నట్లు వెల్లడైంది. నిజంగా ఇలాంటి ఆలోచన ఉంటే అనేక రంగాలపై పన్ను శాతాన్ని అత్యదికంగా 5శాతానికి తగ్గిస్తే మేలు. ఇకపోతే పన్నుల్లో హేతుబద్ధత లేకపోవడం వల్ల చిన్న,మధ్యతరగి ప్రజలు, కంపెనీలు జిఎస్టీ కట్టుకోలేక దివాళా తీస్తున్నారు. వస్తువలపై డబుల్ డబుల్ పన్నులు పడుతున్నాయి. ఉప్పులు, పప్పులపై జిఎస్టీ పడ్డాక కూడా ఇడ్లీ దోశలపై పన్నులు వాయిస్తున్నారు. మధ్యతరగతి ప్రజలు హోటల్‌కు వెళ్లి టిఫిన్ చేయలేని దుస్థితి నెలకొంది. దేశంలో నిరుద్యోగ తీవ్రత చాలా ఎక్కువగా వుంది. దేశంలో పని చేయగలిగిన శ్రామికుల సంఖ్య 64 శాతానికి పెరిగిందని, కేవలం 37 శాతం మందికి మాత్రమే పనులు దొరికాయని ఓ నివేదిక తెలిపింది. యువతకు ఉపాధి కల్పించడం దేశం ఎదుర్కొంటున్న అతి పెద్ద సవాల్‌గా మారింది. సాంకేతిక పరిజ్ఞానం, కృత్రిమ మేధ ప్రభావంతో నిరుద్యోగం మరింత తీవ్రం కానుంది. ఐటి సేవల రంగాలలో తక్కువ నైపుణ్యం ఉంటే చాలన్న రీతిలో సాగుతోంది. ఐటి కంపెనీలు కూడా ఉద్యోగులను ఉన్న పళంగా తీసేస్తున్నాయి. ప్రధాని మోడీ చెబుతున్నట్లుగా 2047 నాటికి దేశం సమగ్రంగా అభివృద్ధి చెందాలంటే విద్యారంగం, వ్యవసాయరంగం కీలకమని నిపుణులు సూచిస్తున్నారు. అత్యధిక అక్షరాస్యత వున్న కేరళ తలసరి ఆదాయం దేశంలో మొదటి స్థానంలో వుంది. తర్వాత స్థానాల్లో తమిళనాడు, తెలంగాణ వున్నాయి. బీహార్ తలసరి ఆదాయం అతి తక్కువగా వుండడానికి అక్షరాస్యత కూడా ముఖ్య కారణమన్నారు. ఆరోగ్యం, సాంఘిక సంక్షేమం, గ్రామీణాభివృద్ధి రంగాలన్నింటికి నిధుల కేటాయింపులు తగ్గిపోతున్నాయి. మేక్ ఇన్ ఇండియా, మేడ్ ఇన్ ఇండియా నినాదాలను రాజకీయ ప్రచారం కోసం వాడుకుంటున్నారు. ప్రపంచీకరణ ఆర్థిక విధానాల వల్ల ప్రభుత్వ సేవలు కుదించుకుపోయాయి. పేద, మధ్య తరగతి వారికి వచ్చే అరకొర ఆదాయం నుండి విద్య, వైద్యానికి చేసే ఖర్చులు పెరిగిపోయాయి. ఉపాధి అవకాశాలు తగ్గిపోవడంతో పాటు పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలు ప్రజల జీవితాలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. వీటిపై పన్నులు అంటే జిఎస్టీ వసూళ్లు దారుణంగా ఉన్నాయి. ఆర్థిక అంతరాలను తగ్గించడానికి సంపన్నుల మీద పన్నులు వేయడానికి మోడీ ప్రభుత్వం సిద్ధంగా లేదు. పేదరికం లేని సమాజం కోసం ప్రణాళికలు అమలు చేయడం లేదు.

## రాష్ట్రానికి తగిన యూరియా కేటాయించండి

మొదటిపేజీ తరువాయి..

అధిగమించేందుకు తక్షణం చర్యలు చేపట్టాలని కేంద్ర మంత్రి జగత్ ప్రకాశ్‌నడ్డాకు, కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌కు మంత్రి లేఖలు రాశారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనందున రాష్ట్రంలో యూరియా అవసరం అంతకంతకు పెరిగిపోయిందని తెలిపారు. ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబంధించి రాష్ట్రానికి 5 లక్షల మెట్రిక్ టన్నుల కోటాను కేంద్ర ప్రభుత్వం నిర్దేశిరచిందని.. అందులో ఇప్పటి వరకు 3.06 లక్షల టన్నుల యూరియా రాష్ట్రానికి సరఫరా అయిందని చెప్పారు.అరకొర సరఫరా కారణంగా రాష్ట్రంలో దాదాపు 1.94 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కొరత ఏర్పడిందని చెప్పకొచ్చారు. తాజాగా జులై నెలకు నిర్దేశిరచిన సప్లై ప్లాన్ ప్రకారం



రాష్ట్రానికి 1.60 లక్షల మెట్రిక్ టన్నులు రావాల్సి ఉందన్నారు. కానీ అందులో 60 శాతం ఇంపో÷-ట్గ÷డ్? యూరియాను కేటాయించటం ఆందోళన కలిగిస్తోందని లేఖలో పేర్కొన్నారు. దిగుమతుల ద్వారా రాష్ట్రానికి రావాల్సిన యూరియా సకాలంలో రాష్ట్రానికి చేరుకునే పరిస్థితి లేదని, ఇప్పటి వరకు ఆ యూరియాను రవాణా చేసేందుకు అవసరమైన నౌకల కేటాయింపు జరగలేదని లెటర్‌లో ప్రస్తావించారు. దీంతో ఖరీఫ్‌పంటలకు అనువైన సమయంలో యూరియా కొరత రైతులను ఆందోళనకు గురి చేస్తోందని మంత్రి తుమ్మల కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. యూరియా సరఫరాపై కేంద్రం తక్షణమే చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. జులై నెలకు కేటాయించిన 0.97 లక్షల మెట్రిక్ టన్నుల ఇంపోర్టెడ్ యూరియాకు నౌకలను కేటాయించాలని కోరారు. ఆర్‌ఎఫ్‌సీఎల్ నుంచి తెలంగాణకు స్వదేశీ యూరియా సరఫరాను 30,800 టన్నుల నుంచి 60,000 టన్నులకు పెంచాలని వినతి చేశారు. ఏప్రిల్ నుంచి జూన్ వరకు తలెత్తిన యూరియా లోటును భర్తీ చేయడానికి అదనపు కోటాను కేటాయించాలని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు లేఖలో కోరారు.

## బనకచర్లపై దుష్ప్రచారాలు ఆపండి

మొదటిపేజీ తరువాయి..

అమరావతి నుంచి ఇచ్చినట్లుందని విమర్శించారు. ఉత్తమ్ పీపీటీ.. ఏపీ సీఎం చంద్రబాబు తయారు చేశాడా అనే అనుమానం కలుగుతోందని అన్నారు. చంద్రబాబు తెలంగాణ ప్రాజెక్ట్‌లను అడ్డుకున్న విషయాన్ని పీపీటీలో ఎందుకు చూపించలేదని ప్రశ్నించారు. అహంకారంతో మాట్లాడితే.. రేవంత్‌ను ప్రజలు పాతాళానికి తొక్కుతారని హెచ్చరించారు. తెలుగుదేశం, చంద్రబాబుతో ఉన్న అనుబంధాన్ని రేవంత్‌రెడ్డి ఇంకా మర్చిపోలేకపోతున్నారని విమర్శించారు మాజీ మంత్రి హరీష్‌రావు. విభజన హామీల ముసుగులో ప్రజాభవన్ వేదికగా బనకచర్ల ఒప్పందం కుదిరిందని, ప్రజాభవన్ వేదికగా 2024 జులై 6వ తేదీన రేవంత్ తెలంగాణకు మరణశాసనం రాశారని మాజీ మంత్రి హరీష్‌రావు ఆరోపణలు చేశారు. సెప్టెంబర్ 23వ తేదీన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సతీసమేతంగా బెజవాడ పోయి బజ్జీలు తిని బనకచర్లకు పచ్చజెండా ఊపారని విమర్శించారు. బీఆర్ఎస్ పోరాటంతోనే కేంద్ర ప్రభుత్వం బనకచర్లకు అనుమతులు ఇవ్వలేదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ చచ్చిన పాము అయితే.. ఎందుకు తమపై విమర్శలు చేస్తున్నారని నిలదీశారు. కేసీఆర్ పేరు ఎత్తకుండా ఒక్కసారైనా రేవంత్‌రెడ్డి ఉండగలరా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రిగా కాకుండా.. రేవంత్‌రెడ్డి ఇంకా ప్రతిపక్ష నేత మాదిరిగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇరు రాష్ట్రాలు కూర్చుని ఆమోదయోగ్యంగా మాట్లాడుకుందామని మాత్రమే కేసీఆర్ అన్నారని తేల్చిచెప్పారు మాజీ మంత్రి హరీష్‌రావు.÷ఖఆర్ఎస్ హయాంలో బనకచర్లపై ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని మాజీ మంత్రి హరీష్‌రావు క్లారిటీ ఇచ్చారు. రేవంత్‌రెడ్డే సతీసమేతంగా ఉత్తమ్‌ను విజయవాడ పంపించారని ఆరోపించారు. చాలా రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఒక్క ఎమ్మెల్యే, ఎంపీ సీటు కూడా గెలవలేదని.. అంతమాత్రాన ఆ పార్టీ చచ్చిన పాము అవుతుందా అని ప్రశ్నించారు. చచ్చిన పాము ముచ్చట్లు రేవంత్‌రెడ్డి రాహుల్ గాంధీకి చెప్పుకోవాలని ఎద్దేవా చేశారు. రేవంత్‌రెడ్డి చెప్పేవన్నీ అబద్దాలేనని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర హక్కుల కోసం కాకుండా.. రాజకీయ ప్రయోజనాల కోసమే రేవంత్ మాట్లాడుతున్నారని ÷ర్ అయ్యారు. బనకచర్లపై మంత్రి ఉత్తమ్ ఇచ్చిన పవర్ పాయింట్ ప్రెజెంటేషన్‌కు ప్రతిపక్ష పార్టీల ఎమ్మెల్యేలను ఎందుకు పిలవలేదని మాజీ మంత్రి హరీష్‌రావు ప్రశ్నల వర్షం కురిపించారు.

## దేశానికి మోడల్‌గా తెలంగాణ డిజాస్టర్ మేనేజిమెంట్

మొదటిపేజీ తరువాయి..

అరవింద్ కుమార్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ 'వాతావరణ మార్పుల వల్ల ఆకస్మికంగా వచ్చే వరదలు, వర్షాల సమాచారాన్ని ఐఎండీతో సమన్వయం చేసుకొని శాస్త్రీయంగా విశ్లేషించుకొని ఎప్పటికప్పుడు పై స్థాయి నుంచి కింది స్థాయి వరకు అందించేలా వ్యవస్థను రూపొందించుకోవాలి. సమాచార వ్యవస్థ మరింత బలోపేతం కావాలని అన్నారు. రాష్ట్ర స్థాయిలో వర్షాలు, వరదలకు సంబంధం ఉన్న ఇరిగేషన్, విద్యుత్, హెల్త్, వ్యవసాయం, పోలీస్, రవాణా తదితర విభాగాలకు ప్రత్యేక నోడల్ అధికారులను నియమిస్తున్నాం. ప్రకృతి వైపరీత్యాలను మనం అడ్డుకోలేం కానీ వాటి ప్రభావాన్ని తగ్గించడానికి ముందస్తుగా పటిష్టమైన చర్యలు తీసుకుంటే నష్టాన్ని వీలైనంతవరకు తగ్గించగలుగుతాం. ప్రధానంగా కృష్ణా గోదావరి పరీవాహక ప్రాంతాల అధికార యంత్రాంగం వరద ముంపును ముందుగానే గుర్తించి ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి. దీనివలన మనం నష్టాన్ని తగ్గించినవారమవుతాం అన్నారు.నదీపరివాహక ప్రాంతాల్లో ఏ మేరకు వరద ఉధృతి వస్తే ఏఏ గ్రామాలు ముంపునకు గురౌతాయోనన్న సమాచారాన్ని నీటిపారుదల శాఖ ముందుగానే అందించాలి. ఇతర రాష్ట్రాలలో వచ్చే వరద వివరాలు, స్థానికంగా పడిన వర్షం వివరాలు, ఎంత నీటిని విడుదల చే?స్తారనే విషయాలు సవివరంగా ఉండాలి. నదీ పరివాహక ప్రాంతాల్లోని నివాసితులను వరదలు వచ్చిన ప్రతిసారీ సురక్షిత ప్రాంతాలకు తరలించడం కంటే వారికి శాశ్వత నివాసం కల్పించాలి. ఇందుకు సంబంధించి నివాసితుల వివరాలను గుర్తిస్తే అదనపు కోటా కింద ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇస్తామని తెలిపారు. భారీ వర్షాలు, వరదల సమయంలో వాగుల్లో వంకల్లో చెరువుల్లో చిక్కుకున్నవారిని రక్షించడానికి ఎయిర్ లిఫ్ట్ మెకానిజాన్ని సిద్ధం చేసుకోవాలి. ఈ ఎయిర్ లిఫ్ట్ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల గత ఏడాది నా నియోజకవర్గం పాలేరులో చిక్కుకున్న బాధితులను రక్షించుకోలేకపోయానని ఈ సందర్భంగా మంత్రిగారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎయిర్ లిఫ్ట్ మెకానిజం ఏవిధంగా ఉండాలి, విపత్తు సంభవించిన ప్రాంతానికి ఏవిధంగా చేరుకోవాలి వంటి అంశాలపై అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, సెక్రటరీ శివశంకర్, అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్ నాగిరెడ్డి, హైడ్రా కమిషనర్ రంగనాథ్, పంచాయితీరాజ్ కమిషనర్ సృజన, సిపిడిసిఎల్ డైరెక్టర్ ముస్రాఫ్ అలీ, వ్యవసాయ సహకార శాఖ డైరెక్టర్ బి. గోపి. ఐఎండీ అధికారిణి నాగరత్నం. సివిల్ సప్లయిస్ డైరెక్టర్ ముజముల్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు కోటి పరిహారం

మొదటిపేజీ తరువాయి..

గాయపడిన వారికి పూర్తి వైద్యం అందిస్తామని, అన్ని బీమా క్లెయిమ్ ఇస్తామని స్పష్టం చేసింది. బాధిత కుటుంబాలకు అన్నివిధాలా అండగా ఉంటామని సిగాచీ కంపెనీ హామీ ఇచ్చింది. ఈ మేరకు సిగాచీ తరఫున కంపెనీ సెక్రటరీ వివేక్ కుమార్ ఓ ప్రకటన విడుదల చేశారు. 'ప్రమాదంలో 40 మంది మృతి చెందారు. 33 మందికి గాయాలయ్యాయి. మృతుల కుటుంబాలకు పరిశ్రమ నుంచి కోటి పరిహారంతో పాటు అన్ని రకాల బీమా క్లెయిమ్ చెల్లిస్తాం. గాయపడ్డ వారికి పూర్తి వైద్యం అందిస్తాం. బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం. పరిశ్రమ ప్రమాదంపై నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌కి లేఖ రాశాం. మూడు నెలల పాటు కంపెనీ కార్యకలాపాలు మూసివేస్తున్నాం. ప్రమాదానికి రియాక్టర్ పేలుడు కారణం కాదు. ప్రమాదంపై తెలంగాణ ప్రభుత్వం దర్యాప్తు చేస్తుంది. ప్రభుత్వం దర్యాప్తు నివేదిక కోసం వేచి చూస్తున్నాం' అని సిగాచీ కంపెనీ సెక్రటరీ వివేక్ కుమార్ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రమాదం ఘటనకు సంబంధించి దర్యాప్తుకు సహకరిస్తామని.. నిబంధనలు పాటిస్తాం అని ప్రకటనలో తెలిపింది. ప్రమాదంలో గాయపడిన వారికి సాయం చేయటంతో పాటు వారి కుటుంబాలకు పునరావాసం కల్పిస్తామని వివేక్ కుమార్ పేర్కొన్నారు. 35 ఏళ్లలో ఎలాంటి ప్రమాదం జరగలేదని.. ఇది ఘోర ప్రమాదని పేర్కొన్నారు. 3 నెలల పాటు కంపెనీని తాత్కాలికంగా మూసివేస్తున్నా ప్రకటించారు. కంపెనీని పదేళ్ల క్రితం ఎలాంగో గౌడకు లీజుకు ఇచ్చామని.. కంపెనీ బాధ్యతలు ఆయనే చూస్తున్నారని తెలిపారు. పేలుడు ఘటనలో ఎలాంగో గౌడ చనిపోవటంతో వివరాలు తెలియడం లేదని తెలిపారు. ప్రమాదంపై స్టాక్ ఎక్ఛేంజ్ కు సమాచారం ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఇక సిగాచి కంపెనీపై 4 సెక్షన్ల కింద కేసు నమోదైంది. కంపెనీ ఉద్యోగి యశ్వంత్ ఇచ్చిన కంప్లైంట్ తో కేసు నమోదయ్యింది. కంపెనీలో వాడుతున్న పాత మిషనరీ కారణంగా పేలుడు సంభవించినట్లు ఎఫ్ఐఆర్ లో పోలీసులు పేర్కొన్నారు.

## తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందిస్తున్నాం

మొదటిపేజీ తరువాయి..

తెలిపారు. నాగేశ్వర్ రెడ్డి భారతరత్నకు అర్హులన్నారు. ఆయనకు భారతరత్న వచ్చేలా తెలంగాణ నుంచి తన వంతు ప్రయత్నం చేస్తానని చెప్పారు. 66 దేశాల నుంచి పేషంట్స్ ఏఐజీ ఆసుపత్రిలో చికిత్సకు వస్తున్నారని ఇది గర్వకారణమన్నారు. ఇకపోతే గోశామహల్ లో నూతన ఉస్మానియా ఆసుపత్రిని నిర్మించబోతున్నామని.. పనులు కూడా ప్రారంభమయ్యాయని అన్నారు. నిర్మాణంలో ఉన్న వివిధ ఆసుపత్రులు పూర్తయితే మొత్తం 7 వేల పడకలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందిస్తున్నామని.. అందులో హెల్త్ టూరిజం ఒక చాప్టర్‌గా ఉంటుందని సీఎం తెలిపారు. హైదరాబాద్‌ను హెల్త్ టూరిజం హబ్‌గా మార్చేందుకు ప్రయత్నిస్తున్నామని.. అందులో భాగంగానే డాక్టర్ నోరి దత్తాత్రేయుడిని క్యాన్సర్ కేర్ సలహాదారుడిగా నియమించామన్నారు. తెలంగాణ రాష్ట్రం చేపట్టే ప్రణాళికలో డాక్టర్ నాగేశ్వర్ రెడ్డిని కూడా భాగస్వాములు కావాల్సిందిగా ముఖ్యమంత్రి కోరారు. ఆరోగ్యశ్రీ ద్వారా రూ. 10 లక్షల వరకు ప్రభుత్వం పేదలకు ఉచిత వైద్యం అందిస్తోందన్నారు. సమస్య రాకుండా ముందు జాగ్రత్తలు చేపట్టాల్సిన అవసరం ఉందని.. ఇందుకు సరైన విధానంతో ముందుకు వెళుతున్నామని వెల్లడించారు. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలకు హెల్త్ ప్రొఫైల్ కార్డును క్రియేట్ చేయాలని భావిస్తున్నామన్నారు. ఒక యూనిక్ ఐడీతో ఈ హెల్త్ ప్రొఫైల్ కార్డులు ఉంటాయని తెలిపారు. వైద్య రంగం అభివృద్ధికి రూ.11500 కోట్లు కేటాయించామని.. రూ.21500 కోట్లు విద్యా రంగం అభివృద్ధికి కేటాయించామని తెలిపారు. పేదలకు ఉచిత వైద్యం, నాణ్యమైన విద్య అందించాలనే ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నాని పేర్కొన్నారు.

## ప్రతి విద్యార్థి ఇంటర్ పూర్తి చేయగలగాలి

మొదటిపేజీ తరువాయి..

సమీక్ష నిర్వహించారు. విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ దశ కీలకమైనందున.. ఆ దశలో విద్యార్థికి సరైన మార్గదర్శకత్వం లభించాల్సిన అవసరం ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. ఇతర రాష్ట్రాల్లో 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ఉంటుందని.. అక్కడ డ్రాపౌట్స్ సంఖ్య తక్కువగా ఉందని అధికారులు సీఎంకు తెలియజేశారు. ఇంటర్మీడియట్ వేరుగా.. 12వ తరగతి వరకు పాఠశాలలు ఉన్న రాష్ట్రాల్లో అధికారులు అధ్యయనం చేసి ఈ విధానంపై సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ విషయంలో విద్యా కమిషన్, ఆ విభాగంలో పని చేసే ఎన్జీవోలు, పౌర సమాజం సూచనలు, సలహాలను పరిగణనలోకి తీసుకోవాలని సీఎం సూచించారు. ఇంటర్మీడియట్ విద్య మెరుగుకు అన్ని దశల్లో చర్చించి శాసనసభలోనూ చర్చకు పెడతామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఇంటర్మీడియట్‌లో విద్యార్థుల చేరికతో పాటు వారి హాజరుపైనా దృష్టిపెట్టాలన్నారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్స్ స్కూళ్ల నమూనాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. ప్రతి పాఠశాల ఆవరణలో భారీ జాతీయ జెండా ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. పాఠశాలల నిర్మాణం ప్రక్రియను వేగవంతం చేయాలని , నిర్మాణాల ప్రగతిపై ప్రతి వారం తనకు నివేదిక సమర్పించాలని సీఎం అధికారులను ఆదేశించారు. ప్రతి నియోజకవర్గంలో బాలురకు ఒకటి, బాలికలకు ఒకటి యంగ్ ఇండియా రెసిడెన్షియల్స్ స్కూళ్ల నిర్మాణాలను చేపడతామన్నారు. ఇప్పటికే ఒక్కో పాఠశాలకు సంబంధించి స్థల సేకరణ పూర్తయినందున,



రెండో పాఠశాలకు సంబంధించిన స్థల గుర్తింపు, సేకరణ ప్రక్రియపై దృష్టి సారించాలని సీఎం ఆదేశించారు. వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వ విద్యాలయం నిర్మాణ నమూనాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. పలు మార్పులను సూచించారు. సాధ్యమైనంత త్వరగా టెండర్ల ప్రక్రియను పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కేశవరావు, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన, విద్యా శాఖ ప్రత్యేక కార్యదర్శి హరిత, జేఎన్టీయూ రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని షేక్ హసీనాకు 6నెలల జైలుశిక్ష

మొదటిపేజీ తరువాయి..

ఐసిటీ 6 నెలల జైలు శిక్ష విధించింది. బంగ్లా నుంచి పారిపోయిన 11 నెల తర్వాత హసీనాకు ఒక కేసులో జైలుశిక్ష పడటం ఇదే మొదటిసారి. కాగా, ఇదే కేసులో హసీనాతో పాటు గోవిందగంజ్‌కు చెందిన రాజకీయ నేత షకీల్ అకాండ్ బుల్బుల్‌కు కూడా ట్రిబ్యునల్ రెండు నెలల జైలుశిక్ష విధించింది. బంగ్లాదేశ్‌లో రాజకీయ అనిశ్చితి, ఆందోళనలు పతాక స్థాయికి చేరుకోవడంతో 2024 ఆగస్టు 5న షేక్ హసీనా ప్రధానమంత్రి పదవికి రాజీనామా చేసారు. ఢాకాలోని అధికార నివాసాన్ని ఖాళీ చేసి దేశం వదిలిపెట్టారు. అనంతరం క్రమంలో ఆమె న్యూఢిల్లీ చేరుకున్నారు. సురక్షిత ప్రాంతంలో ప్రస్తుతం ఆశ్రయం పొందుతున్నారు. స్వదేశంలో రిజర్వేషన్ ఆందోళనలు చెలరేగడం, ఆ తర్వాత జరిగిన అల్లర్లలో 1,400 మంది ప్రాణాలు కోల్పోయారని షేక్ హసీనాపై నేరాభియోగాలు నమోదయ్యాయి. అయితే తనపై వచ్చిన ఆరోపణలను షేక్ హసీనా తోసిపుచ్చారు.

## మరోమారు పాశమైలారానికి మంత్రి దామోదర

మొదటిపేజీ తరువాయి..

మూడు రోజులైనా తమ వారి ఆచూకీ చెప్పడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చర్యలు చేపడతామంటూ బాధితులను మంత్రి దామోదర రాజనర్సింహ సముదాయించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. సిగాచి ప్రమాద ఘటనలో ఇప్పటి వరకు 36 మృతదేహాలు లభ్యమయ్యాయని.. 13 మంది మిస్సింగ్‌లో ఉన్నారని తెలిపారు. 11 మంది మృతదేహాలను అప్పగించామన్నారు. ఎఫ్ఎస్ఎల్ రిపోర్ట్ వచ్చాక మిగిలిన మృతదేహాలను వాళ్ళ కుటుంబ సభ్యులకు అప్పగిస్తామని అన్నారు. ప్రతిపక్షాలు దీన్ని రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ ఘటనను ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుందని స్పష్టం చేశారు. కంపెనీ యజమాని అందుబాటులోకి వచ్చారని.. ఇప్పటికే కంపెనీపై కేసు నమోదు చేయించామన్నారు. మిగిలిన శిథిలాలు తొలగిస్తే మిగతా 11 మంది ఆచూకీ లభించే అవకాశం ఉందని మంత్రి దామోదర వెల్లడించారు. ఈ ఘటనను కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ సీరియస్‌గా తీసుకున్నారని రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తెలిపారు. బాధితులకు నష్టపరిహారాన్ని ప్రభుత్వం ఇప్పటికే చెల్లించిందని.. కంపెనీ నుంచి కూడా బాధితులకు నష్టపరిహారం అందజేసేలా చూస్తామని అన్నారు. ఈ ఘటనపై ఇప్పటికే కమిటీ వేశామని మీనాక్షి తెలియజేశారు.ముఖ్యమంత్రి , మంత్రులు ఈ ఘటనపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందిస్తున్నామని చెప్పారు. మృతదేహాలను ప్రత్యేకంగా ఫ్రీజర్లలో మార్చురీలో భద్రపరిచామన్నారు. గాయపడిన వారికి కంపెనీ పరంగా ఆదుకుంటామన్నారు.

## టిబెట్ బౌద్ధగురువు ఎంపికలో చైనా జోక్యం సహించడం

మొదటిపేజీ తరువాయి..

కొనసాగుతుందని.. దానిని నిర్వహించే అధికారం గాడెన్ ఫోడ్రోంగ్ ట్రస్ట్‌కు మాత్రమే ఉందని తేల్చిచెప్పారు. ఈమేరకు ఆయన సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు.తన వారసత్వం కొనసాగాలా, వద్దా అనే విషయాన్ని ప్రజలే నిర్ణయిస్తారని తాను 1969లోనే వెల్లడించినట్లు దలైలామా పేర్కొన్నారు. తాజా అభిప్రాయాల ఆధారంగా గాడెన్ ఫోడ్రోంగ్ ట్రస్ట్ మాత్రమే దలైలామా పునర్జన్మను నిర్ణయిస్తుందని.. ఈ ప్రక్రియలో మరెవరికీ జోక్యం చేసుకొనే అధికారం లేదని తేల్చిచెప్పారు. 2011 సెప్టెంబర్ 24నే తాను టిబెట్ బౌద్ధ మత పెద్దలు, నాయకులు, ఇతర సంస్థలతో భేటీ నిర్వహించి.. తన వారసుడి ఎంపిక కొనసాగించాలా..? అనే అంశంపై అభిప్రాయాలు కోరినట్లు పేర్కొన్నారు. దీనికి అన్నివర్గాల నుంచి సానుకూల స్పందనలు వచ్చాయన్నారు. స్పందించిన వారిలో టిబెట్ మతపెద్దలు, చైనాలోని వారు కూడా ఉన్నట్లు వెల్లడించారు. తన వారసత్వం భవిష్యత్తులో కొనసాగాలని వారంతా కోరుకున్నట్లు తెలిపారు. చాలా ఏళ్ల క్రితం దలైలామా ఒక దశలో తనతోనే ఈ సంప్రదాయం ముగిసిపోతుందని ఆందోళన చెందారు. కానీ, ఆ తర్వాత తన పునర్జన్మ టిబెట్ బయట జరగొచ్చని చెప్పారు. టిబెట్‌ను గుప్పిట పెట్టుకోవడానికి తమ చెప్పుచేతల్లో ఉండే కీలుబొమ్మను దలైలామా వారసుడిగా ఎంపిక చేయాలని చైనా ఎప్పటినుంచో ఉబలాటపడుతోంది. ఆ ప్రాంతాన్ని 1950లో ఆక్రమించిన చైనా- ఆ తరవాత దాన్ని తన భూభాగంలోకి మార్చేందుకు ఎన్నో ప్రయత్నాలు చేసింది. ముఖ్యంగా చైనీస్ మూలాలున్న హన్ జాతి ప్రజలు ఇబ్బడిముబ్బడిగా టిబెట్‌లో స్థిరపడేలా చేసింది. ఆక్రమణ తరవాత లక్షల సంఖ్యలో అక్కడి చిన్నారులను దూర ప్రాంతాలకు తరలించి వారికి బ్రెయిన్ వాష్ చేసింది. అక్కడి పీఠభూమిలో విస్తారంగా బొగ్గు, రాగి, క్రోమియం, లిథియం, జింక్, సీసం, బోరాన్ నిక్షేపాలు ఉండడంతో వాటిపైనా చైనా కన్నేసింది. టిబెట్‌పై పట్టు కోసం భవిష్యత్తులో దలైలామా స్థానాన్ని కబ్జా చేయాలని చైనా భావించింది. ఆ స్థానం ఎంపికలో పంచయిన్ లామా పాత్ర చాలా కీలకం. టిబెట్‌లోనే ఉండిపోయిన పంచయిన్ లామా 1989లో అనుమానాస్పద స్థితిలో మరణించారు. ఆయనపై విష ప్రయోగం చేశారంటారు. పంచయిన్ లామా వారసుడిగా ఎంపికైన బాలుడిని తన అధీనంలో ఉంచుకొన్నట్లు కొన్నేళ్ల కిందట బీజింగ్ ప్రకటించింది. ఈ ఎత్తుగడలను గ్రహించిన దలైలామా తన పునర్జన్మ టిబెట్ బయట కూడా జరగొచ్చని ప్రకటించారు. దీంతోపాటు వారసుడిని ఎంపిక చేసే ప్రక్రియ కూడా తమదేనని తేల్చిచెప్పారు.

## మేడారం సమ్మక్క జాతర తేదీలు ఖరారు

మొదటిపేజీ తరువాయి..

కోయ పూజారులు ప్రకటించారు. 2026 జనవరి 28 నుంచి 31 వరకు జాతర జరుగనుంది.మేడారంలో 2026లో నిర్వహించే శ్రీ సమ్మక్క సారలమ్మ మహాజాతర తేదీలను పూజారులు ఖరారు చేశారు. జాతర తేదీలను పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు ప్రకటించారు. బుధవారం మేడారంలోని ఎండోన్‌మెంట్ కార్యాలయంలో పూజారులు, పుర ప్రజలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు మాట్లాడారు.2026 జనవరి 28వ తేదీ నుంచి మేడారం జాతర ప్రారంభం అవుతుందని తెలిపారు. 28న బుధవారం సాయంత్రం కన్నెపల్లి నుండి సారలమ్మ, పూనుగొండ్ల నుండి పగిడిద్దరాజు, కొండాయి నుండి గోవిందరాజులను గద్దెలపైకి తీసుకొస్తారని, జనవరి 29వ సాయంత్రం చిలుకలగుట్ట నుండి సమ్మక్క తల్లిని గద్దె మీదకు తీసుకొస్తారని తెలిపారు. అదేవిధంగా జనవరి 30వ తేదీన వన దేవతలకు మొక్కులు చెల్లింపులు, జనవరి 31వ తేదీన తల్లుల వన ప్రవేశం ఉంటుందని ప్రకటించారు. అనివార్య కారణాల రీత్యా 2024 జాతర తేదీలను 9 నెలల ముందుగానే ప్రకటించారు.



నాలుగు రోజుల పాటు ఈ జాతర జరుగుతుంది. ఆపై 30న వన దేవతలకు భక్తులు తమ తమ మొక్కులను చెల్లించే కార్యక్రమం ఉంటుంది. 31న సాయంత్రం 6 గంటల సమయంలో సమ్మక్క, సారలమ్మ దేవతలు, గోవింద రాజు, పగిడిద్ద రాజు దేవుళ్ల వన ప్రవేశంతో జాతర ముగుస్తుందని కోయ పూజారులు వెల్లడించారు. ఈ జాతరకు ఏర్పాట్లు చేయాల్సిందిగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పూజారులు కోరుతున్నారు. కాగా.. తెలంగాణ కుంభమేళాగా పేరుగాంచిన మేడారం జాతరకు తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తుంటారు. ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం మేడారం జాతర జరుగుతుంది. ప్రతీ రెండు సంవత్సరాలకు ఒకసారి ఈ జాతరను నిర్వహిస్తుంటారు. ఇది ప్రపంచంలోనే అతి పెద్ద గిరిజన పండుగగా ప్రసిద్ధి చెందింది.

**LOST OF PASSPORT**

I, Nagarjun Pujari S/o. Prabhakara Murthy, R/o. 201, Sai Ram Residency, Sri Sai Colony, Nr Vishal Motors, Chintal, Tirumalagiri, Medchal District PIN : 500054.This notice is hereby given to caution the general public that the above said has lost/misplaced his original travel document, Passport bearing No. N5659806 issued at Hyderabad on 11th July' 2016. A formal complaint pertaining to lost document has been registered at Jeedimetla PS of Cyberabad Commissionerate.The general public are hereby cautioned not to deal with the said lost document in any manner. If anyone found may handover the document to the under mentioned.

**Nagarjun Pujari**
Flat No-201, Sai Ram Residency,
Sri Sai Colony, Near Vishal Motors,
Chintal, Tirumalagiri,
Medchal District
**Mob: 9985455444**

## మంత్రి సీతక్కను విమర్శించడం సరికాదు..



**బెజ్జూర్ జులై 02 (ప్రజా జ్యోతి) :** రెండు రోజుల క్రితం రావి శ్రీనివాస్ మంత్రి సీతక్కపై ఆరోపణలు చేశారని మండలకేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోనే కాంగ్రెస్ పార్టీటీపీసీసీ నెంబర్ అర్షద్ హుస్సేన్ అన్నారు. మంత్రి సీతక్కసిర్పూర్ నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని. ఆదివాసిల అభివృద్ధి కోసం పాటుపడుతుందని అన్నారు. నిత్యం ప్రజల సంక్షేమ కోసం పని చేస్తుందని అన్నారు .మంత్రి సీతక్క పై ఆరోపణ చేయడం సరికాదు. విమర్శించే స్థాయి మీది కాదు. ఎమ్మెల్యే ఎన్నికల్లో నీకు డిపాజిట్ రాలేదు. మైనార్టీలకు అన్యాయం చేశావు. నియోజకవర్గంలో ఎన్నో అక్రమాలకు పాల్పడ్డారు. కోసిని శివార్లో అసైండ్ భూమి సుమారుగా 13 ఎకరాలకు కబ్జా చేశావని ఆరోపణ చేశారు. నీకు స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామని అన్నారు. రావి శ్రీనివాస్ నువ్వు ప్రెస్ మీట్ పెట్టి మంత్రి సీతక్కకు క్షమాపణ చెప్పాలిఅనిఅన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బూస శంకర్. రేణిగుంట్ల పెంటయ్య. శ్రీహరి.సుంకరి షణ్ముఖ చారి. సల్మాన్ ఖాన్. ఉమ్మరి లింగయ్య. బాలయ్య. గుమ్ముల శ్రీనివాస్. సుంకరి విష్ణుమూర్తి చారి. జంగిటి మల్లేష్. నౌషాద్. నందారం. తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు స్టేషన్ సందర్శించిన ఎస్పి కాంతిలాల్ పాటిల్....



**బేజ్జూర్ జూలై02(ప్రజాజ్యోతి):** మండలకేంద్రంలోని పోలీసుస్టేషన్ ను జిల్లా ఎస్పి కాంతి లాల్ పాటిల్ బుదవారం సందర్శించారు.వర్షకాల దృష్ట్యా మరుముల గ్రామల ప్రాంతాల గురించి తెలుసుకున్నారు.రికార్డులను తనీఖి చేసారు.పిర్యాదుల పట్ల అలసత్వం వహించ వద్దు అని తేలిపారు.నేరలనియంత్రనకై కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అయన వెంట డిఎస్పీ రామాను జన్.సిఐ.ముత్యం రమేష్.ఎస్సై ప్రవీణ్ కుమార్.సిబ్బంది పాల్గోన్నారు.

## గుస్సాడి కళాకారుడి కుతురుని పరామర్శించి 25 వేల ఆర్థిక సహాయం

### అందించిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్



**ఖానాపూర్ జూలై 2(ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ నియోజకవర్గానికి చెందిన గుస్సాడి కళాకారుల టీం లీడర్ కనక సుదర్శన్ కుమార్తె అయతి హైదరాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది విషయం తెలుసుకున్న నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పరామర్శించారు. డాక్టర్లతో మాట్లాడి ఆయతి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. మెరుగైన వైద్యాన్ని అందించాలని డాక్టర్లను ఆదేశించారు.అనంతరం తనవంతుగా 25వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఐసీయూలోని పాపకు స్వయంగా వెళ్లి ఆప్యాయంగా ఆహారం తినిపించారు ఈ కార్యక్రమంలో ఇంద్రవెల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సోయం మారుతి,తదితరులు ఉన్నారు.

## గంగపుత్రులచే శ్రీశ్రీశ్రీ ముత్యాల పోచమ్మ ఆలయ వార్షికోత్సవం

### - శుక్రవారం బోనాల పండుగ



**ఖానాపూర్ జూలై 2 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీరామ్ నగర్ లో గల పురాతన శ్రీశ్రీశ్రీ ముత్యాల పోచమ్మ ఆలయ వార్షికోత్సవం రెండు రోజులు నిర్వహిస్తున్నట్లు గంగపుత్ర సంఘం ఒక ప్రకటనలో తెలిపింది గురువారం ఉదయం 9 గంటలకు మహిళల చే గంగ నీళ్ల చే అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు మధ్యాహ్నం 3 గంటలకు ఇందిరానగర్ మీదుగా గొల్లన వేసుకొని బోనాలతో ఆర్తి ఆధ్వర్యంలో వేములవాడ పుణ్యక్షేత్రం నుంచి ప్రత్యేకంగా విచ్చేసిన శివశక్తుల ఆధ్వర్యంలో ఘనంగా పోతరాజులచే బోనాల ఊరేగింపు రాత్రి అమ్మవారి కథ కాలక్షేపం భజనలు శుక్రవారం ఉదయం 9 గంటలకు బోనాలు సమర్పించి మొక్కలు చెల్లించుకుని అమ్మవారికి యాటలు బలి ఇవ్వడం జరుగుతుందని గంగపుత్ర సంఘం తెలిపింది ఈ ప్రత్యేక పూజ కార్యక్రమాలు అన్ని మల్లేశం పంతులు ఆధ్వర్యంలో జరుపుతున్నట్లు తెలిపారు.

## వ్యాధుల పట్ల జాగ్రత తీసుకోవాలి



**నార్నూర్ 2 జూన్ ప్రజాజ్యోతి:** భారీ వర్షాల కారణంగా వ్యాధుల పట్ల జాగ్రత తీసుకోవాలి హెల్త్ సూపర్ వైజర్ చరణ్ దాస్ అన్నారు.బుదవారం మండల కేంద్రంతో పాటు, తాడిహత్నూర్, గుంజాల, నాగల కొండ, కొత్తపల్లి హెచ్, యుఐపి సెషన్ సందర్శించి పలు సలహా సూచనలు ఇచ్చినారు. సబ్ సెంటర్ వద్ద గర్భిణీ, చిన్నారులకు వ్యాక్సిన్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెలల వారీగా బాలింత, గర్భిణిని మహిళలు పరీక్షలు చేయించాలి. ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రి యందు జరిగేలా చూడాలి పేర్కొన్నారు. డెంగ్యూ మలేరియా, చికెన్ గున్యా, కలరా మరియు అతిసార వ్యాదులు సోకకుండా చూడాలి అని అభిప్రాయపడ్డారు. వారి వెంట సిబ్బంది అర్ శిలా, జంగుబాయి, అంగన్వాడీ ఉపాద్యాయులు జాదవ్ స్వప్న, ఆడే సంగీత, ఆశ లక్ష్మిబాయి దుర్గే, తదితరులు ఉన్నారు.

## అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పది

### జనహిత అన్నపూర్ణ శాశ్వత అన్నదాతలచే అన్నదాన కార్యక్రమం



**బెల్లంపల్లి, జూలై 02(ప్రజాజ్యోతి) :** జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో జనహిత అన్నపూర్ణ అన్న వితరణ కార్యక్రమం 347 వ సారి బెల్లంపల్లి పట్టణం కాంట చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని ఆకలి తో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా ఏప్రిల్ 13 వ తేదీ 2021 న ప్రారంబించడం జరిగిందని దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ రోజు 347 వ సారి దాత జనహిత అన్నపూర్ణ శాశ్వత అన్నదాతలచే అన్న వితరణ కార్యక్రమం లో భాగంగా జనహిత అన్నపూర్ణ శాశ్వత అన్నదాత షేక్ మక్బుల్ ఉన్నిసా జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు సంగీత్ మొబైల్స్, బెల్లంపల్లి గార్లు యాచకులకి, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్న వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమం లో



సుమారు 180 మందికి ఒక పూట భోజనం అందించడం జరిగిందని ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కొరకు మరింత మంది దాతలు ముందుకు రావాలని అలాగే సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాత సంగీత్ మొబైల్స్ సలీం మరియు వారి కుటుంబ సభ్యులు, సిబ్బంది జనహిత సేవా సమితిక కార్యవర్గ సభ్యులు భీమిని కనకయ్య, మోటపలుకుల అజయ్, నిచ్చకోల గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నానో యూరియాపై అవగాహన చేయాలి

### - రైతులు భూసారాన్ని కాపాడుకోవాలి
### - సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు

**కాగజ్ నగర్, టౌన్ జూలై 2 (ప్రజా జ్యోతి):** కాగజ్నగర్ మండలంలోని పిఎసి ఎస్ సొసైటీ నీ సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు సందర్శించి అధికారులతో మరియు రైతులతో మాట్లాడారు. ఇందులో భాగంగా కాగజ్నగర్ మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబుకు ఎరువుల వివరాలను తెలియజేశారు. నానో యూరియా వాడడం గురించి ఎమ్మెల్యేకు వివరించారు. కాగజ్నగర్ మండలంలో ఎరువుల కొరత లేదని ఎమ్మెల్యేకు మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ వివరించారు. రైతులకు ఎకరానికి సరిపడా ఎరువులు ఇచ్చి నానో యూరియా పైన అవగాహన కార్యక్రమాలు చేయమని ఎమ్మెల్యే హరీష్ బాబు అన్నారు. ఎలాంటి కొరత ఉన్న ఎవరైనా అధిక



ధరలకు ఎరువులు విక్రయించిన వ్యవసాయ శాఖ అధికారికి తెలియజేయాలని అన్నారు. వ్యవసాయ అధికారికి రైతు సోదరులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. రైతులు నానో యూరియా పై మొగ్గు చూపాలని ఖర్చు తగ్గించుకోవాలని భూసారం కాపాడుకోవాలని వివరించారు రైతు సోదరులు ఎవరు కూడా ఎరువుల కొరకు



ఇబ్బంది పడవలసిన అవసరం లేదు ఎలాంటి సమస్య ఉన్న వ్యవసాయ శాఖ అధికారిని సంప్రదించండి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నానో ఏరియా ఎలా పనిచేస్తుందో రైతులకు, ఎమ్మెల్యేకు మండల వ్యవసాయ అధికారి వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు పిఎసిఎస్ కొత్తపేట సీఈఓ సతీష్ పాల్గొన్నారు.

## జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే పాల్గొనే సభను విజయవంతం చేయాలి

### కాంగ్రెస్ పార్టీ పిసిసి ప్రధాన కార్యదర్శి రాంగోపాల్ పటేల్



**ఖానాపూర్ జులై 2(ప్రజాజ్యోతి) :** ఈనెల 4 శుక్రవారం హైదరాబాదులో జరిగే కాంగ్రెస్ సభకు జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున కార్గే పాల్గొనే సభను విజయవంతం చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ గోపాల్ పటేల్ కోరారు నిర్మల్ జిల్లా ఖానాపూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక మీడియా సమావేశం అన్నారు ఖానాపూర్ నియోజకవర్గంలోని గ్రామ స్థాయి నుండి మండలల స్థాయి నాయకులు ఎమ్మెల్యే వేడ్మ బొజ్జు పటేల్ నాయకత్వం లో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల దృశ్య దశ దిశ ఏర్పాటు కోసం సభ జరుగుతున్నట్లు తెలిపారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొనికేని దయనంద్, తాజా మాజీమున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం,ఏఎం సి చైర్మన్ పడిగేలా భూషణ్, వైస్ చైర్మన్ అబ్దుల్ మజీద్,పెంబి మండల అధ్యక్షులు స్వప్నిల్ రెడ్డి జిల్లా ప్రజా పరిషత్ మాజీ కో అప్షన్ సభ్యులు యూసుఫ్ ఖాన్ మాజీ మార్కెట్ చైర్మన్ కడార్ల గంగా నరసయ్య సెక్రెటరీ షబ్బీర్ పాషా, మైనార్టీ మండల పట్టణ అధ్యక్షులు సలీమ్ ఖాన్,షౌకత్ పాషా మాజీ కౌన్సిలర్ లు కిషోర్ నాయక్, జన్నారపు శంకర్ పరిమి సురేష్, నాయకులుజంగిలి శంకర్, ఆమంద శ్రీనివాస్, రాజు నాయక్, మడిగేలా గంగధర్, శెట్టి శ్యామ్, సయ్యద్ అయ్యుబ్ శేషాద్రి ద్యావతి రాజేశ్వర్, జియ షారు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల కోసం ప్రణాళిక సిద్ధం చేయండి

### - ఆశ్రమ పాఠశాలలో సమస్యలపై దృష్టి సారించండి
### - ప్రతి విద్యార్థి విద్య వైద్యం పట్ల శ్రద్ధ వహించాలి
### - ఐటీడీఏ పీవో కుష్బూ గుప్తా
### - హాన్స్ న్యూస్ సర్వీస్ ఖానాపూర్

ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ ఐటిడిఏ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలలో 2025 26 సంవత్సరానికి గాను పగడ్బందీగా కార్యాచరణ రూపొందించి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలక్కుండా అమలు చేయాలని ఉట్నూర్ ఐటిడిఏ పిఓ పుష్ప గుప్త ఆదేశించారు బుధవారం ఉట్నూరులోని కేబి కాంప్లెక్స్ ట్రైబల్ వెల్ఫేర్, డిడి ఎస్ డిటిడిఓలు ఏటీడీవోలు పీఎంఆర్సి హెచ్ఎంలు హెచ్ డబ్ల్యూ లతోపాటు కే జీ బి వి ఎస్ ఓ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. బడిబాట కింద కొత్త ప్రవేశాలు చేర్పించాలని ప్రతిరోజు విద్యార్థులు తరగతి గదులకు హాజరయ్యే విధంగా చూడాలని తరగతుల వారీగా వారికి కావలసినటువంటి పాఠ్యపుస్తకాలు నోటుబుక్కులు పెన్నులు అందజేయాలని



విద్యార్థులకు విద్యా వైద్యంపై వ్యక్తిగత పరిశుభ్రత పై ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు విద్యార్థులతో ప్రతి ఆశ్రమ పాఠశాలలో మెస్ కమిటీలను ఏర్పాటు చేయాలని ఆర్వో ప్లాంట్లను ప్రతిరోజు పరిశీలించాలని అన్నారు ఆశ్రమ పాఠశాలలు ఎక్కడైనా మూసి వేశారా మూసివేసినట్లయితే ఎందుకు మూసివేసారో తదితర వివరాలను తెలియపరచాలని సూచించారు. విద్యార్థుల సంఖ్యకు




అనుగుణంగా ఉపాధ్యాయులు ఉన్నారా లేదా అని అడిగి ఐటిడిఓ పిఓ కుష్బు గుప్త తెలుసుకున్నారు ఆశ్రమ పాఠశాలలలో విద్యార్థులకుఏమైనా సమస్యలు ఎదురైనట్లయితే శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిడి అంబాజీ డిటిడివో రమాదేవి ఆర్‌సిఓ అగస్త్య ఏ సీఎం ఓ జగన్‌తో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాలల బాల్యం - బడులకు అంకితం

- బాల కార్మిక వ్యవస్థను సమిష్టి కృషితో పూర్తిగా రూపు మాపు దాం
- జిల్లా లోని హోటళ్లు, పరిశ్రమ లు, ఇటుక బట్టీలు, పెట్రోల్ బంకులలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలి
- నెల పాటు జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్ • %ఒ॥% కొనసాగనున్న కార్యక్రమాలు
- చట్ట వ్యతిరేకంగా బాలలను, పిల్లలను వెట్టిచాకిరికి వినియో గిస్తున్న వారిపై కేసులు నమో దు చేయాలని ఆదేశం
- పాల్గొన్న వివిధ శాఖల ఉన్నత అధికారులు ఆపరేషన్ ము స్కాన్ సభ్యులు
- పోలీసు ముఖ్య కార్యాలయం లో అన్ని శాఖల అధికారులతో ఆపరేషన్ ముస్కాన్ • %ఒ॥% పై సమీక్ష సమావేశం
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్






**ఆదిలాబాద్ బ్యూరో జులై 2, (ప్రజాజ్యోతి) :** జిల్లాలో బాల కార్మిక వ్యవస్థ ను పూర్తిగా నిర్మూలించడానికి అన్ని శాఖల సమన్వయం ఎం తగానోఉపయోగపడుతుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. బాలల బాల్యం బ డులకు అంకితం కావాలని, బాలలు కార్మికులుగా, కర్షకు లుగా కొన సాగరాదని తెలిపారు. చట్ట వ్యతిరేకంగా బాలలను పనులలో ఉంచుతున్న హో టళ్లు, పెట్రోల్ బంకులు, ఇటుక బట్టీలు, దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ కేసులు నమోదు చేయాలని సూచించా రు. చట్ట వ్యతిరేకంగా బాలల ను పిల్లలను కార్మికులుగా విని యోగిస్తున్న వారిపై కఠినంగా వ్యవహరించాలని అధికారుల కు సూచించారు. ప్రతిరోజు, ప్ర తి ఒక్క ప్రదేశంలో ఆకస్మికం గా తనిఖీలు నిర్వహిస్తూ బాల కార్మికులను నిర్మూలించాలని సూచించారు. ముఖ్యంగా పట్ట ణంలో యాచకులుగా ఉన్న చిన్నారులకు పట్ల ప్రత్యేకంగా వ్యవహరిస్తూ వారిని సంక్షేమ గృహాలకు లేదా బడులకు తర లించాలని సూచించారు. అదే విధంగా గ్రామీణ ప్రాంతాల లో ని ఆదివాసి ప్రజల పట్ల ప్రత్యే కంగా వ్యవహరిస్తూ వారి పి ల్లలు బాల కార్మికులుగా ఉన్న ట్లయితే తల్లిదండ్రులకు సరైన కౌన్సిలింగ్ ఇచ్చి వారిని బడి లో చేర్పించే విధంగా కృషి చే యాలని తెలిపారు. ముఖ్యం గా దాబాలలో ఎలాంటి పిల్లలు చిన్నారులు పనులలో ఉండ కుండా పర్యవేక్షించాలని సూ చించారు. సమిష్టి కృషితో విజ యం సాధించవచ్చు అని బాల కార్మికుల వ్యవస్థను సమూ లంగా శాశ్వతంగా నాశనం చేయ వచ్చని ప్రతి ఒక్కరూ కృత ని శ్చయంతో పనిచేసి రాష్ట్ర పోలీ సు వ్యవస్థకు సహకరించి ఉత్త మమైన ప్రతిభ కనబరచాలని తెలిపారు. అదేవిధంగా గత సంవత్సరం రక్షించిన పిల్లలను ప్రస్తుతంగా వారు ఎక్కడున్నారు, వారి పరిస్థితి ఏంటి, అనేది ఆరా తీయమని అధికారులకు సూచించారు. ప్రతి ఒక్క శాఖ పిల్లలు బడులకు వెళ్లే విధంగా బాధ్యతను వహించాలని తెలి పారు. జిల్లా పోలీస్ శాఖ తర పు నుండి సిసిఎస్ బృందం షీ టీం బృందం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఇద్దరు సిఐలతో కూడిన ముస్కాన్ బృందం సంసి ద్ధంగా ఉంటూ బాల కార్మికుల వ్యవస్థను నాశనం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి సురేందర్ రావు, సిఐ లు ఎన్ చంద్రశేఖ ర్, గున్వంత్ రావు పద్మ, అంజ మ్మ, జిల్లా సంక్షేమ అధికారి కే. మిల్కాసి డబ్ల్యూ సి చైర్మన్ వెంకట్ స్వామి సిడబ్ల్యుసి స భ్యులు సమీర్ ఖాన్, దశరథ్, డిసిపిఓ రాజేంద్రప్రసాద్, అసి స్టెంట్ లేబర్ ఆఫీసర్లు రాజలిం గు, వినోద్ కుమార్, చైల్డ్ హె ల్ప్ లైన్ కోఆర్డినేటర్ సతీష్ కు మార్, ష్యూర్ ఎన్జీవో డిస్టిక్ కో ఆర్డినేటర్ కె వినోద్, మహిత ఎన్జీవో ప్రతినిధి శ్రీకాంత్, చైల్డ్ హెల్ప్ లైన్, డిసిపియు సిబ్బం ది ఉన్నారు.

## మున్సిపల్ కమిషనర్‌ను సన్మానించిన జామ మస్జిద్ సభ్యులు



**ఖానాపూర్ జూలై 2 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయానికి ఇటీవలే మున్సిపల్ కమిషనర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన సుందర్ సింగ్ ను జామా మస్జిద్ అధ్యక్షులు మహమ్మద్ జహీర్ అహ్మద్ కమిటీ సభ్యులతో కలిసి మున్సిపల్ కార్యాలయంలో శాలువాతో సత్కరించి మొక్కను అందించి సన్మానించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణంలో నెలకొన్న సమస్యలు వర్షాకాలం కావడంతో పరిశుభ్రతపై ప్రత్యేకంగా దృష్టిలో పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జమ మస్జిద్ కోశాధికారి మునీర్ ఉద్దీన్, సభ్యులు నసురుల్లా ఖాన్, మొహమ్మద్ సాజిద్, సయ్యద్ జియా, పట్టణవాసులు తదితరులు పాల్గొన్నారు.

## కాశి విశ్వేశ్వరుని దర్శించుకున్న మాజీ ఎంపీ





**ఆదిలాబాద్ బ్యూరో జులై 2, (ప్రజాజ్యోతి) :** కాశీ విశ్వనాథుని సన్నిధిలో మాజీ ఎంపీ సోయం బాపురా వు బుధవారం వారణాసిలో కాశీ విశ్వేశ్వరుని దర్శించు కు న్నారు. గంగా పుణ్య స్నానం అనంతరం విశ్వేశ్వరుని ఆలయంలో రుద్రాభిషేకం పూజల్లో పాల్గొన్నారు. ప్రజ లందరూ బా గుండాలని కోరుకున్నారు. అ నంతరం అర్చకులు సోయం బాపురావుని మర్యాదపూర్వ కంగా సన్మానించారు.

## రాష్ట్రస్థాయి ఉత్తమ అవార్డు అందుకున్న డాక్టర్ మహేష్



**గద్వాల (ప్రజా జ్యోతి) జులై 02:** జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల్ డెంటల్ స్పెషలిస్ట్ డాక్టర్ మహేష్ రాష్ట్రస్థాయి ఉత్తమ డాక్టర్ అవార్డును సినీ యాక్టర్ సుమన్ చేతుల మీదుగా అందుకున్న డాక్టర్ మహేష్ కుమార్ డెంటల్ సర్జన్, గద్వాల లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ వారు తెలంగాణ రాష్ట్రం లో ప్రతి జిల్లా నుండి ఒక ఉత్తమ డాక్టర్ కు అవార్డు ప్రధానం చేయడం జరిగింది,డాక్టర్ వృత్తి నిర్వహిస్తూనే సమాజంలో పేదవారి కోసం సేవా కార్యక్రమాలు నిర్వహించినటువంటి డాక్టర్ ఆయా జిల్లాల లైన్స్ క్లబ్ వారి ద్వారా డాక్టర్ యొక్క వివరాలు సేకరించి సమాజ శ్రేయస్సు కోసం పేదవారి కోసం సేవా కార్యక్రమాలను నిర్వహించినటువంటి డాక్టర్ ను జిల్లా లైన్స్ క్లబ్ లయన్స్ క్లబ్ ఆఫ్ జోగులాంబ గద్వాల వారి ద్వారాఎంపిక చేసి మంగళవారం డాక్టర్స్ డే రోజును పురస్కరించుకొని హైదరాబాద్ బంజారాహిల్స్ నందు గల ప్రసాద్ ఆడిటోరియం నందు 01- 07- 2025 మంగళవారం సాయంత్రం ఈ అవార్డును సినీ యాక్టర్ సుమన్ మరియు లైన్స్ క్లబ్ 320ఎ గవర్నర్ డాక్టర్ మహేందర్ కుమార్ చేతుల మీదుగా ఇవ్వటం జరిగింది.డాక్టర్ మహేష్ గద్వాల ప్రాంతవాసి ఆయన 2001 సంవత్సరంలో మహేష్ డెంటల్ హాస్పిటల్ ను ప్రారంభించడం జరిగింద 2003 సంవత్సరం నుండి ఎన్నో రకాల సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూనే ఉన్నాడు, ప్రతి సంవత్సరం జిల్లాలోని అన్ని మండలాలలో గవర్నమెంట్ హాస్టల్స్ నందు మరియు బ్లైండ్ స్కూల్ నందు మరియు బాలా సదన్ నందు ఒక డెంటల్ డాక్టర్ గా ఆరోగ్యం పట్ల పిల్లలకు అవగాహన కల్పిస్తూ చాలా కార్యక్రమాలు నిర్వహిస్తు,కోవిడ్ మహమ్మారి వ్యాప్తి చెందినప్పుడు మున్సిపల్ కార్మికులకు మెడికల్ క్యాంపులు నిర్వహిస్తూ వారికి కావలసిన మందులు రోగ నిరోధక శక్తి ని పెంపొందడానికి మల్టీ విటమిన్ టాబ్లెట్స్ ను అందజేయడం జరిగింది ఏఎన్ఎం,మెడికల్ ఆశ వర్కర్లకు గొడుగుల పంపిణీ చేయడం జరిగింది,అంతేకాకుండా రంజాన్ మరియు ఉగాది పండుగలకు మహిళకార్మికులకు ప్రతి సంవత్సరం చీరల పంపిణీ చేయడం జరుగుతుంది,ఇలాంటి కార్యక్రమాలు మరి ఎన్నో చేసిన డాక్టర్ మహేష్ ని జిల్లాలో ఉన్నతాధికారులు ప్రశంసించడం జరిగింది, అవార్డు అందుకున్న డాక్టర్ ఎస్ జి మహేష్ ని అభినందించడం జరిగింది,ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆఫ్ జోగులాంబ గద్వాల్ ప్రెసిడెంట్ గట్టు ఈశ్వరయ్య కోశాధికారి ఎ.రామ్మోహన్ సభ్యులు డాక్టర్ మోహన్ రావు సార్,వైస్ ప్రెసిడెంట్ కృష్ణయ్య, పి.డి సెక్రెటరీ కరాటే శ్రీహరి,మరియు సభ్యులు హెచ్.కే.బషీర్ లైన్స్ క్లబ్ జోగులాంబ గద్వాల్ సభ్యులు అందరీ తో పాటు డాక్టర్ మహేష్ మిత్రులు,ఉన్నత పోలీసు అధికారి షాకీర్ హుస్సేన్ సార్ అడిషనల్ ఎస్పీ రాచకొండ సర్కిల్, మరియు గురు నాయుడు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్,సత్యనారాయణ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్,జోగులాంబ గద్వాల జిల్లా డి వైఎస్ ఓ పి.జితేందర్,బషీర్ అహ్మద్ పి.డి, జోగులాంబ గద్వాల జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విజయ్, ఈ కార్యక్రమంలో పాల్గొంటూ డాక్టర్ మహేష్ ని అభినందించడం జరిగింది.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు

– ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి







**నగర్ కర్నూల్ – జులై 02 ప్రజా జ్యోతి** అర్హులైన ప్రతిఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు. బుధవారం బిజినపల్లి మండలం పాలెం గ్రామంలో ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లకు భూమిపూజ నిర్వహించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలకు నివాస అవసరాలను తీర్చే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన సంకల్పాన్ని ముందుకు తీసుకెళ్లే ప్రయత్నంగా ఇందిరమ్మ ఇళ్ల పంపిణి కార్యక్రమం జరుగుతుందని, పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మఇల్లు మంజూరౌతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్,మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పై ప్రతి ఒక్కరు అవగహన కలిగి ఉండాలి

– సైబర్ సెక్యూరిటీ బ్యూరో సీఐ రాజు



**గద్వాల జులై 02(ప్రజా జ్యోతి ప్రతినిధి):** సాంకేతిక పరిజ్ఞానం తో కొత్త కొత్త మార్గాలలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్త గా ఉండాలని,ఆశ,అత్యాశ లే సైబర్ నేరగాళ్ల పెట్టుబడి అని జోగులాంబ గద్వాల్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో సిఐ రాజు అన్నారు.జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు ఆదేశాల మేరకు సైబర్ జాగృతి దివాస్ సందర్భంగా బుధవారం గద్వాల్ పట్టణం లో కొట్టం కాలేజ్ విద్యార్థులకు,సైబర్ అవేర్నెస్ గురించి అవగాహన కల్పించడం జరిగింది.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ,కొత్త కొత్త సాంకేతిక పరిజ్ఞానంతో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని అన్నారు.డబ్బుల పోయాక బాధపడటం కంటే అవగాహనా తో వ్యవహరించి జాగ్రత్తగా ఉండాలని అన్నారు.సైబర్ నేరగాళ్లు ప్రజలనూ మోసం చేస్తున్న విధానాన్ని సీఐ కళాశాల యువతకు తెలియజేశారు.ప్రస్తుత కాలంలో జరుగుతున్న నేరాలు అయిన పీఎం కిసాన్ యోజన అంటూ ఏపీకె ఫైల్స్,వాట్సాప్లో ఫార్వర్డ్ చేస్తున్నారు,ఈ ఏపీకె ఫైల్ ఓపెన్ చేస్తే ఫోన్ హ్యాక్ కు గురి అయి డబ్బులు పోయే అవకాశం ఉంటుంది, అలాగే జంప్డ్ డిపాజిట్ స్కీం,డిజిటల్ అరెస్టు,ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్,సైబర్ బుల్లింగ్ గురించి విద్యార్థులకు సీఐ అవగాహన కల్పించారు.మన ఆశ,అత్యాశ లే సైబర్ నేరగాళ్ల పెట్టుబడి అని,డబ్బులు ఎవ్వరు ఉరికే ఇవ్వరు అనే విషయాన్నీ ప్రజలు గ్రహించాలని అన్నారు.అలాగే బ్యాంక్ అధికారులు ఎవరు కూడా ఫోన్ చేసి ఓటీపీ వివరాలు అడగరు అనే విషయాలను గుర్తించాలని ,బ్యాంక్ వారు ఏలాంటి మెసేజ్ లు గాని,లింక్స్ పంపరని ఇట్టి విషయాలు యువత కుటుంబ సభ్యులకు తెలియజేయాలని,ఏమైన సందేహాలు ఉంటే బ్యాంక్ కు వెళ్ళి నిర్ధారించుకోవాలి అని అన్నారు.అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం అంటూ ఏదైనా ప్రభుత్వ శాఖ వారు అని ఫోన్ చేసి ఓటీపీ వివరాలు అడిగితే చెప్పవద్దు ఆని అలాంటి వారు ఓటీపి అడుగరనే విషయన్ని గ్రహించాలని అన్నారు. ప్రజలు ,గ్రూప్ లలో లేదా వ్యక్తిగత నెంబర్ లకు అపరిచిత వ్యక్తుల నుండి ఎస్ ఎమ్ ఎస్ ఈ మెయిల్స్ ద్వారా గాని,వాట్సాప్ ట్విట్టర్ ద్వారా వచ్చే బ్లూ కలర్ లింక్స్ ను క్లిక్ చేసి మోసపోవద్దని,అలా వచ్చే మెసేజ్ లకు స్పందించవద్దు,చిన్న చిన్న తప్పిదాలతో తాము కష్ట పడి సంపాదించిన డబ్బును పోగొట్టుకోవద్దని విద్యార్థులకు సూచించారు.ఎవరైనా సైబర్ నేరాలకు గురైన వెంటనే స్పందించి1930 కి సమాచారం అందించి ఎన్ సి ఆర్ పి పోర్టల్ లో ఫిర్యాదు చేస్తే సంబంధిత పోలీస్ స్టేషన్ వారు తక్షణమే స్పందిస్తారు.తద్వారా పోయిన డబ్బులు రికవరీ చేసుకునే అవకాశం ఉందని అన్నారు.ఈ కార్యక్రమ%శీ% లో సైబర్ సెక్యూరిటీ బ్యూరో కానిస్టేబుల్ రమేష్ ఆచారి గద్వాల్ టౌన్ సైబర్ వారియర్ బి రాజు,కలశాలల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజాపాలనలో 1962 అంబులెన్స్ సిబ్బందికి కష్టాలు

– మూడు నెలలుగా జీతాలు రాక ఇబ్బంది పడుతున్న సిబ్బంది








**కల్వకుర్తి, జులై 2( ప్రజా జ్యోతి):** గ్రామీణ ప్రాంతాలలో పశువులకు వైద్య సేవలు అందించడం కోసం గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన పశు సంచార మొబైల్ వైద్యశాలను 1962 పేరుతో ఏర్పాటు చేశారు.వైద్య సేవల సిబ్బందికి వేతనాలు అందక అవస్థలు పడుతున్నరు. పశువులకు మెరుగైన సేవలు అందించాలనే సంకల్పంతో 2017లో పశు సంచార వైద్య సేవల (1962 అంబులెన్స్)ను ప్రారంభించారు. జిల్లాలోని కల్వకుర్తి నియోజకవర్గానికి ఒక అంబులెన్స్ కేటాయించారు. ఇందులో డాక్టర్, సహాయకులు, డ్రైవర్, హెల్పర్ విధులు నిర్వర్తిస్తున్నారు. రైతులు 1962 నంబర్ కు కాల్ చేసిన వెంటనే అంబులెన్స్ అక్కడకు వెళ్లి పశువులకు వైద్యం అందిస్తారు. మూగ జీవాల పాలిట సంజీవనిలా పని చేస్తున్న 1962 అంబులెన్స్ పని చేస్తున్న సిబ్బందికి వేతనాలు రాక దుర్భర జీవితాలను గడుపుతున్నారు. 3 నెలలుగా జీతాలు లేక సిబ్బంది కుటుంబ పోషణ కోసం భారమవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాలు ఎన్ని మారిన సరైన సమయానికి జీతాలు ఇవ్వడం లేదని అన్నారు. చాలీచాలని జీతాలతో తాము జీవనం సాగిస్తున్నామని అయినా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. వేతనాలు లేకున్నా సిబ్బంది మాత్రం మూగ జీవాలపై ఉన్న ప్రేమతో అంకిత భావంతో విధులు నిర్వర్తిస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి 1962 అంబులెన్స్ అగక ముందే.. సిబ్బంది వేతనాలు విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

– పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్న 2004-05 బ్యాచ్ విద్యార్థినులు

– ఉపాధ్యాయులకు సన్మానం




**కల్వకుర్తి జులై 2( ప్రజా జ్యోతి):** పట్టణంలోని శ్రీ లక్ష్మి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో బుధవారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.. ఆమనగల్లు పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో 2004-05 పదో తరగతి చదివిన విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా... విద్యార్థులు 20 ఏళ్ల తర్వాత కలుసుకోవడంతో ఎంతో ఆప్యాయంగా పలకరించుకున్నారు.. తమ జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. తమకు చదువు చెప్పిన గురువులను కలుసుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. గురువులచే కేక్ కట్ చేయించారు.. ఉపాధ్యాయులను పూలమాలశాలలతో సన్మానించారు. ఆట, పాటలతో ఆనందాలను పంచుకున్నారు.. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శోభారాణి, హేమలత,నారాయణ గౌడ్, లలిత, శిలా, కరుణ, రాజేశ్వరి, శోభారాణి, బుచ్చమ్మ, ఎలిజబెత్, శ్యామలాదేవి, కుమార్ పూర్వపు విద్యార్థులు స్వాతి, పల్లవి తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ సాగులో జిల్లా ఆదర్శంగా నిలవాలి

– జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

– జిల్లాల్లో ఆయిల్ ఫాం సాగుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహం







**కల్వకుర్తి జులై 2( ప్రజా జ్యోతి):** మాదారం గ్రామం నుండి రైతు పొలానికి ట్రాక్టర్ పై వచ్చిన జిల్లా కలెక్టర్లకు అధికారులు, రైతులు, పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. ఆయిల్ పామ్ సాగుపై రైతుల దృష్టి సారించాలని, ఆయిల్ పామ్ సాగులో నాగర్ కర్నూల్ జిల్లా ఆదర్శంగా నిలవాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం పరిధిలోని ఊర్కోండ మండలం మాదారం గ్రామంలో జిల్లా ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో రైతు శ్రీకాంత్ కు చెందిన 10 ఎకరాల పొలంలో 500 ల మొక్కల ఆయిల్ పామ్ ప్లాంటేషన్ కార్యక్రమానికి నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ హాజరై నారు. మాదారం గ్రామం నుండి శ్రీకాంత్ పొలానికి ట్రాక్టర్ లో ప్రయాణించి రైతు పొలానికి చేరుకున్నారు. తన 10 ఎకరాల పొలంలో 500 మొక్కలతో ఆయిల్ ఫామ్ వ్యవసాయ సాగుకు శ్రీకారం చుట్టిన సందర్భంగా రైతు ను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ప్రత్యేకంగా అభినందించారు. మాదారం గ్రామంలో మరో రైతు కృష్ణారెడ్డి %ం/శీ% ప్రతాపరెడ్డి ఆయిల్ ఫామ్ మొదటి క్రాప్ కట్టింగ్, అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి రైతు పొలంలో ఆయిల్ ఫామ్ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా రైతులకు అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ.. నాగర్ కర్నూల్ జిల్లా ఆయిల్ పామ్ తోటల సాగుకు అనుకూలంగా ఉన్నట్లు ఆయిల్ పామ్ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు కూడా దిగుబడి బాగుంటుందని, గతంలోనే జిల్లాను సందర్శించి ధ్రువీకరించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ సాగుకు ప్రోత్సాహం ఇస్తూ, ఆయిల్ పామ్ పంటను పెంచే దిశగా రైతులకు అవసరమైన సాయాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం రైతు పొలంలో నాటిన ఆయిల్ పామ్ గెలలు, రానున్న నాల్గవ సంవత్సరం నుంచి 30సంవత్సరాలవరకు దిగుబడి వస్తుందన్నారు. ప్రస్తుతం ఇతర దేశాలనుంచి ఆయిల్ దిగుమతి చేసుకుంటుందన్నారు. ఆయిల్ పామ్ తోటలు అధికంగా వేయడంవలన ఆయిల్ మనమే ఉత్పత్తి చేసుకోవచ్చన్నారు. దీని వల్ల రైతులకు దీర్ఘకాలికంగా స్థిర ఆదాయం లభించే అవకాశం ఉంది. రైతులకు పూర్తిస్థాయి అవగాహన కల్పించి, జిల్లాలో మరింత దిగుబడిని పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు. నాగర్ కర్నూల్ జిల్లాలో ఇప్పటికే 7 వేల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ పంట సాగు జరిగిందని, ఆయిల్ పామ్ తోటలను విస్తృతంగా పెంచడం ద్వారా మనమే అవసరమైన ఆయిల్‌ను ఉత్పత్తి చేసుకోగలమని అభిప్రాయపడ్డారు. జిల్లాలో 60 వేల మంది రైతులు 10 ఎకరాల పొలం కలిగిన ఉన్నారని వారందరూ ఆయిల్ ఫామ్ సాగు పై దృష్టి సారించాలని, రైతు పంటల మార్పిడి పద్ధతిలో ఆయిల్ పామ్ ను చేర్చడం వల్ల వారికీ స్థిరమైన ఆదాయం లభించవచ్చు అని కలెక్టర్ సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఉద్యాన శాఖ అధికారి వెంకటేశం, తాహసిల్దార్ యూసఫ్ అలీ, తదితరులు ఉన్నారు.

## 8వ,రోజుకు చేరిన జర్నలిస్టుల నిరాహార దీక్షలు

**నాగర్ కర్నూల్ :02 జులై ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ నియోజకవర్గం కొల్లాపూర్ పట్టణం లోని ఆర్డిఓ కార్యాలయం ముందు జర్నలిస్టులు తమ న్యాయమైన డిమాండ్ల సాధనకై చేస్తున్న రిలే నిరాహార దీక్షలు బుధవారానికి 8వ,రోజుకు చేరుకున్నాయి.దీక్షలో భాగంగా దీక్షా శిబిరంలో ప్రజలతో దీక్షకు మద్దతు తెలుపుతూ సంతకాల సేకరణ చేశారు.ఈ సందర్భంగా జార్నలిస్టులు మాట్లాడుతూ తమ న్యాయమైన డైమండ్లు పరిష్కారం అయ్యేవరకు దీక్షలు విరమించేది లేదని అన్నారు.



## డ్యూటీ మీట్‌ను విజయవంతం చేయాలి

– జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్



**నాగర్ కర్నూల్ :2 జులై ప్రజా జ్యోతి** నేడు (గురువారం) నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిర్వహించే డ్యూటీ మీట్ ను విజయవంతం చేయాలనీ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ జిల్లా పోలీస్ అధికారులకు పిలుపునిచ్చారు.ఈ డ్యూటీ మీట్ రెండు రోజుల పాటు జిల్లా కేంద్రంలోని ఓల్డ్ పోలీస్ హెడ్ క్వార్టర్ మరియు న్యూ పోలీస్ హెడ్ క్వార్టర్ లో రెండు చోట్ల జరగనుంది,ఈ పోలీస్ డ్యూటీలో ఉమ్మడి మహబూబ్ నగర్ కు చెందిన పోలీస్ అధికారులు పాల్గొంటారని,జిల్లా పోలీస్ అధికారులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.నేటి పోలీస్ డ్యూటీలో ఫోరెన్సిక్ సైన్స్ రిటన్ టెస్ట్, క్రైమ్ ఇన్వెస్టిగేషన్, మెడికో లీగల్ టెస్ట్,లిఫ్టింగ్ అండ్ ప్యాకింగ్ ఆఫ్ ఎగ్జిభీట్,ఫింగర్ ప్రింట్స్, క్రైమ్ సీన్ ఫోటోగ్రఫీ అండ్ వీడియోగ్రఫీ, అబ్జర్వేషన్ ఈ విభాగాలలో ఉమ్మడి జిల్లా పోలీస్ అధికారులు పాల్గొంటారని, ముగింపు కార్యక్రమాన్ని 4వ, తేది (శుక్రవారం) కండక్ట్ చేస్తామని ఎస్పీ తెలిపారు.

## అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి






**నాగర్ కర్నూల్ : జులై 02 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లా మున్సిపాలిటీ పరిధిలోని నాగనుల్ గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి బుధవారం పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్నారు.ఇందులో భాగంగా రైతు వేదిక లో నిర్వహించిన జాతీయ ఆహార భద్రత మిషన్ మిని కిట్స్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పంపిణి చేశారు.అనంతరం గ్రామం లో మంజూరైనా ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ నిర్వహించారు.అదేవిదంగా నూతనంగా నిర్మించే సి సి రోడ్లుకు శంకుస్థాపన చేసి, 5 వ, వార్డులో ప్రజలకు తాగునీరు అందించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన బోర్ మోటార్ ను పూజ చేసి ప్రారంభించారు.కార్యక్రమంలో అధికారులు, మాజీ కౌన్సిలర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### ఉపాధ్యాయులు సమయ పాలన పాటించి, విద్యార్థులకు మంచి విద్యనందించాలి

– ఎంఈవో వెంకటేశ్వరరావు





**గద్వాల జూలై 02(ప్రజా జ్యోతి ప్రతినిధి):** పాఠశాల సందర్శనలో భాగంగా బుధవారం కేజీబీవీ, యూపీఎస్ గువ్వలదిన్నె, తూర్పుతండా,పూజారితండా పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులకు పలు అంశాలపై సలహాలు సూచనలు మండల విద్యాధికారి వెంకటేశ్వరరావు ఇవ్వడం జరిగింది.కేజీబీవీలో విద్యార్థుల అడ్మిషన్స్,భోజనం, బోధన,యూనిఫామ్స్,ఉపాధ్యాయుల హాజరు పై సమీక్షా చేయడం జరిగింది.గువ్వలదిన్నె పాఠశాలలో భోజనం,ఎఫ్ ఎల్ ఎన్ బోధన విధానం పిల్లల బట్టలు,పుస్తకాలు, ఉపాధ్యాయుల హాజరు తదితర అంశాలపై విచారణ,పూజారితండా, తూర్పుతండా పాఠశాలలలో విద్యార్థుల హాజరు,పిల్లలకు నాణ్యమైన భోజనం పాఠశాలలో మౌలిక వసతులు కల్పించడం, అదేవిదంగా ఏపీఎంని కలిసి పూర్తి స్థాయిలో విద్యార్థులకు దుస్తులను సరిపోయే విదంగా స్టిచ్చింగ్ చేసి అన్ని పాఠశాలలకు అందించాలని చెప్పడం జరిగింది. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు,సి ఆర్ పి లు,యుగంధర్,పాపయ్య శివరాజు పాల్గొన్నారు.

# ఫిర్యాదుదారులతో మర్యాద పూర్వకముగా వ్యవహారించాలి



- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్.
- కమిషనర్‌కు పుష్పగుచ్చాలను అందజేసి స్వాగతం పలికిన ఎస్సై ఏ ప్రవీణ్ కుమార్..



**ఎల్కతుర్తి జులై 2 (ప్రజాజ్యోతి) :** పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల అధికారులు, సిబ్బంది మార్యాదపూర్వాకంగా వ్యవహారించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎల్కతుర్తి పోలీస్ అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. తనిఖీలకై పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్ కు స్టేషన్ ఎస్.ఐ ప్రవీణ్ కుమార్ పుష్పాగుచ్చాలను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసులు సీపీకి గౌరవ వందనం చేశారు. పోలీస్ కమిషనర్ పోలీస్ సిబ్బంది నిర్వహించిన పరేడ్ తో పాటు కిట్ ఆర్టికల్స్ తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్ స్టేషన్ పరిసరాలను, వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను పరిశీలించి కేసు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పెండింగ్ కేసులు,కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి పోలీస్ కమిషనర్ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం సిబ్బందిని శాఖపర మైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చివరగా పోలీస్ కమిషనర్ స్టేషన్ ఆవరణలో మొక్కలను నాటారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలంటే.. ప్రతి పోలీస్ ఉద్యోగి నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించాలి. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటు, మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులు ఆలకించాల్సిన బాధ్యత అందరిపై ఉంది" అని సీపీ పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా,కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, ఎల్కతుర్తి సిఐ పులి రమేష్ వున్నారు.

# సైబర్ క్రైమ్ నేరాల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి








**దామెర, జూన్ 2 (ప్రజా జ్యోతి) :** సైబర్ క్రైమ్ నేరాల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని దామెర ఎస్సై కొంక అశోక్ తెలిపారు. దామెర మండలంలోని ఏకశిల స్కూల్ విద్యార్థిని విద్యార్థులకి సైబర్ క్రైమ్,రోడ్డుప్రమాదాలు, డయల్100, బాల కార్మికులు, బాల్య వివాహాలు, సీసీ కెమెరాల ఉపయోగాలు, గుట్కా, గంజాయి, డ్రగ్స్, మత్తు పదార్థాల వల్ల యువకులు వారి జీవితాలను నాశనం చేసుకోవద్దని, మూఢ నమ్మకాలు, మరియు 4 జి విషయాలపై దామెర ఎస్సై కొంక అశోక్ విద్యార్థిని విద్యార్థులకి అవగాహన కల్పించినాడు. ప్రతి ఒక్కరూ ఎలాంటి చెడు అలవాట్లకు బానిసలు కాకుండా మంచి చదువులు చదివి మంచి ఉద్యోగాలు సంపాదించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకరావాలని ఎస్సై తెలిపారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం అందరు పాటు పడాలని చెప్పినాడు. ఈ కార్యక్రమ%ళి% లో దామెర ఎస్సై కొంక అశోక్, ఏకశిల స్కూల్ డైరెక్టర్ కొండాల్ రెడ్డి, ప్రిన్సిపల్ గోకుల్, వైస్ ప్రిన్సిపల్ దీపా, దామెర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రి సీతక్కపై నిరాదరమైన వార్తలు రాస్తే సహించబోం



కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య

**కొత్తగూడ జులై 2 ప్రజాజ్యోతి :** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద పత్రిక ప్రింట్మీడియా ఎలక్ట్రానిక్ మీడియా విలేకర్ల సమావేశం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు... జులై 1న మంత్రి సీతక్క పై .. కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్‌పై నిరాధారమైన ఆరోపణలతో తప్పుడు వార్త ను ప్రచురితం చేసిన ఓ ప్రముఖ పత్రిక వార్తను ఖండించిన కాంగ్రెస్ పార్టీ కొత్తగూడ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య.. అట్టి వార్త పైన మాట్లాడుతూ... నిరంతరం ప్రజల కోసం నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేస్తున్న మంత్రి సీతక్క పైన ఉన్న అభిమానాన్ని ప్రజల నుండి ఎవరు దూరం చేయలేరు ఆనాడు తెలంగాణ సాయుధ పోరాటంలో వున్న.. ప్రతిపక్షంలో ఉన్న.. నేడు అధికారంలో ఉన్న నిరంతరం ప్రజల కోసమే ప్రజల అభివృద్ధి కోసమే పనిచేస్తున్న రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క.. ములుగు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ మంత్రి సీతక్క స్ఫూర్తితోనే జిల్లా మొత్తంలో ఎక్కడ సమస్య ఉన్నా గానీ ప్రజలకు ఎలాంటి అవసరం ఉన్నా గాని వెంటనే స్పందించి అట్టి సమస్యలను రాష్ట్రమంత్రి సీతక్క సహకారంతోని అట్టి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారం చేసి ప్రజలకు అందుబాటులో ఉండి ములుగు నియోజకవర్గంలో వందల కోట్లు ప్రభుత్వ నిధులతో అభివృద్ధి పనులు చేస్తున్నారు నియోజకవర్గ అభివృద్ధిని చూసి జీర్ణించుకోలేకపోతున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు నమస్తే తెలంగాణ దినపత్రిక లో ఆకాశ రామన్న ఎవరో రాసిన దానిని ప్రచురితం చేసి సీతక్కను కాంగ్రెస్ పార్టీని పార్టీ నాయకులను అబద్ధపు వార్తలతో దెబ్బతీయాలని చూసిన ప్రజలు ఊరుకోరు ఎవరు ఏంటిదని ఎప్పటికప్పుడు ప్రజలు గమనిస్తూనే ఉంటారు మునుముందుగా ఇలాంటి తప్పుడు రాతలు రాస్తే ఇక సహించబోమని ప్రజలే తగు బుద్ధి చెప్తారని హెచ్చరిస్తున్నాం పత్రికల నైతిక విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత మరియు మీకు జ్ఞానోదయం కలగాలని సమాజంలో పేరు ప్రతిష్టలు రావాలంటే వాస్తవాన్ని మాత్రమే ప్రజలకు వివరించాలని మండల అధ్యక్షులు వజ్జ సారయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డి, లావణ్య వెంకన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, బిట్ల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి, బొల్లు రమేష్ నర్సంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్. ఇర్ప రాజేశ్వర్ కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి గుమ్మడి సమ్మయ్య కొత్తగూడ టౌన్ అధ్యక్షులు, మల్లెల రణధీర్ స్థానిక కొత్తగూడ మాజీ సర్పంచ్.బోయినేని ప్రశాంత్ రెడ్డి కొత్తగూడ యూత్ అధ్యక్షులు ముడిక సంతోష్ యాదవ్, బొల్లం ఐలయ్య కోనాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు. బూర్కా పుష్పలత నరేందర్ మాజీ ఎంపిటిసి కొత్తగూడ తోలేం అనంతరావు రాజం సాంబయ్య టౌన్ గ్రామ కమిటీ కోశాధికారి. బోడ ఈరియా ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు. సోలెం వెంకన్న మండలం నాయకులు. సిరిగిరి సురేష్ సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్, దేవర శ్యాంసుందర్. గొందిరాజు మండల నాయకులు. తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్‌కు సమ్మె నోటీసు



**తొర్రూరు, జులై 2 (ప్రజాజ్యోతి) :** ఈనెల 9న దేశ వ్యాప్తంగా జాతీయ కార్మిక సంఘాలు చేస్తున్న సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం తొర్రూర్ మున్సిపల్ కమిషనర్‌కు పారిశుధ్య కార్మికులు టియుసిఐ ఆధ్వర్యంలో సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి మాట్లాడుతూ దేశంలో సుమారు 50 కోట్ల మంది సంఘటిత అసంఘటిత రంగాల కార్మికులు ఉన్నారని అన్నారు.వారికి ఉపాధి పని భద్రత కల్పిస్తానని ఇచ్చిన హామీ విస్మరించిన మోడీ ప్రభుత్వం పై కార్మిక వర్గం ఐక్యంగా సమర శంఖం పూరించిందని అన్నారు. నాలుగు లేబర్ కోడ్లను బేషరతుగా ఉపసంహరించుకొని కాల రాయబడుతున్న కార్మిక వర్గం హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు. అర్జున్ సేన్ కమిటీ నివేదిక ప్రకారం ప్రతి కార్మిక కుటుంబానికి ఒక నెల రోజులకి కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అసంఘటిత రంగాలలో పనిచేస్తున్న కొట్లాదిమంది కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం లేక తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టుబడిదారులు కార్మిక వర్గాన్ని యదేచ్ఛగా దోచుకోవడానికి మణికంఠల పెంపు నిర్ణయాన్ని ఆపివేయాలని అన్నారు. భారత రాజ్యాంగం ప్రకారం ఉన్న హక్కులను కార్మిక వర్గానికి అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అందుకోసమే జూలై 9న దేశవ్యాప్తంగా అన్ని రంగాల కార్మికులు తమ పనులను బంద్ చేసి పెద్ద ఎత్తున నిరసన తెలియజేస్తున్నారని తెలితెరుపారు. స్పందించిన మున్సిపల్ కమిషనర్ ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అరవపల్లి వెంకన్న, యూనియన్ తొర్రూర్ అధ్యక్షుడు మంగళపల్లి రామస్వామి, నరసింహ మురళి, యాకయ్య, చంద్రయ్య, శ్రీరాములు, నవీన్, వెంకన్న, లక్ష్మి, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎన గందుల ఉప్పలయ్య కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



**రాయపర్తి, జులై 02, ప్రజాజ్యోతి :** రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బుధ వారం వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుడు, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎనగందుల ఉప్పలయ్య మరణించగా వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, లేతకుల మధుకర్ రెడ్డి, బందెల బాలరాజ్, గ్రామ పార్టీ ఇంచార్జి గాదె రవీందర్ రెడ్డి, రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్,రాయపర్తి గ్రామ పార్టీ అధ్యక్షుడు ముద్రబోయిన సుధాకర్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు గజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్,ఫౌండేషన్ కోఆర్డినేటర్స్ ఉబ్బని సింహాద్రి, సంకినేని ఎల్ల స్వామి దేవస్థానం మాజీ డైరెక్టర్ చిన్నల ఉప్పలయ్య, మండల పార్టీ ముఖ్య నాయకులు ఎనగందుల యాదగిరి,కాస్రబోయిన రాజు,బండి లింగయ్య, చందు సతీష్,కాశ్రబోయిన కుమార్, బల్లెం యాదగిరి,కుంట రాంబాబు, పెద్దగోని ప్రసాద్, బండారి అశోక్, గుడ్ల గురునాథం, ఎనగందుల రాజు, ఎనగందుల మహేందర్ ఉబ్బని మధు, మైస వెంకటేశం, చందు లక్ష్మన్,యూసఫ్, అస్గర్, ఖాజా, మామిండ్ల అశోక్, వాజీద్,ఐత జంపి, పిరని రాజు, గారె నరేష్, గుండె రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ గ్రామాల కమిటి ఎన్నికలు

- జిల్లా ఇంచార్జ్ రుద్రారపు రామచంద్రం - మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్





**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూలై 2 (ప్రజా జ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రము లోని మూడు గ్రామాల కమిటీలను మంద కృష్ణమాదిగ ఆదేశాల మేరకు జిల్లా ఇన్చార్జి రుద్రరపు రామచందర్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ అధ్యక్షతన కమిటీలను ఎన్నుకున్నారు.అన్నారం గ్రామం లో గ్రామ శాఖ అధ్యక్షులుగా ఈరుగురాల రాజబాపు మద్దుల పల్లి గ్రామ శాఖ అధ్యక్షులు గా చకినరపు ప్రశాంత్ పలుగుల గ్రామ శాఖ అధ్యక్షులు గా లేతకరి శంకర్ లను ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగిందనీ మంద కృష్ణమాదిగ ఆదేశాల మేరకు ఉద్యమం లో పని చేయాలని జులై ఏడవ తేదీన గ్రామాల్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగ జరుపుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# చేనేత కార్మికులకు 33 కోట్ల రుణమాఫీ



**శాయంపేట, జులై 2 ప్రజాజ్యోతి :** చేనేత కార్మికుల కష్టాలను గుర్తించి చేనేత కార్మికులకు అందజేసిన 33 కోట్ల రుణాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాఫీ చేసిందని తెలంగాణ రాష్ట్ర కనుక మినిమం వేజెస్ బోర్డు మెంబర్ బాసాని చంద్రప్రకాష్ తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు,రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి,బీసీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్‌కి, స్థానిక భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావులకు బాసాని చంద్రప్రకాష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చేనేత కార్మికులకు అండగా కొత్త రుణాలను మంజూరు చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

# ఘనంగా పెద్దమ్మతల్లి బోనాలు



**శాయంపేట జూలై 2 ప్రజాజ్యోతి :** మండలంలోని ప్రగతి సింగారం గ్రామంలో బుధవారం ముదిరాజ్ కులస్తులు పెద్దమ్మతల్లి బోనాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుల పెద్దమనుషులు మోరె రాజయ్య మాట్లాడుతూ ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవం అయిన పెద్దమ్మతల్లి బోనాలను ప్రతి ఏట ఆడపడుచులు నైవేద్యం వండుకొని బోనాలను ఎత్తుకొని డీజే డప్పు సప్పుల్లా మధ్య ఊరేగింపుగా పెద్దమ్మ తల్లి గుడి వద్దకు వెళ్లి దేవతకు నైవేద్యాన్ని సమర్పిస్తారు. ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని పాడి పంటలు బాగా పండాలని పెద్దమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని వేడుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మోరె శ్రీను,కూరాకుల రాజు, సామంతుల సురేష్, బల్ల శ్రీను, కూరాకుల సంతోష్, మోరె శ్యాంసుందర్, తుమ్మల శ్రీపాల్, బోయిన పైడి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్, ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయండి

- ముక్కెర ముఖేష్,



**శాయంపేట జూలై 2 ప్రజాజ్యోతి :** ఈనెల 7న జరగబోయే ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెస్ ఎఫ్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి ముక్కెర ముఖేష్ మాదిగ పిలుపునిచ్చారు. బుధవారం శాయంపేట గ్రామంలో ముక్కెర ముఖేష్ మండల ఇన్చార్జ్ మామిడి భాస్కర్ మాదిగ ఆధ్వర్యంలో నూతన జెండా గద్దె నిర్మాణం సమావేశం ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రవీందర్, మాజీ ఉపసర్పంచ్ దైనంపల్లి సుమన్ హాజరై మాట్లాడుతూ మూడు దశాబ్దాల ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఏబిసిడి చట్టబద్ధ సాధించిన పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ నాయకత్వంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ జెండా పండగ వాతావరణాన్ని ప్రతి మాదిగ ఆత్మగౌరవంతో జెండా ఎగరేయాలని అన్నారు. మాదిగలకు ఆత్మగౌరవం వచ్చిన రోజుగా జులై 7 నా భావిస్తున్నాం కాబట్టి ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఎమ్మార్పీఎస్ నూతన జెండా గద్దె నిర్మాణం పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు వెంకటేష్, ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు అరకిల్ల దేవయ్య, మారెపల్లి చిరంజీవి, పోలే పెల్లి శ్రీనివాస్ రెడ్డి, అబ్బు ప్రకాష్ రెడ్డి, డిటి రెడ్డి,పెంబర్తి సాంబయ్య మాదిగ, దుబాసి కృష్ణమూర్తి, మారేపల్లి మోహన్, కరణ్ బాబు, మారపల్లి రాయన్న, మారేపల్లి క్రాంతి, పాపయ్య రాజేందర్, మల్లయ్య, సాంబయ్య, వంశీ, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బీరన్న బోనాలు



**శాయంపేట జూలై 2 ప్రజాజ్యోతి:** మండలంలోని పెద్ద కోడెపాక గ్రామంలో బుధవారం కుర్మా కులస్తులకు అత్యంత పవిత్రంగా కొలిచే కుల దైవం బీరన్న దేవుని బోనాలను అంగరంగ వైభవంగా డోలు సప్పుల్లా మధ్య ఊరేగింపుగా దేవుని సన్నిధిలోకి వెళ్లి మొక్కులు చెల్లించుకొని గొర్రె పోతెల్లను దేవునికి నైవేద్యంగా సమర్పించారు. ప్రతి ఒక్కరూ వారి కుటుంబంలో సంతోషంగా ఉండాలని పాడిపంటలతో వర్ధిల్లాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో భారత జాగృతి యువత రాష్ట్ర కార్యదర్శి అమ్మ అశోక్, అమ్మ రవి , చిట్టి రమేష్ అమ్మరాజు, ముజ్గిరి వేణు, అమ్మ రంజిత్, అన్న అశోక్, అమ్మ శివ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్



**రాయపర్తి జులై 2 ప్రజా జ్యోతి :** రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బుధవారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలం గన్నరం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు గడ్డం అనిల్ కుమారుడు గడ్డం రాజ్ కుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి, వరంగల్ బాలాజీ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న సందర్భంగా, వారిని హాస్పిటల్ లో పరామర్శించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్' ఆధ్వర్యంలో 5,000 రూపాయలు ఆర్థిక సహాయం అందచేసినఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుల పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ సహాయంను వారికి అందించిన బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్, ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఫౌండేషన్ ప్రతినిధులు గజావెల్లి ప్రసాద్, అశ్రఫ్ పాషా, సంకినేని ఎల్లస్వామిస్థానిక నాయకులు అయిన గ్రామ పార్టీ అధ్యక్షులు ఉళ్లేంగాల సుధాకర్, మాజీ సర్పంచ్ లు కుక్కల భాస్కర్, బెల్లి పెద్దాపురం, పార్టీ ముఖ్య నాయకులు రాజీడీ గజేందర్ రెడ్డి, ఎండీ రంజాన్, భద్రి, గడ్డం సునీల్ తదితరులు పాల్గొన్నారు.


## మృతుని పార్థివ దేహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు




**రాయపర్తి జులై 2 ప్రజాజ్యోతి :** పాలకుర్తి నియోజకవర్గ యశస్విని, ఝాన్సీ రెడ్డి, టిపిసిసి స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు బుధ వారం రాయపర్తి మండల కేంద్రానికి చెందిన ఎనగందుల ఉప్పలయ్య ఆనారోగ్యంతోమరణించగా,వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసినమాజీ టీపిసిసి సెక్రెటరీ బిల్లా సుధీర్ రెడ్డీ మండల నాయకులు ఆకుల సురేందర్ రావు,మండల సీనియర్ నాయకులు మచ్చ నీలయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చ రమేష్ మండల యూత్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్,మాజీ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు %ఇ% తాజా మాజీ ఉపసర్పంచ్ ఎండి మహమూద్,కసరబోయిన శ్రీనివాస్,ఐత కమలాకర్, తదితరులు పాల్గొన్నారు.

# మొహరం పండుగ ఉత్సవాలకు 10 వేల ఆర్థిక సహాయం

ఎస్ ఆర్ ఆర్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి





**రాయ పర్తి జూలై 2 ప్రజాజ్యోతి :** రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బుధవారం మొహర్రం పండుగ ఉత్సవాలకు 10,000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో మొహర్రం పండుగ ఉత్సవాల సందర్భంగా స్థానిక ఉత్సవ కమిటీ వినతి మేరకు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10,000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి .ఈ సహాయంను వారి కమిటీ సభ్యులకు అందించిన ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, లేతకుల మధుకర్ రెడ్డి, బందెల బాలరాజ్, గ్రామ పార్టీ ఇంచార్జి గాదె రవీందర్ రెడ్డి, రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్,రాయపర్తి గ్రామ పార్టీ అధ్యక్షుడు ముద్రబోయిన సుధాకర్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్ ఫౌండేషన్ ప్రతినిధులు గజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్,దేవస్థానం మాజీ డైరెక్టర్ చిన్నల ఉప్పలయ్య,మండల పార్టీ ముఖ్య నాయకులు కాస్రబోయిన రాజు,బండి లింగయ్య, చందు సతీష్,ఉబ్బని సింహాద్రి,కాశ్రబోయిన కుమార్, బల్లెం యాదగిరి,కుంట రాంబాబు, పెద్దగోని ప్రసాద్, బండారి అశోక్, గుడ్ల గురునాథం ఉబ్బని మధు, మైస వెంకటేశం, చందు లక్ష్మన్,యూసఫ్, అస్గర్ ఖాజా, మామిండ్ల అశోక్, వాజీద్,ఐత జంపి, పిరని రాజు, గారే నరేష్, గుండె రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## వాకింగ్ కోసం వెళ్లి అనంత లోకాలకు..

### విద్యుత్ షాకుతో యువకుడు మృతి

కోదాడ టౌన్, జూలై 2 (ప్రజా జ్యోతి ): వాకింగ్ కోసం ఉదయాన్నే వెళ్లి ప్రమాదవశాత్తు ట్రాన్స్ఫార్మర్ వద్ద విద్యుత్



షాక్ కు గురై యువకుడు మృతి చెందిన సంఘటన కోదాడ పట్టణంలో ఉత్తం పద్మావతి నగర్ లో బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం కోదాడ పట్టణంలోని ఎమ్మెస్ కళాశాల వెనుక నివాసం ఉంటున్న షేక్. సల్మాన్ (23) రోజు మాదిరిగానే బుధవారం ఉదయం సైతం ఉత్తం పద్మావతి నగర్ ఎదురుగా సర్వీస్ రోడ్డు వెంబడి వాకింగ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు కాలుజారి పక్కనే ఉన్న ట్రాన్స్ఫారంకు తగలడంతో విద్యుత్ షాక్ గురై అక్కడికక్కడే మృతి చెందినట్లుగా తెలిపారు. మృతుడు పట్టణంలోని రెడీమేడ్ వస్త్ర దుకాణంలో గుమస్తాగా పనిచేస్తున్నారు.ఘటన స్థలానికి చేరుకున్న పట్టణ పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## డబ్బా కొట్లు తొలగించవద్దంటూ మున్సిపల్ కార్యాలయం ముందు ఆందోళన

కోదాడ టౌన్, జూలై 2 (ప్రజా జ్యోతి): కోదాడ పట్టణ పరిధిలోని మున్సిపల్ కార్యాలయం చుట్టూ ఉన్న డబ్బా కొట్లు, మండపం ఏరియా లో ఉన్న డబ్బా కోట్లను తొలగించి తమను రోడ్డున పడవెయ్యా వద్దు అంటూ చిరు వ్యాపారలు మున్సిపల్ కార్యాలయం



ముందు బుధవారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు చిరు వ్యాపారస్తులు మాట్లాడుతూ తాము గత 30 సంవత్సరాలుగా చిన్న, చిన్న డబ్బా కోట్లు ఏర్పాటు చేసుకొని కుట్టుమిషన్లు, చిరు వ్యాపారాలు చేసుకుంటూ బ్రతుకుతున్నామని ఇప్పటికిప్పుడు తమన ఖాళీ చేస్తే తాము ఎలా బతకాలని ప్రశ్నించారు. మున్సిపల్ కమిషనర్ రాతపూర్వకంగా నూతనంగా నిర్మించే షాపింగ్ కాంప్లెక్స్ లో తమకు షాపులు కేటాయిస్తామని హామీ ఇస్తే సహకరించి ఖాళీ చేస్తామన్నారు. లేని పక్షాన బలవంతంగా ఖాళీ చేయించాలని చూస్తే అందరం కలిసి అడ్డుకుంటామన్నారు.

## సుధా బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

### సుధా బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్

కోదాడ టౌన్, జూలై 2 (ప్రజా జ్యోతి): సుధా బ్యాంక్ అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్ అన్నారు.



బుధవారం కోదాడ శాఖ ఆవరణలో ఏర్పాటు చేసిన రుణ మేళా కార్యక్రమాన్ని బ్యాంక్ అధికారులతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఖాతాదారుల సంక్షేమం కొరకు తక్కువ వడ్డీకి అనేక రుణ పథకాలు అందిస్తున్నామని ఓపెన్ ప్లాట్లు, అపార్ట్మెంట్లు, ఇంటి విస్తరణకు, విద్యా, వ్యాపార, గృహ బంగారం, వాహన రుణాలు, వర్కింగ్ క్యాపిటల్ రుణాలు, గిడ్డంగి సర్టిఫికెట్ల రుణాలతో పాటు చిన్న తరహా పరిశ్రమలు స్థాపించుకొని ఉపాధి మార్గాలను పొంది ఆర్థికంగా స్థిరపడాలన్నారు. సుధా బ్యాంక్ తక్కువ వడ్డీకే అందిస్తున్న రుణాలను కోదాడ పట్టణ మరియు పరిసర ప్రాంతాల ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమం లో సుధా బ్యాంకు కోదాడ బ్రాంచ్ మేనేజర్ చెన్నూరు. రవికుమార్,బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్తో గేదె మృతి

తుంగతుర్తి, జులై 2(ప్రజా జ్యోతి): మండలంలోని రావులపల్లి గ్రామానికి చెందిన బండగర్ల కృష్ణయ్య గేదె విద్యుత్ షాక్ తో బుధవారం మృతి చెందింది.పంట పొలాల్లో మేత మేస్తుండడంతో ప్రమాదవశాస్తు ట్రాన్స్ ఫార్మర్ ఎర్త్ వైర్ ను తగలడంతో అక్కడికక్కడే మరణించింది. గేదె విలువ సుమారు రూ. 50,000 వరకు ఉంటుందని ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు.



## పెండింగ్ ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేయాలని విద్యార్థుల ఆందోళన

**పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్ వెంటనే విడుదల చేయాలి**

**స్కాలర్ షిప్,ఫీజు రియంబర్స్ మెంట్ మా హక్కు బిక్ష కాదు**

**పిడిఎస్యు డివిజన్ ప్రధాన కార్యదర్శి పులి రాఖీ**

అనంతగిరి, జూలై 2( ప్రజాజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులకు వచ్చి 18 నెలలు అవుతున్న నేటికి పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేయకుండా నిర్లక్ష్యం వహిస్తుందని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి డి ఎస్ యు) డివిజన్ ప్రధాన కార్యదర్శి పులి రాఖి అన్నారు. బుధవారం పి డి ఎస్ యు ఆధ్వర్యంలో అనంతగిరి మండల పరిధిలోని ఇంజనీరింగ్, ఫార్మసీ కాలేజీలో నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులోకి వచ్చే ముందు వారి మేనిఫెస్టోలో విద్యార్థులకు న్యాయం చేస్తానని చెప్పి పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేస్తామని చెప్పినటువంటి రేవంత్ రెడ్డి నేటికీ 18 నెలలు గడుస్తున్నప్పటికీ విద్యార్థులకు రావాల్సిన 7200 కోట్ల రూపాయలు విడుదల చేయకుండా నిర్లక్ష్యం వహించడం అంటే పేద విద్యార్థుల పట్ల ఏ విధమైన ప్రేమ ఉందో అర్థం అవుతుందని వారన్నారు. విద్యార్థుల హక్కు అయినటువంటి ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయడంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారో అర్థం కావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే కాంగ్రెస్ ప్రభుత్వం వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టినటువంటి ఫీజు రియంబర్స్ మెంట్ ఎత్తివేయాలని కుట్రలో భాగంగానే ఈ విధంగా చేస్తున్నారేమోనని అనుమానం వ్యక్తం




చేశారు. విద్యార్థులకు రావాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ ను వెంటనే విడుదల చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దశల వారి ఆందోళన కార్యక్రమాలు నిర్వహించుతామని హెచ్చరించారు. గత నెలలో అందాల పోటీలకు 200 కోట్ల రూపాయలు ఖర్చు చేసి నిర్వహించాల్సిన పరిస్థితి ఎందుకొచ్చిందని ప్రశ్నించారు. విద్యార్థులకు ఫీజులు ఇవ్వలేని ప్రభుత్వం అందాల పోటీలకు ఏ విధంగా ఖర్చు పెట్టిందని ప్రశ్నించారు. విద్యార్థుల హక్కు అయినటువంటి ఫీజు రియంబర్స్ మెంట్ వెంటనే విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం చందర్ రావు, పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి రవి, పి డి ఎస్ యు డివిజన్ నాయకులు ఉమేష్, రమ్య, సాహితి, సులోచన, మంజుల, తదితర విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్ వెంటనే విడుదల చేయాలి

**స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్ మెంట్ మా హక్కు బిక్ష కాదు**

**పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం చందర్ రావు, పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి రవి**

కోదాడ టౌన్, జూలై2 (ప్రజా జ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులకు వచ్చి 18 నెలలు అవుతున్న నేటికి పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేయకుండా నిర్లక్ష్యం వహిస్తుందని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యు) జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం చందర్ రావు, పి వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి రవి అన్నారు. బుధవారం పి డి ఎస్ యు ఆధ్వర్యంలో కోదాడ పట్టణంలోని ఇంజనీరింగ్, ఫార్మసీ కాలేజీలో నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ




కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులోకి వచ్చే ముందు వారి మేనిఫెస్టోలో విద్యార్థులకు న్యాయం చేస్తానని చెప్పి పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేస్తామని చెప్పినటువంటి రేవంత్ రెడ్డి నేటికీ 18 నెలలు గడుస్తున్నప్పటికీ విద్యార్థులకు రావాల్సిన 7200 కోట్ల రూపాయలు విడుదల చేయకుండా నిర్లక్ష్యం వహించడం అంటే పేద విద్యార్థుల పట్ల ఏ విధమైన ప్రేమ ఉందో అర్థం అవుతుందని వారన్నారు. విద్యార్థుల హక్కు అయినటువంటి ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయడంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారో అర్థం కావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే కాంగ్రెస్ ప్రభుత్వం వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టినటువంటి ఫీజు రియంబర్స్ మెంట్ ఎత్తివేయాలని కుట్రలో భాగంగానే ఈ విధంగా చేస్తున్నారేమోనని అనుమానం వ్యక్తం చేశారు. విద్యార్థులకు రావాల్సినటువంటి ఫీజు రియంబర్స్మెంట్లను వెంటనే విడుదల చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దశల వారి ఆందోళన కార్యక్రమాలు నిర్వహించుతామని హెచ్చరించారు. గత నెలలో అందాల పోటీలకు 200 కోట్ల రూపాయలు ఖర్చు చేసి నిర్వహించాల్సిన పరిస్థితి ఎందుకొచ్చిందని ప్రశ్నించారు. విద్యార్థులకు ఫీజులు ఇవ్వలేని ప్రభుత్వం అందాల పోటీలకు ఏ విధంగా ఖర్చు పెట్టిందని ప్రశ్నించారు. విద్యార్థుల హక్కు అయినటువంటి ఫీజు రియంబర్స్ మెంట్ వెంటనే విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో పిడిఎస్యు డివిజన్ ప్రధాన కార్యదర్శి పులి రాఖి, డివిజన్ నాయకులు ఉమేష్, పరమేష్, అలేఖ్య, సంధ్య, రమ్య, సాహితి, సులోచన, మంజుల, తదితర విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## 'చెత్త 'ఏరుకునే బడుగుల సంక్షేమం కోసం 'నమస్తే' పథకం...!

**పావలా వడ్డీ కి 5లక్షలు ఋణం, 60ఏళ్లు దాటినవారికి పెన్షన్**

**ఆయుష్మాన్ భారత్ కింద 5 లక్షల వరకు వైద్యానికి చేయూత**

**కమీషనర్ జి. శ్రీనివాస్**

మిర్యాలగూడ, జూలై 02,(ప్రజాజ్యోతి):




వీధుల వెంట చెత్తను సేకరిస్తూ... పారిశుధ్యం లో స్వచ్ఛంద సేవకులుగా ఉన్న బడుగుజీవులు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'నమస్తే' (నేషనల్ యాక్షన్ ఫర్ మెకానైజ్డ్ శానిటేషన్ ఎకో సిస్టమ్) పథకాన్ని సద్విని యోగం చేసుకొని ఆర్థిక పరిపుష్టి సాధించాలని మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాస్ కోరారు. మున్సిపల్ పరిధిలో వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా బుధవారం స్థానిక మున్సిపల్ మీటింగ్ హాలులో చెత్తా ఏరుకునే వారికి నమస్తే పథకంపై నవజీవన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణ పారిశుధ్యంలో స్వచ్ఛంద భాగస్వామ్యులుగా ఉన్న సుమారు 200 మంది చెత్త సేకరించే పేదలు నమస్తే పథకంతో లబ్ధి పొందాలని కోరారు. మున్సిపల్ పర్యావరణ ఇంజనీర్, నమస్తే నోడల్ ఆఫీసర్ శ్వేత మాట్లాడుతూ నమస్తే కింద చెత్తాఏరుకునే వారు, నిరుపయోగ కార్టన్లు, స్క్రాప్ కొనుగోలు చేసే వారు పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.వారికి కేంద్ర ప్రభుత్వ నమస్తే పథకం కింద పావలా వడ్డీకి 5 లక్షల రూపాయలు ఋణ సౌకర్యం, ఆయుష్మాన్ భారత్ కింద రూ.5 లక్షల వరకు వైద్యానికిచేయూత, 60 ఏళ్లు పూర్తి చేసుకున్న వృద్ధులకు పెన్షన్ సౌకర్యం ఉంటుందని,అదేవిధంగా పిల్లలకు విద్యా సౌకర్యం ఉంటుందని ఆమె తెలిపారు. నమస్తే పథకాన్ని సవివరంగా వివరించారు. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుని జీవితాలు బాగు చేసుకోవా లని నవజీవన్ రాష్ట్ర, జిల్లా కో ఆర్డినేటర్లు మారుతి ప్రసాద్, పి.లక్ష్మీకాంతమ్మ కోరారు. సమావేశంలో మేనేజర్, రెవిన్యూ ఆఫీసర్ జి.జ్ఞానేశ్వరి,సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, మెప్మా సిఒ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన

ఆలేరు, జులై 02(ప్రజా జ్యోతి): పరిసరాల పరిశుభ్రత పై ప్రజల ఆరోగ్యం ముడిపడి ఉందని ఆలేరు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ అన్నారు.100 రోజుల ప్రణాళికలో భాగంగా బుధవారం






ఆలేరు పట్టణంలోని పలు వార్డులలో పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ అభివృద్ధి కార్యక్రమాలు తడి, పొడి చెత్త వేరు చేయడంపై అవగాహన, కాలువల పూడిక తొలగింపు, భువన్ సర్వే నిర్వహించారు. యాదాద్రి భువనగిరి జిల్లా: శ్రీయుత కమిషనర్, డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ గారి ఆదేశానుసారం జిల్లా కలెక్టర్ మరియు అదనపు కలెక్టర్ సూచన మేరకు 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పలు అభివృద్ధి, అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా 12వ వార్డులో తడి మరియు పొడి చెత్తను వేరు చేయాలన్న అవగాహన ప్రజలకు కల్పించనైనది. పారిశుధ్య పరిరక్షణలో భాగంగా చెత్త విభజన అవసరాన్ని అధికారులు వివరించారు.అధికారులు ప్రజలకు మెరుగైన మున్సిపల్ సేవలు అందించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. వార్డ్ నంబర్లు 8, 10, 12 లో కచ్చా కాలువలలో పూడికను తొలగించే పనులు చేపట్టారు. వీటితో పాటు కొత్తగా ఇంటి నంబర్లు కేటాయించిన ఇండ్లకు భువన్ సర్వే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, మేనేజర్, వార్డు ఆఫీసర్లు, ఆర్పీలు, జవాన్లు మరియు పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## కురుమ సంఘం ఆధ్వర్యంలో జల్లి నరసింహులుకు ఘనంగా సత్కారం

ఆలేరు, జులై 02(ప్రజా జ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా గొర్ల మరియు మేకల పెంపకదారుల జిల్లా ఉపాధ్యక్షులుగా జల్లి నరసింహులు ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా బుధవారం ఆలేరు



కురుమ సంఘం ఆవరణలో జరిగిన సమావేశంలో కురుమ సంఘం అధ్యక్షుడు ఎగ్గిడి శ్రీశైలం అధ్యక్షతన జల్లి నరసింహులు ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా శ్రీశైలం గారు మాట్లాడుతూ గొర్ల మేకల పెంపకదారుల సంఘాన్ని బలోపేతం చేయడమే కాకుండా, కాపరులకు ఎదురయ్యే సమస్యలపై నిరంతరం పోరాడాల్సిన అవసరం ఉంది అని తెలిపారు. సంఘం అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలేరు కురుమ సంఘం నాయకులు పత్తి వెంకటేష్, జూకంటి ఉప్పలయ్య, కొన్నె మల్లేష్, బుడిగె సిద్ధులు, ఎగ్గిడి అబ్బులు, ఎమ్మె భాస్కర్, పేర బోయిన కృష్ణ యాదవ్, నంద ఐలయ్య, పాశం జంపయ్య, చిమ్మి భాను ప్రసాద్, చిన్నం శంకర్, గుండె నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్ల ప్రారంభం

**ఒకే సంవత్సరం లో టెన్త్, ఇంటర్ పూర్తి చేసుకుని అవకాశం**

**అడ్మిషన్లకు జూలై 11 చివరి తేది..**

**లక్ష్య డిస్టెన్స్ అకాడెమి కో ఆర్డినేటర్ అనంతుల సతీష్**



కోదాడ టౌన్,జూలై 2 (ప్రజా జ్యోతి ): తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో క ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్ల 2025 ా 2026 విద్యా సంవత్సరం నికి అడ్మిషన్లు ప్రారంభం అని లక్ష్య డిస్టెన్స్ ఎడ్యుకేషన్ అకాడెమి కో ఆర్డినేటర్ అనంతుల సతీష్ బుధ వారం ఒక ప్రకటనలో తెలిపారు మాట్లాడుతూ చదువు మధ్యలో మానివేసినవారు పదవ తరగతికి దరఖాస్తు చేసుకోవచ్చని, పది పాసైన వారు ఇంటర్ ఒక్క సంవత్సరంలో పూర్తి చేసుకునే అవకాశం వున్నదని చెప్పారు. ఈ అవకాశం మళ్ళీ రాదని వెంటనే అడ్మిషన్ తీసుకోవాలని వారు కోరారు. ఇంటర్ లో గ్రూప్స్ ఎంపీసీ ,బైపిసి, సైన్స్, ఆర్ట్స్ ఇంగ్లీషు, తెలుగు మీడియం ఉర్దూ లలో అడ్మిషన్లు పొందవచ్చును పదవ తరగతి కి రాయడం చదవడం వచ్చి పద్నాలుగు సంవత్సరాలు నిండిన వారు పదవ తరగతి పూర్తి చేసుకునే అవకాశం కలదు అని అన్నారు రెగ్యులర్ టెన్త్, ఇంటర్ విద్యార్థులు మీరు పెయిల్ అయిన సబ్జెక్టులు ఓపెన్ లో రాసుకునే కలదు అడ్మిషన్లు కి చివరి తేదీ జూలై 11 వరకు ఉన్నదని వారు కోరారు అడ్మిషన్లు కి మరిన్ని వివరాలుకి లక్ష్య డిస్టెన్స్ అకాడెమి బ్రిలియంట్ స్కూల్ ప్రక్కన నయనగర్ కోదాడ సంప్రదించాల్సిన నంబర్స్ 9542107771, 7981528312 ను కోరారు.

## ఆశాజ్యోతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాగులు నోట్ బుక్స్ పంపిణీ

అనంతగిరి జులై 02( ప్రజా జ్యోతి): మండల పరిధిలోని పాలవరం ఆవాస గ్రామమైన రంగయ్య






గూడెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆశాజ్యోతి ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ సౌజన్యంతో త్రిపురవరం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు దొంగరి లక్ష్మీ నరసయ్య విద్యార్థులకు సుమారు 20 వేల రూపాయలు విలువగల బ్యాగులను, పుస్తకాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశాజ్యోతి స్వచ్ఛంద సంస్థ ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న పేద విద్యార్థులకు విద్యకు ఉపయోగపడే బ్యాగులు,పుస్తకాలు పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు అదేవిధంగా పాఠశాలకు గేటు ఏర్పాటు చేసిన గంటా నాగేశ్వరరావుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి విద్యార్థులు దాతల సహకారంతో విద్యలో నైపుణ్యతను కనబరిచిన మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామినేని సతీష్,ఉపాధ్యాయులు గోపతి ఉపేందర్,సీఆర్పి వెంకటరమణ,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో పురోగతి సాధించాలి

– కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి – ఆర్మూర్ మున్సిపల్ పరిధిలో అభివృద్ధి పనుల ప్రగతిపై సమీక్ష
– సీజనల్ వ్యాధుల నియంత్రణ, వనమహోత్సవం, ఎల్ఆర్ఎస్ అనుమతులపై అధికారులకు దిశా నిర్దేశం





**ఆర్మూర్, జూలై 02 (ప్రజాజ్యోతి)** పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయాలనే కృతనిశ్చయంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో పురోగతి సాధించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన ఆర్మూర్ మున్సిపాలిటీని సందర్శించి,పట్టణంలో అమలవుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, వన మహోత్సవం,సీజనల్ వ్యాధుల నియంత్రణ కోసం చేపడుతున్న ముందస్తు చర్యలు, ప్లాట్ల క్రమబద్ధీకరణ దరఖాస్తుదారులకు అనుమతుల మంజూరు తదితర అంశాలపై అధికారులతో సమీక్ష జరిపారు. ఒక్కో వార్డు వారీగా ఆయా అంశాలలో ప్రగతిని సమీక్షించిన కలెక్టర్, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో ప్రగతి ఆశించిన స్థాయిలో లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. 617 మందికి ఇళ్లను మంజూరు చేయగా, కేవలం 183 మాత్రమే గ్రౌండింగ్ జరిగాయని అధికారులు, వార్డు ఆఫీసర్ల పనితీరును ఆక్షేపించారు. పరిస్థితి ఇలాగే ఉంటే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల లక్ష్యాన్ని ఎలా సాధిస్తారని నిలదీశారు. అలసత్వ వైఖరిని వీడాలని, ఇకనైనా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ఇళ్లను నిర్మించుకునేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలని సూచించారు. అవసరమైతే ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యుల సహకారం తీసుకోవాలని అన్నారు. ఇల్లు మంజూరు అయిన ప్రతి ఒక్కరూ నిర్మాణం చేపట్టేలా అవసరమైన తోడ్పాటును అందించాలని, ఏవైనా ఇబ్బందులు ఉంటే వాటిని పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ఆర్థిక స్థోమత లేని లబ్దిదారులకు మెప్మా ఆధ్వర్యంలో రుణాలు ఇప్పించేలా చొరవ చూపాలని అన్నారు. ఒకవేళ ఎవరైనా మహిళా సంఘాలలో సభ్యులుగా లేనట్లయితే, వారిని సభ్యులుగా చేర్పించి రుణాలు మంజూరయ్యేలా కృషి చేయాలన్నారు. ఇప్పటికే సభ్యులుగా ఉన్న వారికి మూడు రోజులలో, కొత్తగా సభ్యత్వం కల్పించే వారికి వారం వ్యవధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం లక్ష రూపాయల వరకు రుణాలు మంజూరయ్యేలా చూడాలన్నారు. తాను వచ్చే వారం మళ్లీ సమీక్ష నిర్వహిస్తానని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో స్పష్టమైన ప్రగతి కనిపించాలని అన్నారు. తీసుకున్న రుణాన్ని ఇంటి నిర్మాణానికి వెచ్చించేలా నిశిత పర్యవేక్షణ జరపాలని సూచించారు. కాగా, పచ్చదనాన్ని పెంపొందిస్తూ, పర్యావరణాన్ని పరిరక్షించేందుకు వీలుగా ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులను వెచ్చిస్తూ చేపడుతున్న వన మహోత్సవం కార్యక్రమం విజయవంతం అయ్యేలా ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని కలెక్టర్ హితవు పలికారు. నర్సరీల్లో మొక్కలు పంపిణీకి సిద్ధంగా ఉంచాలని, వాటిని నాటి పరిరక్షించేలా అనువైన ప్రాంతాలను గుర్తించాలని సూచించారు. మొక్కలు నాటడం ఎంత ముఖ్యమో, వాటిని సంరక్షించే విధంగా పకడ్బందీ చర్యలు చేపట్టడం కూడా అంతే ముఖ్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. గత సీజన్ లో నాటిన మొక్కల స్థితిగతులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎక్కడైనా మొక్కలు చనిపోతే వాటి స్థానంలో కొత్తగా మొక్కలు నాటాలని అన్నారు. మొక్కలను ఆయా కేటగిరీలుగా విభజిస్తూ, పూలు, పండ్ల మొక్కలను నివాస గృహాల కోసం పంపిణీ చేయాలని, మూడు మీటర్ల వరకు ఎత్తు కలిగిన మొక్కలను అవెన్యూ, బ్లాక్ ప్లాంటేషన్ ల కోసం వినియోగించాలని తెలిపారు. నాటిన ప్రతి మొక్క బతికేలా పక్కాగా సంరక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. నివాస ప్రాంతాల నడుమ ఖాళీ ప్రదేశాలలో నిలువ నీరు ఉండకుండా చూడాలని అన్నారు. దోమల వ్యాప్తిని నిరోధించేందుకు మురికి గుంతలలో ఆయిల్ బాల్స్ వేయాలని, మంచినీటితో కూడిన వనరులలో గంబుషియా చేప పిల్లలు వదలాలని సూచించారు. ప్రతి శుక్రవారం అన్ని నివాస ప్రాంతాల్లో, వ్యాపార వాణిజ్య సంస్థలలో విధిగా డ్రై డే పాటించేలా చూడాలన్నారు. ఎక్కడైనా మలేరియా, విష జ్వరాలు వంటి పాజిటివ్ కేసులు నమోదు అయితే, పరిసర ప్రాంతాల్లో దోమల నివారణ మందులు పిచికారీ చేయించాలని, స్థానికుల బ్లడ్ శాంపిల్స్ సేకరించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు జరిపించాలని, అవసరమైన వారికి చికిత్సలు అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్లాట్ల క్రమబద్ధీకరణ కోసం నిర్ణీత రుసుము చెల్లించిన వారికి త్వరితగతిన క్రమబద్ధీకరణ అనుమతి మంజూరు చేయాలన్నారు. రెండు పడక గదుల ఇళ్లను ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా కేటాయించేలా అర్హులైన లబ్ధిదారుల జాబితాను రూపొందించాలని తెలిపారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పోర్టల్ లో లబ్దిదారుల వివరాలు వెంటదివెంట అప్డేట్ చేయాలని అన్నారు. సమీక్ష అనంతరం కలెక్టర్ ఆర్మూర్ పట్టణంలోని 11, 12 వార్డులలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయిన లబ్ధిదారులను వారి నివాసాల వద్దకు వెళ్లి కలిశారు. ఇళ్ల నిర్మాణాలు చేపట్టేందుకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. మంజూరీ లభించినందున వెంటనే పనులు ప్రారంభించాలని హితవు పలికారు. ఆర్థిక ఇబ్బందులు వంటి సమస్యలు ఉంటే, మెప్మా ద్వారా రుణం ఇప్పిస్తామని, ఉచితంగా ఇసుక సరఫరా చేయిస్తామని, ఆయా దశల నిర్మాణాలను బట్టి వెంట వెంటనే రూ.5 లక్షల ఆర్థిక సాయం ప్రభుత్వం అందిస్తోందని సూచించారు.కలెక్టర్ వెంట జిల్లా మలేరియా నియంత్రణ విభాగం అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్, ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ రాజు, తదితరులు ఉన్నారు.

# సీఎం సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం

– బాధిత కుటుంబానికి అండగా నిలిచిన వినయ్ రెడ్డి



**ఆర్మూర్ జులై 2 (ప్రజాజ్యోతి)** ఆర్మూర్ మండలం ఇస్సపల్లి గ్రామానికి చెందిన శెట్పల్లి ముత్తెన్న అనారోగ్యం సోకి సర్జరీ కోసం హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రిలో చేరారు. పరీక్ష చేసిన డాక్టర్లు ఆపరేషన్ అవసరం ఉందని తెలపడంతో ఆ కుటుంబం ఆర్థిక పరిస్థితులు బాగా లేనందున ఇట్టి విషయాన్ని గ్రామ కాంగ్రెస్ నాయకులు ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పొద్దుటూరి వినయ్ రెడ్డి, దృష్టికి తీసుకెళ్లగా ఆయన చొరవ తీసుకొని ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 2, 50,000 రూపాయలను ఎల్ ఓ సి ద్వారా రోగి బంధువులకు అందించారు. అందుకుగాను కుటుంబ సభ్యులు వినయ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# ధర్పల్లిలో ఆసుపత్రిలో జాతీయ డాక్టర్స్ డే వేడుకలు

– వైద్యులను ఘనంగా సన్మానించిన ఆస్పత్రి సిబ్బంది



**ధర్పల్లి, జూలై 02 (ప్రజా జ్యోతి):** ప్రభుత్వ ఆసుపత్రిలో జాతీయ డాక్టర్స్ డే ను సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న సూపరింటెండెంట్ డాక్టర్.శివ శంకర్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుశాంత్ లకు వైద్య సిబ్బంది డాక్టర్ డే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వైద్యులను ఘనంగా సన్మానించి కేక్ కట్ చేశారు,ఈ సందర్భంగా డాక్టర్. శివశంకర్ మాట్లాడుతూ మాకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్న ఆసుపత్రి సిబ్బందికి అభినందనలు చెప్పారు.ఇలాగే ఎల్లప్పుడూ సహకారాలు అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సుపత్రి సిబ్బంది భూలక్ష్మి, కృష్ణ, మమత,మురళి, సురేష్, లింగం, వందన, సంతోష్, నరేందర్ ,పద్మ, పూజ, నవీన్, మీనా, కళా తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సింధూర్‌లో పాల్గొన్న జవాన్‌ను సన్మానించిన సైనిక బృందం



**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి జూలై 2** బిబిపేట్ మండల కేంద్రంలో 22 సంవత్సరాల నుండి భారతదేశ సేవలో సైనికుడిగా విధులు నిర్వహించి ఆపరేషన్ సింధూర్ లో పాల్గొనీ దిగ్విజయంగా ఇంటికి తిరిగివచ్చిన శుభ సందర్భంగా బిబిపేట వాసులు ఎనుగండ్ల రాజు ను ఆర్మీ రేస్ మెంట్ బోర్డు సభ్యుల బృందం వచ్చి సైనికుని స్వగ్రామం అయిన బీబీపేట లోని సొంత ఇంటికి వచ్చి ఆర్మీ సైనిక దంపతులు ఎనుగండ్ల రాజు మీనా దంపతులను మరియు వారి తల్లిదండ్రులను సన్మానించి పాదాభివందనం చేశారు. ఆర్మీ రెస్మెంట్ బోర్డు సైనికులు మాట్లాడుతూ దేశ భక్తి కోసం మనమంతా సైనికులమై భారతమాత సేవ కోసం సేవ చేసి మాతృ భూమి రక్షణకు జీవించాలని భారతమాత రక్షణ కై ప్రతి సైనికుడు దీక్ష తో పనిచేస్తున్న సందర్భాన్ని గ్రామంలోని సైనికుని ప్రతి ఒక్కరు గౌరవించుకొని ఆరాధించాలని ఆపరేషన్ సింధూర్ లో పాల్గొన్న సైనికునికి పాదాభివందనం చేసి గౌరవ వందనం చేశారు. ఇట్టి కార్యక్రమంలో ఆర్మీ రెస్మెంట్ బోర్డు సభ్యుల బంధం సీఐ శివ నందుల శ్రీనివాస్, సుబేదార్, టి రాములు, హవల్ దర్, లానోస్ నాయక్, రాజేశ్వర్ రెడ్డి, సిపాయి స్వామి, సిపాయి అనుదీప్ రెడ్డి గ్రామస్తులు నర్సింలు దేవరాజ్ రవి రమేష్ శ్రీనివాస్ రవి సుదర్శన్ పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భిణీలకు నాణ్యతతో కూడిన పౌష్టికాహారం అందించాలి

– జిల్లా కలెక్టర్ ఆశిష్ సాగ్వాంన్




**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూలై 2.** బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ మహిళా, శిశు సంక్షేమ శాఖ పై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ముందు శ్యామ్, మామ్ పిల్లల శాతం అంగన్వాడీల వారీగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న పౌష్టికాహార పిల్లలకు ప్రత్యేక పౌష్టికాహారం అందించి క్రమం తప్పకుండా వారి ఎత్తు బరువులు కొలిచి వారు ఆరోగ్యవంతమైన పిల్లలుగా ఎదిగేల చర్యలు తీసుకోవాలి అన్నారు. వర్షాకాలం వ్యాధులు వ్యాపించే అవకాశం ఉన్నందున అంగన్వాడి పరిసరాలను శుభ్రంగా ఉంచుతూ వేడి ఆహార పదార్థాలను అందించాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాలను విసిట్ చేసేటప్పుడు చిన్నారులు హాజరు శాతం తక్కువగా ఉంటుందని ఇకనుండి అంగన్వాడి కేంద్రాల్లో రిజిస్టర్ అయిన పిల్లలందరూ తప్పకుండా అంగన్వాడి కేంద్రాలకు వచ్చేలా జిల్లా సంక్షేమ అధికారి, సిడిపిఓలు, సూపర్వైజర్లు ప్రతిరోజు అంగన్వాడి కేంద్రాలను విజిట్ చేయాలని అలాగే అంగన్వాడి కేంద్రాల్లో గుర్తించిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు రావాలని అన్నారు. అసంపూర్తిగా ఉన్న అంగన్వాడి భవనాల నిర్మాణం మరియు వాటర్, ఎలక్ట్రిసిటీ, టాయిలెట్స్ మొదలగు పనుల గురించి చర్చించి ఆయా నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ శాఖల అధికారులను ఆదేశించారు. వివిధ సందర్భాలలో గృహహింసకు గురైన మహిళలకు సఖి కేంద్రం ద్వారా సేవలు అందించాలని, అనాధ పిల్లల దత్తత, వివిధ సందర్భాల్లో రిస్కు చేసిన బాలలకు సంరక్షణ చర్యలు తీసుకోవాలని, న్యూట్రిషన్ రిహాబిలిటేషన్ సెంటర్లో చిన్నారులకు సౌకర్యాలు మెరుగుపరచాలని, దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీకి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్ నాయక్, డి ఎం అండ్ హెచ్ వో చంద్రశేఖర్, ఈ ఈ పిఆర్, విద్యుత్తు. ఆర్డబ్ల్యూఎస్ అధికారులు,సిడిపిఓ లు, సూపర్వైజర్లు, మహిళా మరియు శిశు సంక్షేమశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరుకాపు సంఘం యువత సోషల్ మీడియా ఆధ్వర్యంలో నిజామాబాద్, కామారెడ్డి, జగిత్యాల, కరీంనగర్ జిల్లా అధ్యక్షుల నియామకం







**బాన్సువాడ ఆర్ సి జూలై 02( ప్రజా జ్యోతి)** నిజామాబాద్ జిల్లాలో మున్నూరుకాపు సంఘం తెలంగాణ మున్నూరుకాపు యువత మున్నూరుకాపు సోషల్ మీడియా సంఘం ఆధ్వర్యంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేయడం చేశారు ఈ కార్యవర్గ సమావేశం అనంతరం మున్నూరు కాపు ముద్దుబిడ్డ కీర్తిశేషులు శ్రీ ధర్మపురి శ్రీనివాస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ వనవల ప్రవీణ్ కుమార్ ,మున్నూరుకాపు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీ బండి సంజీవ్ మున్నూరుకాపు సంఘం రాష్ట్ర కన్వీనర్ శ్రీ చింతపండు మహేందర్ మున్నూరు కాపు సంఘం సోషల్ మీడియా రాష్ట్ర ఇంచార్జ్ శ్రీ ఎర్రం సంజీవ మున్నూరుకాపు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఇమ్మిశెట్టి మోహన్ ,యువత రాష్ట్ర కార్యదర్శిలు శ్రీ డోంగ్లి శ్రీనివాస్, శ్రీ పెద్ద పోతన్న , రాము , ముఖ్య అతిథితులుగా పాల్గొన్నారు. ఈ కార్యవర్గ సమావేశంలో నిజామాబాద్ జిల్లా మున్నూరుకాపు సంఘం అధ్యక్షులుగా శ్రీ కలికోట ప్రశాంత్ మున్నూరుకాపు యువత నిజామాబాద్ జిల్లా అధ్యక్షులుగా శ్రీ ఎడల సతీష్ ,మున్నూరుకాపు యువత కామారెడ్డి జిల్లా అధ్యక్షులుగా శ్రీ బండి వార్ దత్తు మున్నూరు కాపు యువత జగిత్యాల జిల్లా అధ్యక్షులు మొగిలి సతీష్ పటేల్ మున్నూరుకాపు యువత కరీంనగర్ జిల్లా అధ్యక్షులుగా గంప మహేష్ లను జిల్లా అధ్యక్షులు గా నియమించారు నిజామాబాద్ జిల్లా యువత ఉపాధ్యక్షులుగా సతీష్ జిల్లా ప్రధాన కార్యదర్శి గా సాయినాథ్ , జిల్లా కార్యదర్శిగా గంగరాజు ,కామారెడ్డి జిల్లా మున్నూరు కాపు యువత ఉపాధ్యక్షులు పెరిక శ్రీనివాస్ ,ఆకుల స్వామి ,జిల్లా ప్రధాన కార్యదర్శిగా గుండా మొగులయ్య , జిల్లా కార్యదర్శిగా పూరం గంగారం , మరియు బోనాల సంజీవ్ ,జిల్లా కోశాధికారిగా సూదం విటల్ , నిజామాబాద్ జిల్లా మున్నూరుకాపు సంఘం సోషల్ మీడియా ఇంచార్జి గా సూర శివకుమార్, కామారెడ్డి జిల్లా సోషల్ మీడియా ఇంచార్జిగా జి సుధీర్ కుమార్ , బోధన్ నియోజకవర్గ మున్నూరుకాపు యువత ఇంచార్జి గా ఉషికే మారి శ్రీనివాస్, నియమించారు. ప్రతి ఒక్కరు సంగం బలోపేతం కోసం ప్రతి ఒక్కరం కార్మిక సమావేశంలో నియమించిన ప్రతి ఒక్కరుపని చేస్తామని దైవ సాక్షిగా ప్రమాణం చేశారు.

# ప్రమాదకరంగా మారిన రోడ్డు మధ్యలో గుంత



**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి జూలై 2** బీబీపేట మండలంలోని జనగామ గ్రామంలో జనగామ నుండి దోమకొండ వెళ్లే దారిలో రోడ్డు మధ్యలో గుంతలుగా మారి ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారింది. ఇట్టి గుంత కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వాహనదారులు కోరుతున్నారు. కాబట్టి అధికారులు చొరవ తీసుకొని ఇట్టి రోడ్డు మధ్యలో ఉన్న గుంతను మరమ్మత్తు చేయించాలని వాహనదారులు కోరుచున్నారు.

# కామారెడ్డి పర్యటనకు వచ్చిన పిసిసి ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్తకు సన్మానం



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూలై 2.** జహీరాబాద్ పార్లమెంట్ ఇన్చార్జిగా ఇటీవల నియామకమైన ఐవీఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్,పీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్తా కామారెడ్డి పర్యటన కు వచ్చిన కల్కి మానవ సేవా సమితి, కామారెడ్డి రక్తదాతల సమూహం, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) ల సంయుక్త ఆధ్వర్యంలో కల్కి ఆలయంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందనీ ఐ వి ఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను ఆకాంక్షించాలని, ఆర్యవైశ్యుల అభివృద్ధికి తోడ్పాటును అందించాలని విజ్ఞప్తి చేశారు,ఆలయానికి విచ్చేసిన పిసిసి జిల్లా అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావును సన్మానించడం జరిగింది. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను ఆకాంక్షించాలని, ఆర్యవైశ్యుల అభివృద్ధికి తోడ్పాటును అందించాలని విజ్ఞప్తి చేశారు,ఆలయానికి విచ్చేసిన పిసిసి జిల్లా అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావును సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ గంప ప్రసాద్,ఆలయ సేవకులు ఎర్రం విజయ్,ఎర్రం సూర్యకాంతం, నాయకులు గోనె శ్రీనివాస్,కిరణ్, సర్వర్ లు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను త్వరగా నిర్మించుకోవాలి

– జిల్లా కలెక్టర్ ఆశిష్ సాగ్వాంన్

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జులై 2.** బుధవారం జిల్లా కలెక్టర్ కామరెడ్డి పట్టణ పరిధిలోని 13వ వార్డు టేక్రీయల్ లో ఇద్దరికీ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు కు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ అందించి ఇండ్ల నిర్మాణానికి ముగ్గులు పోశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిరుపేదవారు కూడా గౌరవంగా సొంత ఇంటిలో నివసించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందని ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని గృహనిర్మాణ శాఖ అధికారుల సూచనల మేరకు నాణ్యతగా త్వరగా ఇండ్లు నిర్మించుకోవాలని సూచించారు. ఎప్పటికప్పుడు నిర్మాణ పనులను పర్యవేక్షిస్తూ ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు త్వరగా నిర్మించుకొనుటకు లబ్ధిదారులకు సహకారం అందించాలని హౌసింగ్ పీడీ విజయ్ పాల్ రెడ్డి ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ రాజేందర్, గృహనిర్మాణ మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# పలు కుల సంఘ భవనాలను ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యే





**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూలై 2.** మాచారెడ్డి మండలంలో అంతంపల్లి లక్ష్మీ రావులపల్లి గ్రామాలలో కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణారెడ్డి తన సొంత నిధులతో ఒప్పుకున్నటువంటి పనులను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాచారెడ్డి మండల అధ్యక్షులు బుస సురేష్, జిల్లా సీనియర్ నాయకులు పొన్నాల వెంక రెడ్డి, మండల ఇంచార్జ్ పండ్ల ప్రవీణ్, మండల ప్రధాన కార్యదర్శి శేఖర్ హారిక సాయి భరత్ యాదవ్ కిషన్ గౌడ్ బాలచంద్రం కళ్యాణ్ రవి కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# డబుల్ షూటర్ హరీష్ పేదోళ్లకు ఇల్లిచ్చావా

- కాళేశ్వరం పేరిట కోట్లు దండుకున్నది కల్వకుంట్ల కుటుంబం
- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్
- నర్సాపూర్ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి



కొల్చారం (ప్రజాజ్యోతి ) జులై 02: కాళేశ్వరం పేరిట కోట్లు దండుకున్న కల్వకుంట్ల కుటుంబం ప్రజలలో అస్తిత్వం కోల్పోయిందని నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ లు ఆరోపించారు. బుధవారం నాడు మండల పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని కొల్చారం, అప్పాజీపల్లి, రంగంపేట, తుక్కాపూర్,పైతర, కోనాపూర్, మాందాపూర్, ఎనగండ్ల గ్రామాలలో మంజూరైనటువంటి ఇంద్రమ్మ ఇళ్ల నిర్మాణానికి రాజిరెడ్డి, ఆంజనేయులు గౌడ్ లు కొబ్బరికాయలు కొట్టి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో గతం లో డబుల్ షూటర్ అని చెప్పుకున్న నాటి ఆర్థిక మంత్రి హరీష్ రావు ఏ ఒక్కరి పేదోడి కైనా ఇల్లు ఇచ్చిన పాపాన పోలేరని వ్యాఖ్యనించారు. రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం అమలు చేస్తున్న గృహ జ్యోతి, మహాలక్ష్మి,రైతు భరోసా రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్ల పథకాలను చూసి ఓర్వలేక నే అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పది ఏళ్లలో కేవలం రైతు బంద్ పథకం తో ప్రజలలో పబ్బం గడుపుకోగా విరక్తిచెందిన ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని స్పష్టం చేశారు.మాట తప్పని మడమ తిప్పని కాంగ్రెస్ ప్రభుత్వంను ఆశీర్వదిస్తూ స్థానిక ఎన్నికలలో అత్యధికంగా సర్పంచ్, ఎంపీటీసీ లను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసే అవకాశం ఉంటుందని తెలిపారు.కార్యక్రమం లో రాష్ట్ర నాయకులు సోమన్న గారి రవీందర్ రెడ్డి, యెల్లు గారి శ్రీనివాస్ రెడ్డి, మరెల్లి అనిల్,మాజీ సర్పంచ్ లు మాదవి శ్రీశైలం,గజిని వెంకట్ గౌడ్, శ్రీశైలం, మన్నే శ్రీనివాస్, నర్సిములు, వడ్ల లక్ష్మి పతి, బండి రమేష్, శేఖర్, మహేశ్వర్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, బాల్ రాజ్, జయరాం రెడ్డి,అక్రమ్, గోవర్ధన్, ప్రవీణ్ రెడ్డి, అశోక్, పహాడ్, దన్ రాజ్, ఆగం గౌడ్, రవీందర్ గౌడ్, బండి మల్లేశం, పాపయ్య, జనార్దన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# కార్మికవర్గంపై తీవ్రమవుతున్న దాడి

ప్రతిఘటించేందుకే జులై 9న దేశవ్యాప్త సమ్మె

జయప్రదం కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలి

మోడీ సర్కారు విధానాలతో సమాజంలో తీవ్ర ఆర్థిక అసమానతలు

మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం యాదగిరి





సంగారెడ్డి , జులై 2, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :- కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ విధానాలతో దేశంలో కార్మికవర్గంపై దాడి తీవ్రమైందనీ, దాని ప్రతిఘటించేందుకే జులై 9న దేశవ్యాప్త స్వారత్రిక సమ్మె చేపట్టబోతున్నట్టు మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం, యాదగిరి తెలిపారు. ఈ సమ్మె జయప్రదం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలనీ ఈరోజు సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ హాస్పిటల్లో కాంట్రాక్ట్ కార్మికుల జనరల్ బాడీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం యాదగిరి మాట్లాడుతూలి%ొ%దేశంలో సామాన్య ప్రజల ఆర్థిక పరిస్థితులు దిగజారుతున్నాయనీ, సమాజంలో అసమానతలు పెరిగిపోతు న్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కొందరి చేతుల్లోనే సంపద కేంద్రీకరణ కావడమే దీనికి కారణమని విడమర్చి చెప్పారు. ఇది దేశంలో సంక్షోభానికి దారితీస్తున్నదని హెచ్చరించారు. ప్రస్తుతం అమెరికా అధ్యక్షులు ట్రంప్ ప్రేలాపనలు, టారిఫ్‌ల పెంపులు కూడా పెట్టుబడిదారీ విధాన సంక్షోభంలో భాగమేనని స్పష్టం చేశారు. ఇతర దేశాల సరుకులపై పన్నుల భారం మోపం ద్వారా తన సంక్షోభాన్ని తప్పించుకునే పనిలో అమెరికా ఉందని తెలిపారు. 30, 40 ఏండ్లుగా అమెరికా ఉత్పత్తి ప్రక్రియను ఆపేసి చౌకగా కార్మిక శక్తి దొరికే ప్రాంతాలకు మళ్లించిన తీరును వివరించారు. వివిధ దేశాల్లో తయారయ్యే సరుకులు అమెరికా దిగుమతి చేసుకుంటున్నదని చెప్పారు. కార్పొరేట్లకు మరిన్ని లాభాలు కట్టబెట్టేందుకే మోడీ సర్కారు లేబర్ కోడ్‌లను తీసుకురావడం కార్మికవర్గంపై దాడేనన్నారు. వాటిని ప్రతిఘటించకపోతే దేశ కార్మికోద్యమ ఉనికే ప్రమాదంలో పడుతుందని హెచ్చరించారు. పహల్గాం ఉగ్రవాద ఘటన నేపథ్యంలోనే సార్వత్రిక సమ్మెను జులై 9కి వాయిదా వేయాలని అన్ని కార్మిక సంఘాలు సమిష్టి నిర్ణయం తీసుకున్నాయన్నారు. గుజరాత్‌లో కార్మికవర్గంపై దాడి తీవ్రంగా ఉందని చెప్పారు. ఇటీవల జేకే పేపర్ మిల్లులో సమ్మె జరిగితే ఆ రాష్ట్ర కార్మిక శాఖ కమిషనరే గుజరాత్‌లో ఈ సమ్మె ఏంటని బహిరంగంగా ప్రశ్నించారనీ, తమ శాఖ జోక్యం చేసుకోబోదని చేతులెత్తేశారని వివరించారు. అయినా, కార్మికులు మొక్కవోని దీక్షతో 37 రోజులు సమ్మె చేసి తమ కోర్కెలను సాధించుకున్నారని కొనియాడారు. కర్నాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం చట్టాన్ని బేఖాతరు చేస్తూ రాత్రి షిఫ్టుల్లోనూ మహిళలు పనిచేయాలని ఆదేశాలు జారీ చేసిందని గుర్తుచేశారు. పాలకులెవరైనా కార్పొరేట్లకు కొమ్ముకాస్తూ కార్మికవర్గానికి చేస్తున్న అన్యాయాన్ని కార్మికులకు అర్థమయ్యేలా చెప్పాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు యాదగిరి శారద మరియమ్మ లక్ష్మీ రాములు చరణ్ నాగేష్ లక్ష్మణ్ సంగీత మల్లమ్మ సునీత రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఖర్గే సభను విజయవంతం చేయాలి

– టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అసదుద్దీన్






సిద్దిపేట ప్రజాజ్యోతి: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 4 వ తారీఖున హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించే ఖర్గే సభకు సిద్దిపేట నియోజవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కుటుంబ సభ్యులు ప్రజలు భారీగా తరలిరావాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అసదుద్దీన్ సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్దిపేట లోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో సిద్దిపేట నియోజకవర్గం కార్యకర్తల నాయకుల సమావేశాన్ని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి అసదుద్దీన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 4వ తారీఖున హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో మధ్యాహ్నం 3.00 గంటలకు సభ ప్రారంభం అవుతుంది అని అన్నారు. కావున సిద్దిపేట నియోజవర్గం నుంచి ఉదయం 11.00 గంటలకల్లా సిద్దిపేట లోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయం వద్దకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు చేరుకోవాలని అన్నారు. క్యాంపు కార్యాలయం నుంచి భారీ ఎత్తున వాహనాల్లో హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియానికి తరలుదాం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన సంక్షేమ పథకాలను గడప గడపకు వివరించాలని సమయం తక్కువగా ఉన్నందున స్వచ్ఛందంగా ప్రజలు తరలి వచ్చేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మల యాదగిరి దేవులపల్లి యాదగిరి మార్క సతీష్ గౌడ్ ముద్దంలక్ష్మి రియాజుద్దీన్ కలిముద్దీన్ ఆనంద్ వహాబ్ హర్షద్ వహీద్ ఖాన్ సాయి ప్రతాప్ గోపికృష్ణ తప్పెట్ల శంకర్ ముత్యాల యాదగిరి రంగు అశోక్ గౌడ్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్‌తో కలిసిన జహిరాబాద్ నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా



జహీరాబాద్, జులై 02( ప్రజా జ్యోతి న్యూస్ ) మహారాష్ట్రలోని సేవాగ్రామ్, గాంధీ ఆశ్రమంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ నాయకత్వంలో మహిళలు రాజకీయాల్లో క్రియాశీలకంగా వ్యవహ రించేందుకు నేర్చుకోవలసిన అంశాలపై ఐదు రోజుల వర్క్‌షాప్ లో రాజకీయ భాగ్యస్వామి కావడానికి మహిళలకు ఉన్న అడ్డంకులు తొలగించుకునేలా బూత్ స్థాయిలో వెళ్ళి మహిళలు ఒక సమూహమును ఏర్పరచుకొని నాయకులుగా ఎదగాలని రాజకయాన్ని ప్రభావితం చేసే శక్తిగా మారి, మరోవైపు రాజకీయ పార్టీలో మహిళా శక్తిగా అవతరించాలని ముఖ్య అతిధులు అన్నారు. దేశ, రాష్ట్ర రాజకీయ పాండితులచే అనేక సెషన్స్ ను నిర్వహించడం జరిగింది. భారతదేశం నుండి ఈ కారిక్రమంలో నలభై మంది మహిళలు ప్రత్యేక ఆహ్వానం మరియు అనేక ప్రక్రియల ద్వారా ఎంపిక చేయబడిన వారిలో తెలంగాణ రాష్ట్రం నుండి అస్మా మరియు విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి: ఎస్ఐ శంకర్



అల్లాదుర్గం జులై 02 (ప్రజాజ్యోతి) అల్లాదుర్గం. సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఎస్సై శంకర్ అన్నారు.. మండల పరిధిలోని గడి పెద్దాపూర్ జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాల లో విద్యార్థులకు సైబర్ నేరాలపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మితిమీరిన స్మార్ట్ ఫోన్ల వినియోగం వల్ల, ఇది వ్యసనమై ఆరోగ్యంతో పాటు అనేక అనర్థాలు జరుగుతున్నాయని, స్మార్ట్ ఫోన్లు మంచి కోసమే వాడాలని సూచించారు. తెలియని వ్యక్తుల ఫోన్ కాల్స్, ఓటిపిల పట్ల అప్రమత్తంగా మెలగాలని, కొరియర్ పేరుతో మోసాలు, ఓటిపి, లోన్ యాప్స్, డిజిటల్ అరెస్ట్ అంటూ నేరగాళ్లు కొత్త రకం మోసాలకు పాల్పడు తున్నారని, వీటి పట్ల అప్రమత్తంగా ఉండాలని , ఉద్యోగాలు ఇప్పిస్తామని, చెబితే నమ్మరాదని ఏదైనా అనుమానం కలిగితే జరిగితే పోలీసులకు సంప్రదించాలని కోరారు. సైబర్ నేరాలు పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ఐ గాలయ్య, ప్రధానోపాధ్యాయులు, నర్సింలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఈజీఎస్ పారామితులకు సంబంధించి సమీక్ష సమావేశం



కల్హే ర్. 2. జులై. ట ప్రజాజ్యోతి . సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్‌లో పరిసరాల శుభ్రత పారిశుద్ధ్యం వంటి అంశాలపై కల్హేర్ ఎంపీడీవో రమేష్ బాబు ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి గ్రామంలో త్రాగునీటి సమస్య. మురుగు నీరు స్వచ్ఛత నిర్వహణ. వర్షాకాలంలో కోలుతున్న పాత ఇండ్ల యొక్క వివరాలు. పారిశుద్ధ్యం. సీజనల్ వ్యాధులైన మలేరియా. టైఫాయిడ్ డెంగ్యూ. కలరా. వంటి వ్యాధులపై స్థానిక కమ్యూనిటీ హాస్పిటల్ డాక్టర్ల బృందం తో సలహాలు సూచన ప్రకారం మురుగునీటి కాలువలలో దోమలు నిల్వ లేకుండా ఉండడానికి క్రిమిసంహారిక మందులు వాడడం వంటి అంశాలపై గ్రామపంచాయతీ సెక్రటరీల ద్వారా అభివృద్ధి పనులపై ఆరా తీయడం జరిగింది .కార్మిక సమీకరణ నర్సరీ నిర్వహణ. ఈజీఎస్ పారామితులు, పిట్టింగ్ ప్లాంటేషన్ పురోగతి, ఇంద్రమ్మ ఇండ్లు మార్క్ అవుట్, %డ% బెస్మెంట్. ఐ హెచ్ హెచ్ ఎల్ అంచనా, స్వచ్ఛ గ్రామీణ అవార్డు సాక్.పురోగతి డ్రైనేజీ సోక్ పిట్ పురోగతి మరియు ఇతర సమస్యలు పంచాయతీ కార్యదర్శి ఫీల్డ్ అసిస్టెంట్. ఎంపీవో ఎంపీడీఓ రమేష్ బాబు ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.

## రోడ్డు పై నిలిచిన వర్షపు నీరు తొలగించినా

సంగారెడ్డి జిల్లా నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టీస్ కమిషన్ అధ్యక్షులు బైండ్ల కృష్ణ





కల్హే ర్.2.జులై. టప్రజా జ్యోతి సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గంలో బోరంచ నుండి లింగంపల్లి వెళ్లే దారిలో బోరంచ గ్రామ శివారులో రాష్ట్ర వ్యాప్తంగా రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు రోడ్డు గుంతలో నీరు నిలవడం తో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని ఈ విషయం తెలుసుకొని బోరంచ గ్రామానికి చెందిన నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టీస్ కమిషన్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బైండ్ల కృష్ణ స్వయంగా వర్షం నీరు తొలగించారు.అనంతరం అయన మాట్లాడుతూ... బోరంచ గ్రామ నుండి సిందోల్ వెళ్లేదారిలో బోరంచ గ్రామ శివారులో సీసీ రోడ్లు మరియు బీట్ రోడ్డు మధ్యలో గుంతలు ఉండడం తో గుంతలో నీరు నిలవడం జరుగుతుందని ఈ సమస్యకు పరిష్కారం వెంటనే జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కార్ మరియు నారాయణఖేడ్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవ్ రెడ్డి సంబంధించిన అధికారులకు ఆదేశాల లను ఇవ్వాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టీస్ కమిషన్,గ్రామ పెద్దలు గ్రామస్థులు తరపున ప్రత్యేక విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణ ప్రభుత్వం సాంస్కృతిక శాఖ సలహాదారుగా దరువు అంజన్న నియామకం



రాయపోల్ జులై రెండు ప్రజా జ్యోతి తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ సలహా కమిటీ మెంబర్ గా ప్రముఖ తెలంగాణ ఉద్యమకారుడు, ఓయూ జేఏసీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దరువు అంజన్న భాషా సాంస్కృతిక, ఎక్సైజ్ మరియు టూరిజం శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావు నియామక పత్రాలు అందజేశారు, కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేస్తూ పెడదారి పడుతున్న యువతను సన్మార్గంలో నడిచే విధంగా కార్యక్రమాలు చేపడుతూ, సమాజ అభివృద్ధికై కృషి చేస్తారు. ఈ సందర్భంగా దరువు అంజన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమకు అప్పగించిన ఇట్టి మహత్తర కార్యక్రమాన్ని భుజాలపై వేసుకొని అమలుపరిచేలా కృషి చేస్తామని అన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నాయకులు



కొల్చారం (ప్రజాజ్యోతి )జులై 02: ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల అమలు తీరుకు ఆకర్షితులై బిఆర్ఎస్ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ లో చేరారు. బుధవారం మండల పరిధిలో ని ఏనగండ్ల గ్రామంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి సమక్షంలో మండల అధ్యక్షులు మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో చేరగా పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పార్టీ లో చేరినటువంటి నాయకులను కార్యకర్తలను గుండెల్లో పెట్టుకొని కాపాడుకుంటామని స్పష్టం చేశారు. కొత్త పాత అనే తార తమ్యం లేకుండా సమన్వయంతో కృషి చేసి స్థానిక ఎన్నికలలో విజయ దుందుబి మోగించాలని వారు సూచించారు.ఎనగండ్ల గ్రామ యువ నాయకులు ప్రవీన్ రెడ్డి, పాండు రంగారెడ్డిల ఆధ్వర్యంలో గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాల్ రాజు, మల్లేశం, లక్ష్మణ్, చంద్రయ్య, నరేందర్ రెడ్డి,యాదుల్, కాంగ్రెస్ పార్టీలో చేరడంతో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపిన రామ్మోహన్ గౌడ్





మనోహరాబాద్ , జూలై 2 (ప్రజా జ్యోతి), బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన ఎన్. రామ్ చందర్ రావు ను బుధవారం ఆయన నివాసం లో మెదక్ పార్లమెంట్ బీజేపీ కన్వీనర్ రామ్ మోహన్ గౌడ్ మనోహరాబాద్ మండల బీజేపీ నాయకులు పురం మహేష్ ముదిరాజ్, కుచారం మాజీ సర్పంచ్ జక్కిడి నరేందర్ రెడ్డి, రాష్ట్ర మోర్చా కార్యవర్గ సభ్యులు లక్ష్మణ్ సింగ్ఠాకూర్ లు బుధవారం,కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షాలు తెలిపారు. ఈ సందర్భంగా రామ్మోహన్ గౌడ్ మాట్లాడుతూ రానున్న కాలంలో తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు ఖాయమని అన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ పాలనపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారని మూడు నెలల రేషన్ బియ్యం ఒకే నెలలో పంపిణీ చేసి ప్రజల మనసును చూర గొన్నారని అన్నారు. బీజేపీ వైపు ప్రజల చూపువుందని తెలిపారు.

## సైబర్ క్రైమ్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం




మునిపల్లి జులై 2 (ప్రజా జ్యోతి):ముని పల్లి మండల పరిధిలోని తాటి పల్లి గ్రామములో గల కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థులకు ముని పల్లి పోలీసులు సైబర్ క్రైమ్ నే రాలపైన బుధవారము రోజున అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ గోపాల్ పోలీసు సిబ్బంది మాట్లాడుతూ స్మార్ట్ ఫోన్లు వాడకం , ఓ టీ పి వినియోగం తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.అనుమానము వస్తే 100 కు డ యల్ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమములో పాఠశాల ప్రిన్సి పాల్ కవిత,ఉపాధ్యాయులు,పోలీసులు, విద్యార్థులు ,పోలీసు సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.

## ఎంపీ రఘునందన్ రావును పరామర్శించిన బిజెపి నాయకులు

- తుంగ కనకయ్య గౌడ్



సిద్దిపేట (ప్రజాజ్యోతి) మోకాలి శాస్త్ర చికిత్స చేయించుకుని హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మెదక్ ఎంపీ రఘునందన్ రావును సిద్దిపేట జిల్లా బిజెపి నాయకులు తుంగ కనకయ్య గౌడ్ పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయనత్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఎంపీని కలిసిన వారిలో బిజెపి నంగునూరు నాయకులు వాసర యాదమల్లు, అయితరాజు ఉదయప్రకాష్ ఉన్నారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను గుర్తించి వెంటనే అరెస్టు చేయాలి

**– తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక**



**పరిగి, జూలై 01 (ప్రజాజ్యోతి) :** పుట్టపాడు అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను గుర్తించి వెంటనే అరెస్టు చేయని యెడల దళిత ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ ఆఫీసు ముట్టడి చేస్తాం అని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక నాయకులు అన్నారు. మంగళవారం పరిగి నియోజకవర్గం పాలసీతలీకరణ కేంద్రంలో దళిత, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎరన్ పల్లి శ్రీనివాస్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి గోవింద నాయక్, జిల్లా అధ్యక్షులు సూర్య నాయక్, దళిత సంఘాల నాయకులు కుల్కచర్ల వెంకట్ మాట్లాడుతూ గత పది రోజుల క్రితం కుల్కచర్ల మండలం, పుట్టపాడు గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహంపై దాడి చేసి ధ్వంసం చేసిన దుండగులను వెంటనే గుర్తించి శిక్షించాలని డిమాండ్ చేశారు. విగ్రహంపై దాడి చేసిన మరుసటి రోజున ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలు, రాస్తా రాకోలు నిర్వహించి, వికారాబాద్ జిల్లా కలెక్టర్, ఎస్పీకు వినతి పత్రాలు కూడా ఇవ్వడం జరిగిందని, అయినా కూడా ఇప్పటివరకు ఆ దుండగులను గుర్తించకుండా కాలయాపన చేస్తున్న ప్రభుత్వానికి, పోలీస్ డిపార్ట్మెంట్ వారు రెండు, మూడు రోజులలో అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను గుర్తించే విధంగా చర్యలు తీసుకుని వారిని కఠినముగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## ప్రధానోపాధ్యాయుల రివ్యూ సమావేశం





**దోమ జూలై 01 (ప్రజాజ్యోతి) :** దోమ మండల కేంద్రంలో దోమమండల విద్యాధికారి వెంకట్ దోమ మండలం ప్రధానోపాధ్యాయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో దోమ ఎంపీడీఓ గ్యామానాయక్ హాజరై పాఠశాల ఎనరోల్మెంట్, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, వర్కుబుక్స్, యూనిఫామ్ గురించి స్కూల్ వారీగా తెలుసుకున్నారు. అన్ని పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని అన్నారు. బేస్ లైన్ టెస్ట్ పరీక్ష నిర్వహించి ఆన్లైన్ ఎంట్రీ చెయ్యాలని సూచించారు. టాయిలెట్ లేని స్కూల్,కంపౌండ్ వాల్,కిచెన్ షెడ్ వివరాలు గురించి తెలుసుకున్నారు. అనంతరం ఎంఈఓ వెంకట్ మాట్లాడుతూ..యూ డైస్ ప్లస్ లో స్టూడెంట్స్ %ఇ% టీచర్స్ మాడ్యూల్ స్కూల్ ప్రొఫైల్ పూర్తిచేయడం,ఎండిఎం మెస్సేజ్,ఎఫ్ఆర్ఎస్ రోజువారిగా పంపాలని, ఎండిఎం మెనూ ఫాల్లో చేయడం,వంట పరికరాలు క్లిన్ చేయడం,సీ గ్రేడ్ విద్యార్థులను గుర్తించాలని,టిఎల్ఎం తో విద్య బోధన చెయ్యాలని, తదితర అంశాల గురించి రివ్యూ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం లు అంబెర్నాథ్,లాల్య నాయక్, ఆంజనేయులు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు ఎంఆర్సీ సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధి చేసే అధికారులకు సహకరించాలి

**– పాపిరెడ్డినగర్ అధ్యక్షుడు చంద్రారెడ్డి**



**కూకట్ పల్లి, జూలై 01 (ప్రజా జ్యోతి) :** అభివృద్ధి పనులు చేపట్టే అధికారులకు బస్తి వాసులు సహకరించాలని కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్ర రెడ్డి తెలిపారు. శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, కూకట్ పల్లి డివిజన్ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ ఆదేశాలతో బస్తీ లోని పార్క్ సమీపంలో గల రోడ్డు నిర్మాణం కోసం అధికారులు తమ సిబ్బంది చేత మట్టి కుప్పలను ఇతర వ్యర్థాలను తొలగిస్తూ రోడ్డు వేసేందుకు అనుగుణంగా తీర్చిదిద్దుతున్న పనులను మంగళవారం బస్తి వాసులతో కలిసి అధ్యక్షుడు చంద్రారెడ్డి పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ రోడ్డు పనులను సకాలంలో పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. నిధులను కేటాయిస్తూ పనులను పూర్తి చేయిస్తున్న స్థానిక ప్రజాప్రతినిధులకు చంద్రారెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి భగవంత రెడ్డి, నేతలు రఘు, చారి తదితరులు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికలలో ప్రతి ఒక్క కార్యకర్త కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**– టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్**



**కూకట్ పల్లి, జులై 01 (ప్రజాజ్యోతి) :** ఎన్నిక ఏదైనా గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పోరాటం చేయాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ పేర్కొన్నారు. ఈ నెల 4న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరగనున్న కాంగ్రెస్ పార్టీ సమావేశం విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ శ్రేణులను సమాయత్తం చేయనున్నారు. ఈ నేపథ్యంలో నిజామాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క ఆధ్వర్యంలో నిజామాబాద్ లో మంగళవారం పార్టీ నాయకులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, కార్యకర్తలతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం ఇన్చార్జిగా నియమితులైన టిపిసిసి ఉపాధ్యక్షులు రమేష్ ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం హైదరాబాదులో జరగనున్న జైబాపు జై భీమ్ జైసంవిధాన్ కార్యక్రమానికి ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హాజరుకానున్నారన్నారు. ఈ సమావేశానికి జిల్లాకు చెందిన కార్యకర్తలు అందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి సమావేశాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరారు.

## ఎంపీ వద్దిరాజుకు వినతిపత్రం అందజేసిన మున్నూరుకాపు జర్నలిస్టుల ఫోరం



**కూకట్ పల్లి, జులై 01 (ప్రజా జ్యోతి) :** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను తెలంగాణ మున్నూరుకాపు జర్నలిస్టుల ఫోరం, మున్నూరుకాపు పటేల్ యూత్ ఫోర్స్ నాయకులు దాదె వెంకట్ పటేల్, బాలరాజు పటేల్, సాయి పటేల్ తదితరులు కలిసి వినతిపత్రం అందజేశారు. తెలంగాణలో మున్నూరుకాపులు గణనీయమైన సంఖ్యలో ఉన్నారని, అన్నదాతలుగా, గతంలో గ్రామాధికారులుగా (పోలీస్ పటేల్, మాలి పటేల్) విశేష సేవలందిస్తూ అన్ని వర్గాల ప్రజల అభిమానాన్ని చూరగొన్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. తెలంగాణలోని చాలా జిల్లాలలో పటేల్ గా పిలువబడుతున్న మున్నూరుకాపులను ప్రభుత్వం గెజిట్ ద్వారా అధికారికంగా గుర్తించి ఉత్తర్వులు జారీ చేయించాల్సిందిగా ఎంపీ వద్దిరాజును కోరుతూ వినతిపత్రం సమర్పించారు.

# భారత్ ముక్తి మోర్చా ఆధ్వర్యంలో భారత్ బంద్



- పరిగి బస్టాండ్ కూడలిలో రాస్తారోకో
- ఈవీఎం నిషేధించి బ్యాలెట్ పేపర్ ద్వారా ఎన్నికలు నిర్వహించాలి
- గోవింద్ నాయక్ ఎల్ హెచ్ పి ఎస్, భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



**పరిగి, జూలై 01 (ప్రజాజ్యోతి) :** వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గ కేంద్రం బస్టాండ్ కూడలిలో మంగళవారం భారత్ ముక్తి మోర్చా, జాతీయ ఓబీసీ మోర్చా బుద్దిస్ట్ ఇంటర్నేషనల్ నెటవర్క్ మన్యావర్ వామన్ మేశ్రమ పిలుపు మేరకు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భారత్ బంద్ నిర్వహించారు. భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 19(1)(%బి%) ఆర్టికల్ 19(1)(%లీ%) ప్రకారం రాజ్యాంగ భద్ధంగా రాస్తారోకో బంద్ నిర్వహించడం జరిగిందని, ఆర్టికల్ 324 ప్రకారం ఎన్నికల సంఘం పీపుల్స్ రిప్రెసెంటేషన్ యాక్ట్ 1951 ప్రకారం ఫ్రీ ఫైర్, ట్రాన్స్ పేరెంట్ పారదర్శకమైన ఎన్నికలు నిర్వహించాలి కానీ రాజ్యాంగానికి వ్యతిరేకంగా 1989లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఈవీఎం లను తీసుకొచ్చి పారదర్శకత లేకుండ చేశారని ఎల్ హెచ్ పి ఎస్, భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవింద్ నాయక్ అన్నారు. ఈవీఎం మిషన్ తీసుకోరావడానికి బీజేపీ సహకరించిందని, ప్రజా స్వామ్యాన్ని హత్య చేయడంలో ఎన్నికల సంఘం ముఖ్య పాత్ర వహిస్తుందని ఆరోపించారు. దేశంలో జరుగుతున్నా అన్ని అనర్థాలకు ముఖ్య కారణం ఈవీఎం లే అని, కాబట్టి ఈవీఎం నిషేధించి బ్యాలెట్ పేపర్ ద్వారా ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఓబీసీ తోపాటు అన్ని కులాల కులగణన చేసి మండల్ కమిషన్ ను పూర్తిగా అమలు చెయ్యాలని, స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు అయినా కూడా బీజేపీ కాంగ్రెస్ ఓబీసీ లకు జనాభా లెక్కలు చెయ్యకపోవడం చాలా దురదృష్టకారం అని అన్నారు. బీహార్ లోని బౌద్ధ విహారను బ్రాహ్మణులు ఖాళీ చెసి బౌద్ధ భిక్షువు లకే అప్పగించాలని మద్దతుగా బంద్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. రాజ్యాంగ వ్యతిరేక వాక్ఫ్ బోర్డ్ బిల్లును ఉపసంహారించుకోవాలని, బీజేపీ ప్రభుత్వం బాబాసాహెబ్ అంబేద్కర్ పై పార్లమెంట్ లో అనుచితంగా వాక్యాలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా పైన రాష్ట్రపతి కేంద్ర ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకోవాలి అని అన్నారు. ఈ దేశంలో ఈవీఎం ను చూసుకొని అహంకారంతో బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ వ్యతిరేక పనులు చేస్తున్నాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమా కారులు ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు ఎరన్ పల్లి శ్రీనివాస్, జిల్లా దళిత సంఘం నాయకులు రాములు, బహుజన సేన జిల్లా అధ్యక్షులు వెంకట్, వ్యవసాయకార్మిక సంఘం దోమ మండల ఉపాధ్యక్షులు సత్తయ్య, కార్యదర్శి రఘురామ్, ఎల్ హెచ్ పి ఎస్ భారత్ ముక్తి మోర్చా వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ సూర్య నాయక్, జిల్లా కార్యదర్శి కేతావత్ రవీందర్ నాయక్, జి వి ఎస్ జిల్లా నాయకులు ఉద్యమా కారుడు శ్రీను నాయక్, గణేష్, వినోద్, ఎల్ హెచ్ పి ఎస్ దోమ మండల కార్యదర్శి వి. పాండు నాయక్, జిల్లా నాయకులు కొర్ర బాలకృష్ణ, బాబు, తదితర సామజిక ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలాలను, చెరువులను కాపాడేందుకు ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంటుంది

- నల్లచెరువును అత్యంత సుందరీ కరణంగా తీర్చిదిద్దుతాం
- పేద ప్రజల కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుంది





**కూకట్ పల్లి, జులై 01 (ప్రజా జ్యోతి) :** పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని కోట్ల రూపాయలతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పేర్కొన్నారు. పేద ప్రజలకు నష్టం కలిగించే ఎలాంటి చర్యలను ప్రభుత్వం తీసుకోదన్నారు. కూకట్ పల్లిలో ఉన్న నల్లచెరువులో కోట్ల రూపాయలతో ప్రభుత్వం ఇటీవల సుందరీ కరణపనులను చేపట్టింది. ఇక్కడ జరుగుతున్న పనుల తీరును రమేష్ స్థానిక నాయకులతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్ల చెరువును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడం జరుగుతుందని వాకింగ్ ట్రాక్, జాగింగ్ ట్రాక్, గ్రీనరీ వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. గతంలో ఇక్కడ ఉన్న నాయకులు చెరువులు, నాళాలు, ఎఫ్ టి ఎల్ ప్రాంతాలను దొంగ డాక్యుమెంట్లు సృష్టించి కబ్జా చేసి అమ్ముకొని సొమ్ము చేసుకున్నారని ఆయన ధ్వజమెత్తారు. 33 ఎకరాలు ఉన్న ఈ చెరువు ప్రస్తుతం చాలా వరకు కబ్జాకు గురైంది అన్నారు. భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని ఉన్న చెరువునైనా కాపాడాలని ఉద్దేశంతో ఈ పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఎఫ్ టి ఎల్ పరిధిలో ఎవరికైనా నిజంగా డాక్యుమెంట్స్ ఉంటే వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. హైడ్రా కమిషనర్ గతంలో చెరువును పరిశీలించి కబ్జాకు గురైనట్లు ధ్రువీకరించారు. నియోజక వర్గ పరిధిలోని చెరువులను ప్రభుత్వ స్థలాలను కాపాడేందుకు ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్, బ్లాక్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్యుఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రాందేవ్ రావ్ ఆసుపత్రిలో ఘనంగా వైద్యుల దినోత్సవ వేడుకలు





- తల్లి దండ్రులు జన్మనిస్తే, వైద్యులు పునర్జన్మనిస్తారు... వైద్యాన్ని వైద్యో నారాయనో హరి
- సమాజానికి సేవ చేయడంలో రాందేవ్ రావ్ ఆసుపత్రి ముందుంటుంది

**కూకట్ పల్లి, జులై 01 (ప్రజా జ్యోతి) :** తల్లి దండ్రులు జన్మనిస్తే, వైద్యులు పునర్జన్మనిస్తారు. వైద్యలు తమ ప్రాణం పోతుందని తెలిసి కూడా తమ ప్రాణాలు సైతం లెక్క చేయకుండా రోగుల కొరకు తమ ప్రాణాలను ఘనంగా పెట్టి వైద్యం చేస్తారు. అందుకే వైద్యాన్ని వైద్యో నారాయనో హరి అంటారు. వైద్యం ఒక వృత్తిగా కాకుండా ప్రాణాలను కాపాడే ఒక మహోన్నత శక్తిగా వైద్యాన్ని అభివర్ణిస్తుంటారు. రాందేవ్ రావ్ ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యులందరికీ వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు. ఈ 2025 సంవత్సరం నినాదం బిహండ్ ద మాస్క్ హూ హెల్ప్ ది హెలర్స్? అనే నినాదంతో వైదలందర్నీ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమనికి అదునపు ఆకర్షణ గా ప్రముఖ రేఖి తెరపిస్ట్ గ్రాండ్ మాస్టర్ లక్ష్మి కమలాకర్ వన్నె తీసుకొని వచ్చారు. ఈ కార్యక్రమం లో రాందేవ్రావు ఆసుపత్రి మెడికల్ డైరెక్టర్ కమలాకర్ని, ప్రముఖ స్త్రీ నిపుణురాలు చేయదేవిని, ఇతర వైద్యులను ఘనంగా సత్కరించారు. అందరికి ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉంటే, కుటుంభం, కుటుంబం తో పాటు సమాజం, సమాజం తో పాటు ఊరు, ఊరు తో పాటు దేశం కూడా ఆరోగ్యం గా ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమం లో సమాజానికి మరింత చేరువయ్యే సేవలను రాందేవ్రావు ఆసుపత్రి ప్రారంభించినట్లు ఆసుపత్రి మెడికల్ డైరెక్టర్ కమలాకర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సంస్కృతి నుండి ప్రెసిడెంట్ లయన్ సుష్మ, సుజాత, సూర్యారాజు పాల్గొన్నారు. ఆదరణ ఫౌండేషన్ తరుపున ఆరిగెల రఘునాథ్ బాబు, జగన్ ఎర్రవెల్లి, పెరి ప్రసాద్, తెల్ల హరికృష్ణ, నరేంద్ర పాల్గొని వైద్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా సురభి రవీందర్రావు జన్మదిన వేడుకలు

**– శుభాకాంక్షలు తెలిపిన వద్దేపల్లి రాజేశ్వరరావు, రవి కుమార్ యాదవ్**





**కూకట్ పల్లి, జులై 01 (ప్రజా జ్యోతి) :** బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలని ఎస్ ఎస్ డి గ్రామర్ హై స్కూల్ వ్యవస్థాపకులు సురభి రవీందర్ రావు పుట్టిన రోజు వేడుకలు, ఎస్ ఎస్ డి గ్రామర్ హై స్కూల్ లో మంగళవారం ఘనంగా జరిగాయి. పుట్టిన రోజు వేడుకలకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వద్దేపల్లి రాజేశ్వర్ రావు, శేరిలింగంపల్లి నియోజకవర్గం బిజెపి నాయకులు ఎం రవికుమార్ యాదవ్ లు హాజరై శాలువాతో సత్కరించి, పుష్ప గుచ్చం అందజేసి, కేక్ కట్ చేయించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు నిండు నూరేళ్ళు జరుపుకుని, పార్టీ లోనూ, రాజకీయంగా ను ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుతూ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులు, వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మిత్రులు భారీ సంఖ్యలో పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## వైభవోపేతంగా రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం



**తిరుమలగిరి జూన్ 1(ప్రజాజ్యోతి) :** కంటోన్మెంట్ నియోజకవర్గంలోని 3వ వార్డు అన్ననగర్ రేణుకా ఎల్లమ్మ తల్లి ఆలయంలో గౌడ సంఘం అధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన అమ్మవారి కళ్యాణ వేడుకలలో ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఎంతో మహిమ కలిగిన రేణుకా ఎల్లమ్మ తల్లి ఆలయాన్ని దర్శించుకోవడం,అమ్మవారి కళ్యాణంలో పాల్గొనడం తన అదృష్టమని ఎమ్మెల్యే అన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి భక్తులకు వడ్డించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు కుమారస్వామి గౌడ్,శ్రీశైలంగౌడ్,రాజు గౌడ్,రవికుమార్ గౌడ్,రామచందర్ గౌడ్,కాంగ్రెస్ నాయకులు మహేష్,రాజేష్ యాదవ్,మురళి, నాగరాజు భక్తులు పాల్గొన్నారు.

## మాస్టర్ మైండ్స్ కళాశాలలో రక్త దాన శిబిరం



**కూకట్ పల్లి, జూలై 01 (ప్రజాజ్యోతి) :** జాతీయ 77వ చార్టెడ్ అకౌంట్ దినోత్సవాన్ని పురస్కరించుకొని అమీర్పే ట్లోని మాస్టర్ మైండ్స్ కళాశాలలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యం లో మంగళవారం కళాశాల ఆవరణ లో నిర్వహించిన రక్తదాన శిబిరంలో విద్యా ర్థులు, కళాశాల సిబ్బంది స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రెడ్ క్రాస్ సొసైటీ ఛైర్మన్ మామిడి భీమిరెడ్డి పాల్గొని కళాశాల నిర్వాహకులను అభినందించారు. 77వ చార్టెడ్ అకౌంట్ దినోత్సవం పురస్కరిం చుకొని సీఏ చదువుతున్న విద్యార్థులకు సామాజిక సృహ కల్పించడం హర్షనీయమన్నారు. కళాశాల జోనల్ అడ్మిన్ ప్రిన్సిపల్ ఎస్ ఎం వలి మాట్లాడుతూ విద్యార్థులకు అన్ని అంశాలపై అవగాహన కల్పించేందుకు మాస్టర్ మైండ్స్ కృషి చేస్తుందన్నారు. సామాజిక స్పృహను కల్పించడంలో భాగంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థులు చక్కగా కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. మాస్టర్ మైండ్స్ అమీర్పేట్ బ్రాంచ్ ప్రిన్సిపల్ అశోక్, రెడ్ క్రాస్ సొసైటీ కన్వీనర్లు ఆయుబ్ ఖాన్, రమేష్, శ్రీనివాసరావు, జితేందర్ కుమార్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని జోనల్ కమిషనర్కు బిజెపి నాయకుల వినతి



**తిరుమలగిరి జూలై 1(ప్రజా జ్యోతి) :** ఓల్డ్ బోయినపల్లి డివిజన్ మానస సరో వర్ హైట్స్ కాలనీ సెక్రటరీ మకరంద్, కాలనీ వాసులు,బిజెపి సీనియర్ నాయకులు ఏనుగుల తిరుపతికి కాలనీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని తెలియజేశారు. కాలనీవాసుల సమస్యలు పరిష్కరించేందుకు మల్కాజ్ గిరి ఎంపి ఈటెల రాజేందర్కు తెలియజేసినట్లు ఆయన తెలిపారు. కాలనీవాసుల సమస్యలు పరిష్కరించేందుకు ఆయన సుముకుత వ్యక్తం చేసి తన లెటర్ ప్యాడ్ ద్వారా సమస్యలను పొందుపరిచి సంబదిత అధికారులకు ఇవ్వాలని ఎంపి సహకరించారని తెలిపారు. ఈ మేరకు మంగళవారం కాలనీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ను కలిసి వినతిపత్రం అందజేసారు. కమిషనర్ వెంటనే స్పందించి సంబదిత అధికారులకు ఆదేశాలు జారి చేసారు. సత్వరమే సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. వినతిపత్రం అందజేసిన వారిలో రమేష్,వరుణ్ లు ఉన్నారు.

# రాష్ట్ర స్థాయికి ఎంపికైన రొండి శ్రీ చరణ్

ప్రజా జ్యోతి జగిత్యాల జిల్లా జూల్కె2

గీతా విద్యాలయం ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి రొండి శ్రీ చరణ్ తేదీ: 29-6-2025 ఆదివారం నాడు



నిర్వహించిన జగిత్యాల డిస్ట్రిక్ట్ అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లాంగ్ జంపులో రొండి శ్రీ చరణ్ అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపిక అయ్యాడని ఏలేటి ముత్తయ్య తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధాన ఆచార్యులు శివ కుమార్ మాట్లాడుతూ తేదీ.6-7-2025 నాడు జవహర్లాల్ నెహ్రూ స్టేడియం హనుమకొండలో రాష్ట్రస్థాయిలో పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి పాఠశాలకు తల్లితండ్రులకు కీర్తి ప్రతిష్టలు తేవాలని మాట్లాడడం జరిగింది .తదనంతరం ఆచార్యులు మాతాజీలు వ్యాయమ ఉ పాధ్యాయుడు అనుమల్ల రాజ్ కుమార్ ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.

# వర్షాకాలం పారిశుద్ధ్య నిర్వహణ పట్ల అప్రమత్తంగా ఉండాలి

- **జూలై 15 నాటికి రోడ్ల పై ఎక్కడా ప్లాస్టిక్, చెత్త లేకుండా శుభ్రం చేయాలి**
- **పట్టణాలలో రోడ్ల పక్కన అవెన్యూ ప్లాంటేషన్ క్రింద ఎత్తైన మొక్కలు నాటాలి**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), జూలై -02 :

వర్షాకాలం పారిశుధ్య నిర్వహణ పట్ల పట్టణాలలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పెద్దపల్లి, సుల్తానాబాద్ మున్సిపాలిటీ లు పని తీరు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. పట్టణాలలో చేపట్టిన అభివృద్ధి పనులు, పారిశుధ్య నిర్వహణ, త్రాగు నీటి సరఫరా, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ వసూలు, వన్ మహోత్సవం సంబంధిత అంశాల పై కలెక్టర్ చర్చించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పట్టణాలలో టి.యూ.ఎఫ్.ఐ.డి.సి ద్వారా చేపట్టిన అంతర్గత రోడ్డు, డ్రైయిన్ నిర్మాణ పనులను నిర్ణిత గడువు లోగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. సుల్తానాబాద్ పట్టణంలో ప్రతి రోజూ త్రాగు నీటి సరఫరా చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. పట్టణాల్లో చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలకు ఎప్పటికప్పుడు చెల్లింపులు చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి వార్డు పరిధిలో పారిశుధ్య నిర్వహణ, ఇంటింటి నుంచి చెత్త సేకరణ కు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు. పారిశుధ్య పనులను రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని, రోడ్డు మీద చెత్త, ప్లాస్టిక్ ఉండటానికి వీలు లేదని అన్నారు. ప్రతి రోజూ ఉదయం పారిశుధ్య కార్మికుల పని తీరు మున్సిపల్ అధికారులు తనిఖీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జూలై నెలాఖరు వరకు సుల్తానాబాద్ పట్టణంలో డంప్ యార్డ్ సమస్య పరిష్కారం చేయాలని అన్నారు. సుల్తానాబాద్ పట్టణంలో పని చేయని పారిశుధ్య కాంట్రాక్టర్ లను





తొలగించాలని అన్నారు.
రోడ్ల పై చిత్త వేయకుండా వాణిజ్య వ్యాపారులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు .జూలై 15 నాటికి రోడ్డు పై ఎక్కడా చెత్త, ప్లాస్టిక్ ఉండకూడదని అన్నారు. పబ్లిక్ టాయిలెట్స్ శుభ్రంగా మేయింటేన్ చేయాలని అన్నారు. మార్కెట్, పెట్రోల్ బంక్ వద్ద పబ్లిక్ టాయిలెట్స్ ఉండాలని అన్నారు. పబ్లిక్ ప్రదేశాలో చెత్త వేస్తే భారీ జరిమానా విధించాలని కలెక్టర్ సూచించారు. రోడ్ల పై నీరు నిల్వ ఉ ఒడకుండా చూసుకోవాలని, గుంతలను పూర్తి స్థాయిలో పూడ్చివేయాలని అన్నారు. వన మహోత్సవం కార్యక్రమం క్రింద పట్టణాలలో గ్రీనరి పెంచాలని, అవెన్యూ ప్లాంటేషన్ క్రింద 2 మీటర్ల కంటే ఎత్తైన మొక్కలు నాటి, వాటి సంరక్షణకు ట్రీ గార్డ్ కర్ర మొదలైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. పెద్దపల్లి పట్టణంలో చేపట్టిన సమీకృత వెజ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. మురికి కాల్వలో చెత్త వేసే వారిని గుర్తించేందుకు వార్డు అధికారులు చర్యలు తీసుకోవాలని, మున్సిపల్ యంత్రాంగంతో సహకరించకుండా అపరిశుభ్రత వ్యాప్తి చేసే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు. పట్టణాలలో ఎక్కడా అక్రమ నిర్మాణాలు జర్గడానికి వీలు లేదని, మన అనుమతులకు లోబడి నిర్మాణాలు జరుగుతున్నాయో లేదో రెగ్యులర్ గా చెక్ చేయాలని అన్నారు. పట్టణాలలోని రెసిడెన్షియల్ హాస్టల్స్, ప్రభుత్వ పాఠశాలల్లో త్రాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనవసరమైన చెత్త ఉ ఒడకుండా చూడాలని అన్నారు. పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం పై విస్తృత ప్రచారం కల్పించి పట్టణంలో 300 ఇండ్లలో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు లక్ష్యంగా పని చేయాలని అన్నారు. పాఠశాలలు, హస్టల్స్ లో కూడా సోలార్ ప్యానెల్ ఏర్పాటు ప్రతిపాదనలు అందించాలని అన్నారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు

# తల్లిదండ్రుల పట్ల నిర్లక్ష్యం చూపించే ఉద్యోగులపై జీతాల్లో కోత – చట్టపరంగా సమీక్షించాల్సిన విషయాలు

## ప్రొఫెసర్ డాక్టర్ గంప విజయకుమార్

జగిత్యాల, జులై02,ప్రజాజ్యోతి:

భారతీయ సంస్కృతిలో తల్లిదండ్రులు దేవతలుగా భావించబడతారు. వారు పిల్లల కోసం చేసిన త్యాగాలు మాటల్లో చెప్పలేనివి. అయితే, వృద్ధాప్యంలో వారికి ఆదరణ లభించక, అనాధల్లా జీవించాల్సిన పరిస్థితులు నెలకొనడం మనిషితనాన్ని ప్రశ్నిస్తుంది. ఈ పరిస్థితుల్లో, తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగుల జీతాల్లో శాతం కోత విధించాలన్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నిర్ణయం, సామాజికంగా సానుకూల స్పందన పొందుతోంది. అయితే ఈ ప్రకటన చట్టపరంగా ఎలా నిలుస్తుందో పరిశీలించడం అవసరం.

1. భారత రాజ్యాంగంలోని ప్రాథమిక విధులు %-% తల్లిదండ్రుల పట్ల సంరక్షణ బాధ్యత
భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 51(ఎ) ప్రకారం, తమ తల్లిదండ్రులు మరియు పెద్దలను గౌరవించడం ప్రతి పౌరుని మౌలిక బాధ్యతగా పేర్కొనబడింది. ఇది నైతికంగా ఉండే ఒక విధానం కాగా, ఇది ఆదేశాత్మకంగా కాక, సూచనాత్మకమైనది. అయినప్పటికీ, ఇది చట్టంగా మారేటటువంటి మార్గదర్శక సూత్రాలను ఇవ్వగలదు.

2. సంరక్షణ మరియు పోషణకు సంబంధించి 'మెయింటెనెన్స్ అండ్ వెల్ఫేర్ ఆఫ్ పేరెంట్స్ అండ్ సీనియర్ సిటిజన్స్ యాక్ట్, 2007'
ఈ చట్టం ప్రకారం, తల్లిదండ్రులకు సంరక్షణ, పోషణ అందించడం తమ పిల్లల బాధ్యతగా నిర్దేశించబడింది. పిల్లలు తల్లిదండ్రులను పట్టించుకోకపోతే, తల్లిదండ్రులు మిగిలిన జీవితం కోసం నెలవారీ పోషణ (మెయింటెనెన్స్) కోసం ప్రభుత్వ మెజిస్ట్రేట్ వద్ద ఫిర్యాదు చేయవచ్చు. దీనికి మేరకు మెయింటెనెన్స్ ఆదేశాలను మంజూరు చేయవచ్చు.

3. ఉద్యోగుల జీతాలపై కోత విధించే అంశం

4. చట్టపరమైన పరిమితులు
ప్రభుత్వ ఉద్యోగుల జీతం వారి సంపాదన హక్కులో భాగం. ఏ వ్యక్తి జీతంలో కోత విధించాలంటే, సంబంధిత చట్టం ప్రకారం: సేవా నియమావళులలో అనుమతించబడిన శిక్షచర్యలు
కోర్టు ఆదేశాలు లేదా మెయింటెనెన్స్ యాక్ట్



ప్రకారం ఇచ్చే ఆదేశాలు
సమాచార, దర్యాప్తుల ఆధారంగా విధించే తగిన న్యాయపూర్వక చర్యలు
ప్రభుత్వం సున్నితంగా ఈ విషయంలో స్పందించి, ఏకపక్షంగా కోత విధించడం కాదు, తల్లిదండ్రుల ఫిర్యాదు, తగిన విచారణ, ఆధారాల ఆధారంగా నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉంది. లేకపోతే ఇది ఆ వ్యక్తి ఆర్థిక స్వేచ్ఛపై హక్కులను హరిస్తుందనే అభిప్రాయాలు ఉత్పన్నమయ్యే అవకాశం ఉంటుంది.

4. ఉద్యోగ నియామక ప్రమాణాల్లో మార్పులు
ప్రభుత్వం, నియామకాల సమయంలో తల్లిదండ్రుల సంరక్షణపై ఒప్పంద పత్రం తీసుకునే విధానం అమలు చేస్తే, ఈ చర్యను న్యాయపరంగా సమర్థించగలదు. తద్వారా, ఉద్యోగం పొందిన తర్వాత వారిపై విధి నిబంధనగా ఈ అంశం భాగమవుతుంది. ఈ పద్ధతిలో చట్టసమ్మతమైన చర్యలు కొనసాగించవచ్చు.

5. ప్రైవసీ హక్కు, వ్యక్తిగత స్వేచ్ఛపై ప్రభావం
సుప్రీంకోర్టు ప్రకారం (పుట్ట స్వామి జడ్జిమెంట్ 2017), వ్యక్తిగత స్వేచ్ఛ, ఆర్థిక ప్రైవసీ ఒక వ్యక్తి మౌలిక హక్కులలో భాగమవుతుంది. ఒక ఉద్యోగి తల్లిదండ్రులను పట్టించుకోవడం తప్పనిసరి అయినా, అతని జీతంలో కోత విధించే చర్య చట్టపరంగా న్యాయంగా ఉండాలంటే, అదే తల్లిదండ్రుల ఫిర్యాదుతో సంబంధం ఉండాలి, విచారణ ఉండాలి, ఆపై నిర్ణయం తీసుకోవాలి. లేకపోతే, ఇది స్వేచ్ఛలపై రాజ్యాంగ విరుద్ధ చర్యగా భావించబడే ప్రమాదం ఉంది

6. ట్రాన్స్‌జెండర్లకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంపై నిర్ణయం %-% రాజ్యాంగ హోదా
మరొకవైపు, ట్రాన్స్‌జెండర్లకు ఉద్యోగ అవకాశాలు కల్పించే సీఎం నిర్ణయం రాజ్యాంగ సమానత్వం (ఆర్టికల్స్ 14, 15) పట్ల గౌరవం చూపే చర్య. ఇది ట్రాన్స్‌జెండర్ పర్సన్స్ (ప్రొటెక్షన్ ఆఫ్ రైట్స్) యాక్ట్, 2019 ప్రకారం, వారికి విద్య, ఉద్యోగ, ఆరోగ్య రంగాలలో సమాన అవకాశాలు కల్పించాలన్న దిశగా ముందడుగు. ప్రత్యేక అవకాశాలు ఇచ్చే ఈ ప్రకటన న్యాయపరంగా సమర్థించదగినది. తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే ఉద్యోగులపై చర్యలు తీసుకోవడం సామాజిక నైతికతకు అవశ్యకమైన అస్త్రం. కానీ ఈ చర్యలు రాజ్యాంగం, చట్టబద్ధమైన నిబంధనల పరిధిలో ఉండాలి. ఏ విధమైన చర్యనైనా విచారణ, సాక్ష్యాల ఆధారంగా, చట్టపరమైన వ్యవస్థ ద్వారా కొనసాగించాలి. ముఖ్యమంత్రి నిర్ణయం ఒక సామాజిక మార్గదర్శక చర్యగా ప్రశంసనీయం అయినా, దీన్ని కార్యరూపంలోకి తేవడంలో చట్టబద్ధ మార్గాలు తప్పనిసరిగా అనుసరించాల్సిన అవసరం ఉంది. సమాజంలో ప్రేమ, బాధ్యత, మానవత్వానికి ఇది పునాది కావాలి %-% చట్టాల మార్గదర్శకత్వంలో.

# ప్రతి ఒక్కరికి రక్షకుడిగా ఉంటా

- **అభివృద్ధి సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం చేయాలి..**
- **స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు కోసం పని చేస్తా..**
- **నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండాలి..**
- **రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**

ఎన్టీపీసీ,(ప్రజాజ్యోతి),

ప్రతి ఒక్క కార్యకర్తకు రక్షకుడిగా ఉ ఒటానని రామగుండం ఎమ్మెల్యే ముక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. బుధవారం ఎన్.టి.పి.సి లోని ఓ ప్రయివేట్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన రామగుండం నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల, కార్యకర్తల సన్నాహక సమావేశంలో . ముఖ్య అతిథులుగా నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు సయ్యద్ అజ్మతుల్లా హుస్సేన్, సంగీతం శ్రీనివాస్ లతో కల్సి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ... దళారీ వ్యవస్థ లేకుండా ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకలను అదే విధంగా పని చేయాలని అన్నారు.
తన గెలుపు కోసం పని చేసిన ప్రతి ఒక్కరిని గుండెల్లో పెట్టుకొని చూసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం పేదలకు సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. ఉ చిత కరెంట్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఇందిరమ్మ ఇళ్లు లాంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. రైతులకు రూ. 2లక్షల రుణమాఫీ, సన్న వడ్లకు రూ. 500 బోనస్, రైతు భరోసా ద్వారా రైతుల ఖాతాల్లో జమ చేసిన గొప్ప ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి అని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న పథకాలను ప్రజలకు వివరించాలని అన్నారు. ఎన్నికలు ఎప్పుడూ వచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పథకాలతో ధైర్యంగా వెళ్ళి ఓటు అడగాలిని అప్పుడే గెలుస్తారన్నారు. ఎమ్మెల్యే గా నేను గెలవడానికి ఎంత





కష్టపడ్డారో మీరు గెలిస్తే ఎక్కువ సంతోషం నాకే ఉంటుందని తెలిపారు. మీ గెలుపు కోసం నా శాయశక్తుల కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కార్పోరేటర్లు, మహిళా నాయకురాల్లు, కార్యకర్తలు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు...

ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం వడ్ల కట్టింగ్ లేకుండా తడిచిన, రంగు మారిన వడ్లను కొనుగోలు చేపించడం జరిగిందిని చెప్పారు.. డివిజన్ లో, గ్రామాలలో ఉండే కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బి ఆర్ ఎస్ పార్టీ చేస్తున్న ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ప్రతి ఇంటికి, గడపకి వెళ్లి

# జూలై 8న ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహణ

**... జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజాజ్యోతి), జూలై -02:

జూలై 8న ఉదయం 11 గంటలకు ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్య పోస్టుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని, ఆసక్తి అర్హత గల అభ్యర్థులు హాజరుకావాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.
పెద్దపల్లి జిల్లాలో గల తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న 3 సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్ , 1 సివిల్ అసిస్టెంట్ సర్జన్ (ఎంబిబిఎస్) పోస్టులను కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేసేందుకు జూలై 8న జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని అన్నారు.
ఆసక్తి గల వైద్యులు తమ యొక్క దరఖాస్తు బయోడేటా తో పాటు అన్ని విద్యార్హతల ఒరిజినల్ సర్టిఫికెట్ల తో పాటు జిరాక్స్ ప్రతులు ఒక సెట్ తో హాజరు కావాలని, జనరల్ సర్జరీ గైనకాలజిస్ట్ , ఆర్థోపెడిక్స్ నిపుణులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వ బడుతుందని, సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టులకు నెలకు లక్ష రూపాయలు, సివిల్ అసిస్టెంట్ సర్జన్లకు నెలకు 52,351 రూపాయల వేతనం ఉంటుందని , ఇతర వివరాలకు 949485396 నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# అంగన్వాడి కేంద్రాల తరలింపుతో ఇబ్బందులు

చొప్పదండి, జూలై 2 (ప్రజా జ్యోతి):

అంగన్వాడి కేంద్రాల తరలింపు పట్ల గర్భిణీలు, పిల్లలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. చొప్పదండి పట్టణంలో మొత్తం 14 అంగన్వాడి కేంద్రాలు ఉండగా ఆయా



ప్రాంతాల్లో ప్రజలకు అందుబాటులో ఉండేవి. ప్రతినెల అద్దె చెల్లించవలసి వస్తుందన్న కారణంగా భవిత కేంద్రానికి మూడు అంగన్వాడి కేంద్రాలు, సమీకృత హాస్టల్ కు 4 అంగన్వాడి కేంద్రాలు తరలించారు. మిగతా ఏడు కేంద్రాలకు వివిధ పాఠశాలల్లో ఏర్పాట్లు చేశారు. ఒకే గదిలో మూడు నాలుగు అంగన్వాడి కేంద్రాలను నిర్వహించడం పట్ల గర్భిణీలు, పిల్లలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.

# జగిత్యాల పట్టణం లోని పాలు వార్డులో సీసీ రోడ్ల కు భూమి పూజ చేసిన సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్ జులై 2 ( ప్రజా జ్యోతి )

జగిత్యాల పట్టణ 29,30, 31 ,3,6 8 వార్డుల్లో 80 లక్షలతో నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్డు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. 44 వ వార్డులో 35 లక్షలతో వేస్తున్న సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. 30,8వార్డులో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన ,మాజీ



మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,ఆడువాల లక్ష్మణ్, అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, %ఐజు% వరుణ్,%రాజు% లు శరన్,అనిల్, నాయకులు క్యాదాసు నాగయ్యా,దుమల రాజ్ కుమార్,పంబల రాము ,ఖాజిం అలీ,కొలగాని ప్రేమలత సత్యం,వరనాసి మల్లవ్వ తిరుమలయ్య,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ లు,నాయకులు,మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా నేర సమీక్ష సమావేశం, సమర్ధవంతమైన పోలీసింగ్‌పై జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్, ఐపీఎస్ దిశానిర్దేశం

జగిత్యాల టౌన్ జులై 2 ప్రజా జ్యోతి

జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన నెలవారీ నేర సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్, ఐపీఎస్ మాట్లాడుతూ పెండింగ్ కేసుల పరిష్కారంపై దృష్టి: కేసులపై ప్లాన్ ఆఫ్ యాక్షన్, ఎస్.ఓ.పి. ప్రకారం దర్యాప్తు చేసి త్వరితంగా ఛేదించాలని అధికారులను ఆదేశించారు. కోర్టులు జారీ చేసిన నాన్‌బెయిలబుల్





వారెంట్లను అమలుచేయాలని పేర్కొన్నారు. సీసీ కెమెరాల నిర్వహణ: నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు కీలకం. పనిలో లేని కెమెరాలను గుర్తించి వెంటనే మరమ్మతులు చేయాలని సూచించారు. వర్షాల దృష్ట్యా ముందస్తు జాగ్రత్తలు రానున్న వర్షాల కారణంగా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రణాళికాబద్ధంగా స్పందించాలని, వరద పరిస్థితులపై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. రౌడీషీటర్లపై కఠిన చర్యలు: శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కొత్త రౌడీషీట్లు ఓపెన్ చేయాలని, రాత్రిపూట అనుమానాస్పదంగా తిరిగే వారిపై తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. డ్రగ్స్ నియంత్రణ ఇతర జిల్లాల నుండి వచ్చే గంజాయి సరఫరా ముఠాలను గుర్తించి, కీలక వ్యక్తులపై కేసులు నమోదు చేయాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ ప్రమాద ప్రాంతాలను అధికారులు స్వయంగా పరిశీలించి నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు.
డ్రంక్ అండ్ డ్రైవ్, వాహన తనిఖీలు ప్రతి స్టేషన్ పరిధిలో ప్రతి రోజూ నిర్వహించాలని ఆదేశించారు.
గణేష్ ఉత్సవాల సందర్భంగా భద్రత: విగ్రహాల తయారీ కేంద్రాల వద్ద అపరిచితులు లేదా ప్రమాదకర పరిస్థితులు ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని, విద్యుత్ శాఖతో సమన్వయం కల్పించాలని సూచించారు.

# లిఫ్ట్ అడిగి బైక్ మీద ప్రయాణిస్తున్న పెద్దపులి

జగిత్యాల్ టౌన్,జూలై 2,(ప్రజాజ్యోతి)

జగిత్యాల పట్టణంలో మొహరం సందర్భంగా వేసిన పులి వేషధారణ ఆటలలో ఒక వ్యక్తి నడుచుకుంటూ వెళ్లలేక ఆ దారిలో వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఆపి లిఫ్ట్ అడిగి వాహనం ఎక్కి సవారి చేయడాన్ని చూసిన ప్రజలు ఆశ్చర్యానికి గురయ్యారు. ఈ మొహరం సందర్భంగా పీరీల వద్ద విచిత్ర వేషధారణలో పెద్దపులి వేషాలు సాధారణంగామొహర్రం వంటి పండుగలలో ప్రదర్శిస్తారు. ఈ వేషధారణలో, ఒక వ్యక్తి వినోదభరితంగా ఆకర్షణీయంగా ఉంటాయి, ప్రజలను ఆకర్షిస్తాయి. జగిత్యాల జిల్లాలో, పులి వేషం వేసేవారు ముఖ్యంగా మొహర్రం పండుగలలో ప్రదర్శిస్తారు. పీర్ల పండుగ మొహర్రం సందర్భాలలో



పులి వేషం వేయడానికి పీర్లకు మొక్కుకుంటారు. ఉత్సవాలలో పులి వేషం వేస్తుంటారు.

## బాలలను పనిలో పెట్టుకుంటే చర్యలు

ఇల్లందు, జులై 2, ప్రజాజ్యోతి: బాల బాలికలను పనిలో పెట్టుకున్న వారిపై చర్యలు తప్పవని ఇల్లందు సబ్ డివిజన్ ఆపరేషన్ ముస్కాన్ ఇంచార్జ్, ఎస్ఐ సూర్య హెచ్చరించారు. బుధవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జూలై 1 నుండి జూలై 30వ తేదీ వరకు ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వీధి



బాలలు, బాల కార్మికులను గుర్తించి వారిని విముక్తి చేయనున్నట్లు పేర్కొన్నారు. చిన్నచితిక పనులు చేసే తల్లిదండ్రులు వారి పిల్లలను చదివించలేక పనుల్లో పెడుతున్నారని, అలాంటి వారిని గుర్తించి సాంఘిక సంక్షేమ హాస్టల్స్, గురుకుల పాఠశాలలో చేర్పించే అవకాశం ఉందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా బాల బాలికలను పనులలో పెట్టుకొని వెట్టిచాకిరి చేయిస్తే కేసులు నమోదు చేసి, జరిమానా విధిస్తామని హెచ్చరించారు. ఎక్కడైనా బాల కార్మికులు పనిచేస్తే తమకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. ఈ టీంలో చైల్డ్ వెల్ఫేర్ అధికారులు, లేబర్ అధికారులు ఉంటారని తెలిపారు.

## జులై 9 సమ్మె ఒక చరిత్రాత్మకం కావాలి.

- నాలుగు లేబర్ కోడ్ లను వ్యతిరేకిద్దాం కార్మిక హక్కులను కాపాడుకుందాం
- మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఐఎఫ్టియు నేతల పిలుపు

టేకులపల్లి,జులై02, ప్రజాజ్యోతి: జులై 9 జరిగే దేశవ్యాప్త సమ్మెను కార్మిక పాఠశాలకు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేసి ఒక చరిత్ర సృష్టించాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు గౌని నాగేశ్వరరావు, డి. ప్రసాద్ భవన నిర్మాణం జిల్లా ప్రధాన కార్యదర్శి రావు ఉపేందర్ రావులు పిలుపునిచ్చారు. బుధవారం మండలంలో ఐఎఫ్టియు నాయకులు బావ్ సింగ్ అధ్యక్షతన



జరిగిన ఈ సమావేశంలో వారు ప్రసంగిస్తూ 44 లేబర్ చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోఢ్ లుగా తీసుకొచ్చి కార్మికుల హక్కులను కాలు రాస్తున్నారని దేశంలో అత్యంత న్యాయస్థానం ఇచ్చిన తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వకుండా చట్టాలను నిర్వీర్యం చేస్తున్నారని వారు అన్నారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వ్యవస్థను పర్మినెంట్ చేయాలని వారికి కనీస హక్కులను కల్పించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని పిఎఫ్ ఈఎస్ఐ ఇవ్వాలని కోరారు. ఎంతోమంది అమరవీరుల త్యాగంతో సాధించుకున్న ఈ కార్మిక హక్కులు కాలరాయడమే కాక బ్రిటిష్ నాటి చీకటి రాజ్యంలోకి పంపాలని నరేంద్ర మోడీ అమిత్ షా చూస్తున్నారని వారన్నారు. కార్మికుల హక్కుల పరిరక్షణకై జరిగే ఈ దేశవ్యాప్త సమ్మెను కార్మిక వర్గం గ్రామీణం నుండి ఢిల్లీ వరకు పాల్గొని చరిత్ర సృష్టించి విజయవంతం చేయాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు ,ఐఎఫ్టియు నాయకులు వెంకన్న ,వీరస్వామి ,వినోద్ ,రాజు కుమార్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ రాష్ట్ర నూతన అధ్యక్షుడు రామచంద్ర రావు కలిసిన వి. హాతీరం నాయక్

టేకులపల్లి,జులై 02, ప్రజాజ్యోతి : తెలంగాణ రాష్ట్ర బీజేపీ పార్టీ నూతన అధ్యక్షుడుగా ఎన్నిక అయినా ఎన్. రామచంద్రరావు ను హైదరాబాద్ లో సాగర్ రోడ్ శ్రీ వేద కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ లో బుధవారం మర్యాదపూర్వకంగా కలిసిన గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వి.హాథీరామ్ నాయక్ పూలమొక్క ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర నూతన బీజేపీ అధ్యక్షుడుగా మాజీ ఎమ్మెల్సీ ఎన్.రామచంద్రరావు ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం బిజెపి టీచర్స్ సెల్ జిల్లా కన్వీనర్ హత్తిరామ్



నాయక్ మాట్లాడుతూ ఏబివిపీ నుండి ఆర్ఎస్ఎస్ యువ మూర్ఛ విద్యార్థి సంఘం లో అనేక పోరాటాలు చేసిన ఘనత ఆయనది అని విద్యార్థి సంఘం నాయకుడి స్థాయి నుండి జాతీయ స్థాయిలో పార్టీ పదవులు చేశారని మహబూబ్నగర్,రంగారెడ్డి హైదరాబాద్ ఎంఎస్సిగా పనిచేశారు అని తెలిపారు. అందుకు పార్టీ గుర్తించి రాష్ట్ర అధ్యక్షులు గా ఆయనను నియమించినదని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు జల్లరపు శ్రీనివాసరావు, దరావత్ బాలాజీ నాయక్ ,మండల అధ్యక్షులు శంభు నాయక్ , గాంధీ నాయక్,అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ లో 20 కుటుంబాల చేరిక అవాస్తవం

- అసత్య ప్రచారాలను బిఆర్ఎస్ నాయకులు మానుకోండి
- గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్దప్రోలు మస్తాన్
- విలేకరుల సమావేశంలో ఖండించిన గ్రామ కాంగ్రెస్ కమిటీ

బోనకల్,జూలై 02,(ప్రజాజ్యోతి): మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీలోకి కాంగ్రెస్ నుంచి 20 కుటుంబాలు చేరినట్లు బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న ప్రచారాలను బ్రాహ్మణపల్లి గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెద్దప్రోలు మస్తాన్ తీవ్రంగా ఖండించారు, బుధవారం బ్రాహ్మణపల్లి గ్రామంలో గ్రామకాంగ్రెస్ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులు పాల్గొని బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాలను తీవ్రంగా ఖండించారు,కాంగ్రెస్ పార్టీ నుంచి ఇద్దరు సిపిఐ నుంచి ముగ్గురు మొత్తం ఐదుగురు చేరడం జరిగిందని,కానీ స్థానిక నాయకులు కాంగ్రెస్ నుంచి 20 కుటుంబాలు చేరినట్లు తప్పుగా ప్రచారం చేస్తున్నారని దీనిని బ్రాహ్మణపల్లి కాంగ్రెస్



గ్రామ శాఖ తీవ్రంగా ఖండిస్తున్నమని తప్పుడు ప్రచారాలు మానుకోవాలని పత్రికా ముఖంగా వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రజా ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలో ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు,త్వరలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ చేయనున్నామని, అర్హత కలిగి ఇళ్లు రానివారికి రెండవ దశలో అందిస్తామని తెలిపారు,తొమ్మిది రోజుల్లో 9వేల కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులు రైతన్నలకు జమ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. ముందు ముందు మరిన్ని సంక్షేమ పథకాలు ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ వంగాల రామారావు,గ్రామ కాంగ్రెస్ నాయకులు గంగసాని రాఘవరావు,వంగల వెంకటేశ్వర్లు,పెద్దప్రోలు తిరపతిరావు,వంగాల నాగయ్య,తాటికొండ కిరణ్,జంగం నాగులు,జిడుగు వేంకటేశ్వర్లు ఉన్నారు.

## ప్రభుత్వ రంగాలను ధ్వంసం చేయడమే మోడీ టార్గెట్

- పెంచిన రైల్వే ఛార్జీలు తగ్గించాలి
- నున్నా నాగేశ్వరరావు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక పెంచిన రైల్వే చార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ బుధవారం సి.పి.ఎం )పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం రైల్వే స్టేషన్ వద్ద నిరసన తెలియజేసి, కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరావు మాట్లాడుతూ గత 11 సంవత్సరాల కాలంలో లాభాలను ఆర్జించే ప్రభుత్వ రంగ సంస్థలను తన మిత్రులు అంబానీ అదానీ లకు కారుచౌకగా కట్టబెట్టే పనిలో దేశ ప్రధాని బిజీ గా ఉన్నారు అని నున్నా నాగేశ్వరరావు విమర్శించారు. ఇప్పుడు మోడీ చూపు లక్షల కోట్లు విలువ చేసే రైల్వే ఆస్తులపై పడింది అని, రైల్వే స్టేషన్ లను, ట్రైన్ లను అదానీ కంపెనీ కు ఇస్తున్నారు అని ఆరోపించారు. పేద,మధ్యతరగతి కుటుంబాలు ఎక్కువగా ప్రయాణించే రైల్వే ఛార్జీలను పెంచి,ప్రయాణికులను ఆర్థికంగా దెబ్బ తీయడమే కాకుండా,ప్రయాణాలకు ఇబ్బంది కలిగించే విధంగా అధిక భారాన్ని



మోపిందని అన్నారు. వెంటనే పెంచిన రైల్వే చార్జీలను తగ్గించి ప్రయాణికులపై భారం పడకుండా చూడాలన్నారు. ఇప్పటికే. పెరిగిపోయిన నిత్యవసర ధరలతో ప్రజలు ఇబ్బంది పడుతుంటే, ఇప్పుడు ప్రతి కిలోమీటర్ పై రైల్వే చార్జీలను పెంచడం, సామాన్య ప్రజలకు ఎంతో భారంగా మారిందని అన్నారు. ప్రయాణికులు వెహికల్స్ పెట్టుకునే రైల్వే పార్కు చార్జీలను కూడా అధికంగా పెంచి, వారి వద్ద నుండి ఎక్కువ మొత్తంలో వసూలు చేస్తున్నారని, ప్రజలకు ఇబ్బందిగా ఉండే ఇటువంటి అధిక భారాలను ప్రభుత్వం వెంటనే తగ్గించక పోతే రానున్న కాలంలో ప్రజల పక్షాన పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి వై విక్రమ్,నాయకులు ఎం ఏ జబ్బార్ ,డి. తిరుపతిరావు, ఎన్. నవీన్ రెడ్డి,బి సుదర్శన్, భుక్యా శ్రీనువాసురావు,బి. ఉపేందర్ ,ఎస్.కె నాగులు మీరా, పి. నాగ సులోచన తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి నాయకునికి క్రమశిక్షణ ఎంతో ముఖ్యం

### వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

### ఖర్గే పర్యటన విజయవంతం పై కాంగ్రెస్ శ్రేణులకు దిశా నిర్దేశం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి స్థానిక రాజకీయాల్లో ఉండాలనుకున్న ప్రతి నాయకునికి,ప్రతి కార్యకర్త కు క్రమశిక్షణ ఎంతో ముఖ్యమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ అధ్యక్షతన పట్టణ,మండల,గ్రామ బూత్ స్థాయి అధ్యక్షులతో మల్లిఖార్జున ఖర్గే హైదరాబాద్ పర్యటన విజయవంతం పై దిశా నిర్దేశ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామి రెడ్డి,ఖమ్మం జిల్లా ఇన్చార్జులు టిపిసిసి మాజీ అధ్యక్షులు డాక్టర్ శ్రవణ్ కుమార్ రెడ్డి, శ్రీ చక్కిలం రాజేశ్వర్ రావు,దైద రవీందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూ ఏ స్థాయి నాయకుడైన ప్రజాభిమానం పొందాలంటే ముందుగా క్రమశిక్షణ అలవర్చుకోవాలని క్రమశిక్షణ లేకుండా ఏ వ్యవస్థలోనైనా రాణించడం కష్టమని తెలిపారు. జై భీం, జై బాపు, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఈ నెల 4వ తేదీన హైదరాబాద్ రానున్నారని తెలియజేశారు. ఖమ్మం జిల్లా నుండి అన్ని నియోజక వర్గాల్లో పట్టణ స్థాయి నుండి బూత్ స్థాయి అధ్యక్షులు వరకూ ఒకరికి ఒకరు సమన్వయ పరచుకొని జిల్లా నుండి భారీగా తరలి ఖర్గే పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. రాజ్యాంగ ఆవశ్యకతను మారుమూల గ్రామాల్లోకి చేరవేయడమే లక్ష్యంగా ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ జై భీమ్, జై బాపు జై సంవిధాన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. ఇందులో భాగంగానే పార్టీలో కొత్తగా కార్యవర్గ కమిటీలను కూడా నిర్ణయించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా నుండి బస్సులను ఏర్పాటు చేస్తున్నామని అత్యధిక మంది కార్యకర్తలు హాజరయ్యే విధంగా డివిజన్ బూత్ స్థాయి అధ్యక్షులు కృషి చేయాలని తెలిపారు. అంతేకాకుండా నేడు రాష్ట్రంలో బీఆర్ఎస్ తన మనుగడను కాపాడుకునే ప్రయత్నం చేస్తుందని అందుకు కోసం కాంగ్రెస్ పై తప్పుడు ఆరోపణలు దిగిందని విమర్శించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పోలవరం బనకచర్ల ప్రాజెక్ట్ లపై బీర్ఎస్ చేసే ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదని సెంటిమెంట్ తో మరో మారు రాష్ట్రంలో అలజడి సృష్టించాలని చూస్తున్నారని విమర్శించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా నేడు తెలంగాణలో సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని అన్నారు. అనంతరం ఎంపీ రఘురామిరెడ్డి, టీపీసీసి మాజీ అధ్యక్షులు శ్రావణ్ కుమార్ రెడ్డి, శ్రీ చక్కిలం రాజేశ్వర్ రావు, దైద రవీందర్ లు మాట్లాడుతూ ఖమ్మం అంటేనే కాంగ్రెస్ అని రాష్ట్రంలో ఏ జిల్లా లో రాని మెజారిటీ ఖమ్మం జిల్లా నుండే వచ్చిందని అదే ఉత్సాహంతో 4వ తేదీన హైదరాబాద్ లో జరిగే ఖర్గే పర్యటన విజయవంతం చేయాలని కోరారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు,నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ జై బాపు జై భీమ్ జై సంవీధాన్ అనే కార్యక్రమం ద్వారా ఈ దేశానికి ఒక గొప్ప సందేశాన్ని ఇవ్వబోతున్నామని దాన్లో భాగంగానే అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే హైదరాబాదులో పర్యటించనున్నారని అన్నారు. పట్టణ,డివిజన్, మండల, గ్రామ బూతు స్థాయి అధ్యక్షులు చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం



చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజి శాసనమండలి సభ్యులు బాలసాని లక్ష్మీనారాయణ, నగర వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి, మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇంచార్జి తుమ్మూరు దయాకర్ రెడ్డి, ఖమ్మం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్, జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య, మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, సయ్యద్ గౌస్, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి యడ్లపల్లి సంతోష్,మిక్కిలినేని నరేంద్ర, సాధు రమేష్ రెడ్డి,నగర ఓబీసీ, ఐ యన్ టి యు సి, మైనారిటీ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, నరాల నరేష్,షేక్ అబ్బాస్, జిల్లా లోని అన్ని మండలాల నుండి విచ్చేసిన బ్లాక్,మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## దురిశెట్టి కుటుంబాన్ని పరామర్శించిన మట్టా.

సత్తుపల్లి జూలై2(ప్రజా జ్యోతి).

పట్టణంలోని దురిశెట్టి నాగాచారి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందినారు. బుధవారం ఆయన దశ దినకర్మ కావటంతో,సిద్ధారం రోడ్ లోని లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ లో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సీనియర్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్




మట్టా దయానంద్ విజయకుమార్ హాజర్తై,ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. మృతికి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు సంతాపం,సానుభూతి వ్యక్తం చేశారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, ఇమ్మినేని ప్రసాద్,కమల్ పాషా, గ్రాండ్ మౌలాలి, కొప్పుల ప్రసాద్ రెడ్డి, వందనపు సత్యనారాయణ, మానుకోట ప్రసాద్,శ్రీధర్, యూనిస్ తదితరులున్నారు.

## మహిళా పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక పోలీసు స్టేషన్ ఆశ్రయించే మహిళల ఫిర్యాదుల పట్ల తక్షణమే చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ అధికారులకుఆదేశించారు. బుధవారం మహిళా పోలీస్ స్టేషన్ను పోలీస్ కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ నిర్వహణ, పెండింగ్లో ఉన్న కేసులు, దర్యాప్తు, చార్జిషిట్ రికార్డులు, సీడీ ఫైళ్లను పరిశీలించి అధికారులు పలు సూచనలు చేశారు. అనంతరం



పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మహిళల భద్రతకు మరింత ప్రాధాన్యత కల్పించాలని,ఇచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, వారి రక్షణకై చర్యలు చేపట్టాలని అన్నారు. మహిళల సమస్య పరిష్కారంలో భాగంగా మహిళా పోలీసు స్టేషన్ ఆశ్రయించే మహిళలు, వారు చేసే ఫిర్యాదులపై తక్షణమే చర్యలు చేపట్టాలన్నారు. పోలీసు స్టేషన్లకు వచ్చే మహిళలతో మర్యాదగా మాట్లాడాలని, చెప్పే విషయాలను శ్రద్ధగా వినాలని, ఫిర్యాదులవట్ల సానుకూలంగా స్పందించి, చట్ట పరిధిలో చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా విధిగా కళాశాలలు,పాఠశాలలను,మహిళలు ఎక్కువగా ఉండే ప్రాంతాలను మహిళా పోలీసు సిబ్బంది సందర్శించి, రక్షణగా నిలిచే చట్టాలు పట్ల అవగాహన కల్పించాలన్నారు. ఆపద సమయంలో పోలీసుల సహాయం పొందే విధానం పట్ల అవగాహన కల్పించాలని అన్నారు.

## నిరూపయోగ0గ ఉన్న యన్. యమ్. డి. సి. లిమిటెడ్ (స్పా0జ్ ఐరన్ యూనిట్ పాల్వంచ )


పాల్వంచ(టౌన్), జూన్ 02.. (ప్రజాజ్యోతి )... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ లో యన్. యమ్, డి, సి. భారత ప్రభుత్వ రంగ సంస్థ, స్పా%శీ%జ్ ఐరన్ యూనిట్. 1975 లో జలగం వెంగల్ రావు, శంకుస్థాపన చేశారు. 1979- 1980 లో ప్రార%శీ%బి%శీ%చారు. కొన్ని సంవత్సరాలు సంస్థ బాగానే నడిచింది. మార్కెట్ పెరగడం, తగ్గడం వలన స్పా%శీ%జ్ ఐరన్ నష్టాలలో పేరుకుపోవడం జరిగింది. తరువాత స్టీల్ మినిస్ట్రీ. 30-06-2008. యన్. యమ్. డి. సి. లో కలపడం జరిగింది. దీని వలన హరిజన, గిరిజన కార్మికుల, స్థానికులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని ఆశాభావ%శీ% వ్యక్త%శీ% చేశారు. కొంతకాల%శీ% లాభాల బాటలో నడిచింది



తరువాత కొన్ని, అనివార్యకారణాల వలన నష్టాలు రావడ%శీ% జరిగింది. అప్పుడు కార్మికులు భయం దోళనకు గురిఐ వేరే ప్లాంట్ కి ట్రాన్స్ఫర్ పెట్టుకోవడ%శీ% జరిగింది. పాల్వంచ లో పరిశ్రమలకు అన్ని విధాలుగ,కొత్తగూడెం ధర్మల్ పవర్ స్టేషన్, కిన్నెరసాని ప్రాజెక్ట్, సింగరేణి అన్ని రకాలుగా అనుకూల%శీ%గ ఉన్నాయి.. ఇక నైనా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధి పదం లో, ముందుకు వెళ్ళాలంటే యన్. యమ్. డి. సి. నిరూపయోగంగ ఉంది పున ప్రారంభించేల చేయాలని ప్రభుత్వ అధికారులను, ప్రజాప్రతినిధులను ప్రజలు, కార్మికులు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు దొరుకుతాయి అని

## ఉధృతంగా ప్రవహిస్తున్న తూర్పుగూడెం వాగు

టేకులపల్లి, జులై 02, ప్రజాజ్యోతి: టేకులపల్లి మండలం ప్రగల్లపాడు పంచాయతీ తూర్పు గూడెం వద్ద వాగు ఉధృతంగా ప్రవహిస్తూ ఉండడంతో అటువైపుగా ప్రయాణం చేసే ప్రయాణికులు ప్రత్యామ్నాయ మార్గాలకు ఎంచుకోవాలని సుజాతనగర్, జూలూరుపాడు, అటువైపుగా ప్రయాణించేవారు వేరే మార్గాల ప్రయాణించాలని తగు జాగ్రత్తలు తీసుకొని ప్రయాణ మార్గాలు సులభం చేసుకోవాలని మండలంలో విస్తృతంగా కురుస్తున్న వర్షాలతో వాగులు వంకలు ప్రవహించడంతో ప్రజలు రాకపోకలు తగ్గించి ఇళ్లలోంచి అత్యవసరం ఉంటనే బయటకు రావాలని అధికారులు సూచనలు చేస్తున్నారు..



## పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజులను విడుదల చెయ్యాలి

ఆలేరు, జులై 02(ప్రజా జ్యోతి): రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రూ.7200 కోట్ల స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ జూలై 2, 3, 4 తేదీల్లో పి.డి.ఎస్.యూ. ఆధ్వర్యంలో యాదాద్రి జిల్లా కొలనుపాకలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ కాలేజీల బంద్‌కు పిలుపునిచ్చారు.



పి.డి.ఎస్.యూ. రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్, జిల్లా అధ్యక్షులు మామిడాల ప్రవీణ్ లు మాట్లాడుతూ పేద విద్యార్థులు చదువు కొనసాగించలేని పరిస్థితిలోకి వెళ్లుతున్నారు. డిగ్రీ, పీజీ చదివిన విద్యార్థులు పై తరగతులకు వెళ్లాలంటే సర్టిఫికెట్లు ఇవ్వకుండా ప్రైవేట్ యాజమాన్యాలు పూర్తి ఫీజు వసూలు చేస్తున్నాయి. ఫీజు కట్టలేని విద్యార్థులు జీవితాలతో ఆటలాడుతున్న ప్రభుత్వ వైఖరిని ఖండిస్తున్నాం అన్నారు.
ప్రభుత్వాలు స్కాలర్షిప్ పథకాన్ని తొలగించేందుకు కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేయాలని కుట్రలు పన్నుతున్నాయని, తక్షణమే ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మధు, మహేష్, మామిడాల మధు, కోలా క్రాంతి, గడ్డం కార్తీక్, ఉదయ్, భాను చందర్, పాకాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో పుప్పాలగూడలో వ్యక్తి దారుణ హత్య

- ఇనుప రాడ్ తో దాడి చేసి హత్య చేసిన దుండగుడు
- ఘటన స్థలానికి చేరుకున్న నార్సింగి పోలీసులు
- క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ తో ఆధారాల సేకరణ కేసు నమోదు

రాజేంద్రనగర్, జూలై 02 (ప్రజా జ్యోతి)
ఓ వ్యక్తి దారుణ హత్యకు గురైన ఘటన నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలోని పుప్పాలగూడలో చోటుచేసుకుంది. నార్సింగి సిఐ హరికృష్ణ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన రోషన్ హెలా (43) గత వారం రోజుల క్రితం బతుకుదెరువు కొరకు రంగారెడ్డి జిల్లా మణికొండ మున్సిపాలిటీ పరిధి లోని పుప్పాలగూడ అపర్ణ జెహాన్ లేబర్ కాలనీలో కొరకు వలస వచ్చారు.





ఇటీవల కాంట్రాక్టర్ మురళీధర్ ద్వారా రంజిత్ పటేల్ అనే వ్యక్తితో కలిసి మృతుడు రోషన్ హెలా పెయింటర్ గా ఉద్యోగంలో చేరాడు. వీరిద్దరూ రూమ్ నెంబర్ %జు%-14 లో కలిసి నివసిస్తున్నట్లు తెలిపారు బుధవారం తెల్లవారుజామున రోషన్ హెలా అనే వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. స్నేహితుల మధ్య జరిగిన గొడవలో పుప్పాలగూడలోని అపర్ణ జెనాన్ లేబర్ కాలనీలో ఓ గదిలో గొంతులో ఇనుప రాడు తో దాడి చేసి హత్య చేసి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. హత్య అనంతరం మృతుడు రోషన్ హెలా స్నేహితుడు రంజిత్ పండిత్ పరారయ్యాడు అతడే మృతుడు రోషన్ను చంపేసి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ లతో వచ్చే జరిగిన ప్రాంతంలో ఆధారాలు సేకరించి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియాస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. పరారీలో ఉన్న రంజిత్ పండిత్ కొరకు పోలీసు బృందాలు ఏర్పాటు చేసి గాలిస్తున్నట్లు తెలిపారు.

## జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో సత్తా చాటిన శంషాబాద్ యువకులు

**2 కాంస్య పథకాలు, ఒకటి రజతం పతకాలు కైవసం**

రాజేంద్రనగర్, జూలై 02 (ప్రజా జ్యోతి)
ఇటీవల కర్ణాటక రాష్ట్రం దవనగిరిలో జరిగిన 53వ పురుషుల, 43వ మహిళ సీనియర్, 47వ పురుషులు, 32వ మహిళల జూనియర్, 26వ



బాలుర, బాలికల సబ్ జూనియర్ జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీలలో శంషాబాద్ కు చెందిన యువకులు సత్తా చాటారు మూడు పథకాలను కైవసం చేసుకున్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని యాదవ్ ఫిట్నెస్ జోన్ శంషాబాద్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన ముగ్గురు యువకులు కర్ణాటకలో జరిగిన జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీలలో పాల్గొని శంషాబాద్ కు చెందిన దన్నాడ ప్రవీణ్ యాదవ్ సీనియర్ పోటీల్లో 83 కిలోల పవర్ లిఫ్టింగ్ లో విజయం సాధించారు కాంస్య పథకం, స్క్వాట్, రజతం కైవసం చేసుకున్నారు. జూనియర్ పవర్ లిఫ్టింగ్ పోటీలో 93 వెయిట్ ఎత్తి గాజుల భరత్ కాంస్య పథకం సాధించారు. సబ్ జూనియర్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొని 93 కిలోలు బరువు ఎత్తి నవరతన్ కాలియా అనే యువకుడు బ్రాంచ్ రజత పథకం సాధించారు.
జాతీయస్థాయిలో పవర్ లిఫ్టింగ్ పోటీలలో పాల్గొని పథకాలు సాధించిన ముగ్గురు విజేతలను యాదవ్ ఫిట్నెస్ జోన్ శంషాబాద్ జిమ్ తరపున అభినందించారు.

# కొలనుపాకలో విద్యార్థి ఉద్యమ నేత కోలా శంకర్ 35వ వర్ధంతి

ఆలేరు, జులై 02(ప్రజా జ్యోతి):
ఉమ్మడి నల్గొండ జిల్లాలో విద్యార్థులను ఏకం చేసి ప్రగతిశీల మార్గంలో నడిపిన నేత కోలా శంకర్ 35వ వర్ధంతి ఆలేరు పట్టణంలోని న్యూ డెమోక్రసీ కార్యాలయంలో, కొలనుపాక గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మామిడాల భిక్షపతి, ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షుడు మామిడాల ప్రవీణ్ బిగిపిడికిలి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోలా శంకర్ చదువుకునే విద్యార్థి దశలోనే విద్యా వ్యవస్థలోని లోపాలను ప్రశ్నిస్తూ, విద్యార్థులను ఏకం చేసి అనేక ఉద్యమాలు నడిపిన కోలా శంకర్ కేవలం విద్యార్థి నాయకుడిగానే కాకుండా రైతు కూలీలు, కార్మికులు, మహిళల సమస్యలపైనా ఉద్యమాలు చేశారు. ఆయన చేస్తున్న పోరాటాలను ఓర్చుకోలేని శక్తులు అన్యాయంగా హత్య చేశారని ఆవేదన వ్యక్తం చేస్తూ శంకరన్న మరణంతో ఉద్యమాలు ఆగవు.
ఆయన ఇచ్చిన స్ఫూర్తితో ఉద్యమాలు కొనసాగుతాయి అన్నారు. ఈ దేశంలో బీజేపీ మతం పేరుతో ప్రజలను విభజించి పాలిస్తోంది. అడవుల్లో ఆదివాసులపై 'ఆపరేషన్ కగార్' పేరుతో దాడులు చేస్తూ, ఖనిజ సంపద దోచుకునే కుట్రలో భాగంగా ఎన్కౌంటర్లు జరుగుతుందని ప్రజాస్వామికవాదులు దీన్ని వ్యతిరేకించాలి అని పిలుపునిచ్చారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలతో అధికారంలోకి వచ్చినప్పటికీ ఒక్కటినీ పూర్తిగా అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని,



ముఖ్యంగా నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాల గురించి మాట ఇచ్చి నోటిఫికేషన్లు లేకుండా మోసం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేల్కొని ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయాలి. లేనిపక్షంలో ఆయనకూ కేసీఆర్ గతి తప్పదు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పద్మశ్రీ సుదర్శన్, గడ్డం నాగరాజు, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య, పి.ఓ.డబ్ల్యూ. జిల్లా కార్యదర్శి ఆర్. సీత, బాల మల్లేష్, కొమురయ్య, మధు, తలారి వెంకటేష్, గోపాల్ రెడ్డి, శ్రీకాంత్, మారుజోడు సిద్దేశ్వర్, ఎలగందుల సిద్ధులు, గడ్డం కార్తీక్, శికిలం కుమారస్వామి, శికిలం వెంకటేష్, మహేష్, సుంచు రాములు, వంగాల నరసింహారెడ్డి, ఆర్. ఉదయ్, పైసా రాందాస్, క్రాంతి, భాను, వడ్లకొండ నాగరాజు, చిరబోయిన బాలకృష్ణ, ఆకుల కృష్ణ, పాకాల నరేష్, అశోక్, సరిత తదితరులు పాల్గొన్నారు.

## వృద్దులు, దివ్యాంగుల ప్రత్యేక ప్రజావాణిలో అర్జీలు సత్వరం పరిష్కారం చేయాలి : జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

మహబూబ్ నగర్, జూలై 2 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ):
వృద్దులు, దివ్యాంగుల ప్రత్యేక ప్రజావాణిలో అందిన అర్జీలు సంబంధిత అధికారులు సత్వరమే పరిష్కారం చేయాలని జిల్లా



కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు.. ప్రతినెలా మొదటి బుధవారం స్థానిక అర్బన్ తహశీల్దార్ కార్యాలయంలో వయో వృద్దులకు, దివ్యాంగుల కు నిర్వహించిన ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమంలో ఆమె పాల్గొని వృద్దులు, దివ్యాంగుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. బుధవారం నిర్వహించిన ప్రజా వాణిలో వృద్దులు, దివ్యాంగుల నుండి 19 అర్జీలు అందినట్లు తెలిపారు. గత నెల ప్రజావాణి సందర్భంగా వచ్చిన సమస్యల పరిష్కారంపై సమీక్ష నిర్వహించారు.గత ప్రజావాణి కార్యక్రమం లో వచ్చిన అర్జీలు పై ఆయా శాఖల అధికారులతో సమీక్షించారు



వృద్దులు, దివ్యాంగుల ప్రత్యేక ప్రజావాణి లో వచ్చిన అర్జీల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. పెండింగ్ దరఖాస్తులు ఆయా శాఖల అధికారులు వెంటనే పరిష్కారం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారిణి జరీనా బేగం గతంలో వచ్చిన ఫిర్యాదులపై సమగ్రంగా నివేదికను వివరించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమాచార, సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు రెండు వైపులా బస్ షెల్టర్ నిర్మించాలని, స్థానిక పద్మావతీ కాలనీ ఉన్న రిజిస్ట్రేషన్ కార్యాలయం ఇరుకుగా ఉందని, అక్కడి నుండి మార్చాలని సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు జగపతిరావు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, డిఆర్డీవో నర్సింహులు, అర్బన్ తహశీల్దార్ ఘన్సీరాం, ఆర్టీసీ డిఎం సుజాత, సీనియర్ సిటిజన్ ఫోరం ఉపాధ్యక్షుడు రాజసింహుడు, ప్రధాన కార్యదర్శి నస్కంటి నాగభూషణం, బాలయ్య, మనోహర్ రావు, కోటేశ్వర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మంచి శిక్షణతో తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలి

**-లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ నసీమ్ సుల్తానా**


నాగర్ కర్నూల్, జులై 02ప్రజా జ్యోతి:
జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ మరియు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం



విద్యార్థినిలకు జామెట్రీ బాక్స్ లను పంపిణీ చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ నసీమ్ సుల్తాన హాజరై మాట్లాడుతూ అమ్మాయిలు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని దానికి అనుగుణంగా చదివితే లక్ష్యం నెరవేరుతుందని తల్లిదండ్రులు ఎంతో శ్రమపడి చదివిస్తున్నారని వారి ఆశయాలను నెరవేర్చాల్సిన బాధ్యత మీపై ఉందని,ప్రభుత్వం అన్నిరకాల పాఠ్యపుస్తకాలు, స్కూల్ డ్రెస్సులు,మధ్యాహ్నం భోజనం,శిక్షణ పొందిన అధ్యాపకులను,మంచి వాతావరణం, మంచి గ్రౌండ్ సౌకర్యాలను కల్పిస్తుంది వీటన్నిటిని సద్వినియోగం చేసుకొని మంచి ఉన్నత స్థాయిలో స్థిరపడి ఉపాధ్యాయులకు,తల్లి తండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. మీరు ఎప్పుడు చదువుపైనే శ్రద్ధ పెట్టి మీకు టైం దొరికినప్పుడు పుస్తక పఠనంతో కొత్త విషయాలు తెలుసుకోవాలని అన్నారు.అమ్మాయిలు సెల్ఫోన్ విషయంలో మంచి విషయాలను గ్రహించాలని అన్నారు.మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం కలలు కనండి వాటిని నిజజీవితంలో సాకారం అయ్యేటట్లు చేసుకోండి అనేవారని గుర్తు చేశారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 70 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలోని పదవ తరగతి బాలికలు 134 మందికి జామెట్రీ బాక్సులను ఉచితంగా పంపిణి చేసారు.ఇట్టి కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కే.రవి కాంత్ రావు,డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీరామ్ ఆర్య,స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ రాకేష్ వర్మ,భాస్కర్ రెడ్డి,జిహెచ్ఎం,ఉపాధ్యాయినిలు,విద్యార్థినిలు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుర్మార్గులను వెంటనే గుర్తించాలి

చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) జూలై 02 :
వికారాబాద్ జిల్లా కులకచర్ల మండలం పుట్టపడ్ గ్రామంలో డా.బి.ఆర్ విగ్రహం గుర్తు తెలియని వ్యక్తులు ధ్వసం చేసి 10 రోజుల గడుస్తున్నా ఇప్పటి దుండగులను గుర్తించి పట్టుకోవడం లో పోలీస్ లు



పూర్తిగా విఫలమయ్యారని వికారాబాద్ జిల్లా మాలమహానాడు అధ్యక్షులు బి.వెంకటేష్ అన్నారు ఇప్పటికైనా నిందుతులను గుర్తించి అరెస్ట్ చేయకపోతే వికారాబాద్ జిల్లా కేంద్రం లో రాబోయే రోజుల్లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టి రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేస్తామన్నారు.

## అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు-వార్డు ఇంచార్జీ సయ్యద్ సర్వర్ అహ్మద్

**- ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్ లను అందించిన ఏయంసి వైస్ చైర్మన్ అయ్యూబ్**

పరిగి, జూలై 02 (ప్రజాజ్యోతి) :
కాంగ్రెస్ ప్రభుత్వంలో పరిగి ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి కృషితో అన్ని వర్గాల సంక్షేమం కోసం పరిగి పట్టణంలోని మున్సిపాలిటీకి చెందిన 14 వ లో వార్డులో వార్డు ఇంచార్జీ సయ్యద్ సర్వర్ అహ్మద్ ఆధ్వర్యంలో వార్డులో లబ్ధిదారులకి ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్ లను స్థానిక నాయకులు, అధికారులతో కలిసి పరిగి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్



సయ్యద్ అయ్యూబ్ హుస్సేన్ అందజేశారు. ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ పత్రాలను తీసుకున్న లబ్ధిదారులు (మహిళలు) ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి అలాగే అయ్యూబ్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అక్బర్ హుస్సేన్, ఖదీరు, కుడుముల వెంకటేష్, ప్రసాద్, హమీదు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## కరెన్సీ పై అంబేద్కర్ ఫొటో ముద్రించాలి

**ప్రధానికి లక్ష పోస్ట్ కార్డ్ పంపిస్తాం డా జేరిపోతుల పరశురామ్**

కొమురవెల్లి,జూలై 02,(ప్రజాజ్యోతి)
ఆర్బీఐ స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో ముద్రించాలని కరెన్సీ పై అంబేద్కర్ సాధన సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జేరిపోతుల పరశురామ్ దేశవ్యాప్త లక్ష పోస్ట్ కార్డ్ ఉద్యమాన్ని ఈనెల 23న ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల నుండి ప్రారంభమై సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండల కేంద్రం డా బి ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకుంది దళిత బహుజన సంఘాల నాయకులు స్వాగతం పలికి ఈ అంబేద్కర్ విగ్రహానికి పువ్వుల మాల వేసి ఈ సందర్భంగా కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జేరిపోతుల పరశురామ్ మాట్లాడుతూ 1921లో ఇంపిరియల్ బ్యాంకు కుప్పకూలినప్పుడు డా బి ఆర్ అంబేద్కర్ రూపాయి దాని సమస్య పరిస్కార మార్గం అనే పుస్తకాన్ని వ్రాసి హిల్టాన్ యాంగ్ కమిషన్,రాయల్ కమిషన్,సైమన్ కమిషన్ బ్రిటిష్ ప్రభుత్వానికి ఇవ్వడం వల్ల ఇది వాస్తవం అని గ్రహించి 1935 ఏప్రిల్ 1 రిజర్వ్



బ్యాంకు అఫ్ ఇండియా ఏర్పడ్డది అంటే నాడు అంబేద్కర్ లేకుంటే నేడు అర్బీఐ లేదుఅని అన్నారు జిల్లా వ్యాప్తంగా 500 మంది తో పోస్ట్ కార్డ్స్ పోస్ట్ భాక్స్ లో వెయ్యడం జరిగింది జాతీయ జండ రూపాకల్పన కమిటీ ఏర్పడ్డరోజు జాతీయ జండాలో అశోక చక్రం పెట్టిన రోజు జూన్ 23 నుండి 26 జనవరి 2026 వరకు దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి లక్ష మంది తో పోస్ట్ కార్డ్ ఉద్యమం జరుగుతుందని అన్నారు ఈయొక్క కార్యక్రమంలో సాంస్కృతిక సారథి కవి గాయకులు పిన్నింటి రత్నం బి ఆర్ యస్ వి రాష్ట్ర నాయకులు ఎర్పుల మహేష్ మాజీ యం పి టి సి లింగంపల్లి కనుకరాజు ఎమ్మార్పిస్ రాష్ట్ర నాయకులు గడిపే బాలనర్సయ్య మాదిగ దర్శనం వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా ఎల్ హెచ్ పిఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

పరిగి, జూలై 02 (ప్రజాజ్యోతి) :
వికారాబాద్ జిల్లా పరిగి పట్టణం లోని పాల శీతలీకరణ కేంద్రంలో బుధవారం లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్ హెచ్ పి ఎస్) 28 సంవత్సరాలు పూర్తి చేసుకొని 29 వ సంవత్సరంలో అడుగుపెటుతున్న సందర్భంగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.



ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్ మాట్లాడుతూ ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు 1997 జులై 01 నా కామ్రేడ్ మారోజు వీరన్న నాయకత్వంలో లంబాడి హక్కుల పోరాట సమితి ఆవిర్భవించిందని, మా తండాలో మా రాజ్యం తండాలను గ్రామ పంచాయితీ లుగా ఎర్పాటు చెయ్యాలని పోరాటం ప్రారంభించిందని ఎల్ హెచ్ పి ఎస్ సంఘం మారోజు వీరన్న సలహా సూచనలతో జాతీయ అధ్యక్షులు దాస్ రాం నాయక్ నాయకత్వంలో తండాలను గ్రామ పంచాయితీ లూగా సాధించుకుందని అన్నారు. గత తెరాస ప్రభుత్వం లో 3000లకు పై చిలుకు తండాలను గ్రామ పంచాయితీలను సాధించుకున్నాము అని అన్నారు. తండా పంచాయితీల తోపాటు గిరిజనులకు 10 % శాతం రిజర్వేషన్ కూడా గత కెసిఆర్ ప్రభుత్వం తో పోరాటం చేసి సాధించిన ఘనత ఎల్ హెచ్ పి ఎస్ జాతీయ అధ్యక్షులు దాస్ రాం నాయక్, రాష్ట్ర అధ్యక్షులు గుగులోత్ రాజేష్ నాయక్, రాష్ట్రంలో ఉన్న ఎల్ హెచ్ పి ఎస్ కార్యకర్తలదే అని అన్నారు.
సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని ఐచ్చిక సెలవు దినంగా సాధించడం జరిగిందని, భవిష్యత్తులో తండాలను రెవెన్యూ గ్రామ పంచాయితీ లుగా, సేవాలాల్ మహారాజ్ జయంతిని సాధారణ సెలవు, 10% శాతం రిజర్వేషన్ ను రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్ లో చేర్చే వరకు లంబాడి హక్కుల పోరాట సమితి బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలోని అందించిన హక్కుల ఆధారంగా రాజ్యాంగ బద్ధంగా పోరాటం చేసి హక్కులను సాధించేవరకు పోరాటం కొనసాగుతుంది అని అన్నారు. ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిన కుల ఘనణలో లంబాడి గిరిజనుల జనాభాను వెంటనే బహిర్గతం చెయ్యాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ సూర్య నాయక్, జిల్లా కార్యదర్శి కేతావత్ రవీందర్ నాయక్, జిల్లా నాయకులు కొర్ర బాలకృష్ణ, తెలంగాణ విద్యావంతలఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు ఎరన్ పల్లి శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం దోమ మండల ఉపాధ్యక్షులు సత్తయ్య, కార్యదర్శి రఘురామ్, దళిత సంఘాల జిల్లా నాయకులు రాములు, బహుజన సేన జిల్లా అధ్యక్షులు వెంకట్, ఎల్ హెచ్ పి ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967